జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 26 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 49 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:59 AM , సూర్యాస్తమయం : 06:34 PM. దిన ఆనందాది యోగము : ధూమ్ర యోగము , ఫలితము: ధననష్టము , కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

- వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు
- బీఆర్‌ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్ 25( : రైతులకు బీఆర్‌ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

మిగతా1 2లో..

## పోన్ ట్యాపింగ్ కేసులో వాదనలు

ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై విచారణ

హైదరాబాద్,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐజీ ప్రభాకర్‌రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఆయన

మిగతా 2లో..

# పాక్ పౌరుల జాబితా పంపండి

- ఆయా రాష్ట్రాల సీఎంలకు అమిత్ షా ఆదేశం
- అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు
- పాక్ పౌరులు వెంటనే దేశం విడిచివెళ్లాలి
- ప్రకటన విడుదల చేసిన డీజీపీ

న్యూఢిల్లీ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద

మిగతా 2లో..





## లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లిల్లీ హతం

నియంత్రణ రేఖ వద్ద ఉద్రిక్తతలు
కాల్పులకు తెగబడ్డ పాక్ బలగాలు

శ్రీనగర్,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జమ్ముకశ్మీర్ అంతటా భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలు పెట్టారు. ఉగ్రమూకల కోసం రాష్ట్రమంతటా జల్లెడ పడుతున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లిల్లీని భద్రత బలగాలు మట్టుబెట్టాయి. బందీపొరాలో అల్తాఫ్ ఉన్నట్లు- సమాచారం తెలిసింది. దీంతో శుక్రవారం

మిగతా 12లో..

## అమెరికా కోసమే నానా గడ్డీ కరిచాం

ఉగ్రవాదులను అందుకే పెంచి పోషించాం
పాక్ రక్షణమంత్రి ఖవాజా సంచలన వ్యాఖ్యలు
సింధు జలాలు ఆపేస్తే మా ఊపిరి ఆపేస్తాం
మోడీ లక్ష్యంగా హాఫీజ్ ప్రేలాపనలు

లాహోర్,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): తమ గడ్డపై ఉగ్రవాదులే లేరంటూ ప్రగల్భాలు పలికిన పాకిస్థాన్ ఇప్పుడు అసలు నిజాలను బయటపెట్టింది అమెరికా కోసం అడ్డమైన గడ్డి కరిచామి పేర్కొంది. ఉగ్ర సంస్థలకు

మిగతా 12లో..

# మరోసారి పాకిస్థాన్‌ను ఓడించాలి

- పీవోకేను భారత్‌లో కలపాలి
- మోదీకి రేవంత్ రెడ్డి సూచన
- ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ
- దాడిలో చనిపోయిన వారికి నివాళులు
- ర్యాలీలో పాల్గొన్న సీఎం తదితరులు



హైదరాబాద్,ఏప్రిల్ 25 ): ఉగ్రవాదం నిర్మూలనలో కేంద్రానికి సంపూర్ణ మద్దతిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరాగాంధీని గుర్తుకు తెచ్చుకుని పాక్‌కు మరోసారి గట్టిగా బుద్ధి చెప్పి పీవోకేను భారత్‌లో కలపాలని ఆయన సూచించారు. పహల్గాంలో ఉగ్రదాడిని నిరసిస్తూ పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షిద్, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్సీ విజయశాంతి, వీహెచ్, దానం నాగేందర్, షబ్బీర్ అలీ, బల్మూరి వెంకట్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులు సైతం ఈ ర్యాలీలో పాల్గొని ఉగ్రదాడిలో చనిపోయిన వారికి నివాళులు అర్పించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావద్దంటే భారత ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రానికి సూచించారు. 140 కోట్ల మంది భారతీయులు పహల్గాం దాడిని ఖండించాలని ఏఐసీసీ పిలుపునిచ్చిందని, దేశ రక్షణ కోసం భారతీయులంతా ఏకమై రాజకీయాలు, పార్టీ సిద్ధాంతాలను పక్కనపెట్టి ఉగ్రవాదంపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ఏర్పాటు చేసి అందరిని ఆహ్వానించినట్లు తెలిపారు. చనిపోయిన కుటుంబాలకు సానుభూతి తెలపడమే కాకుండా, వారికి మనమంతా అండగా ఉండాలని రేవంత్ రెడ్డి సూచించారు.

మిగతా 2లో..

## ఉగ్రదాడిపై అసోం ముస్లిం ఎమ్మెల్యే ప్రేలాపనలు

దేశద్రోహం కింద అరెస్ట్ చేసిన పోలీసులు

గౌహతి,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): అసోం ముస్లిం ఎమ్మెల్యే ఒకరు కాశ్మీర్ ఉగ్రదాడిపై పిచ్చికూతలు కూశాడు. దానికి అతడిని వెంటనే అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నాడు. ఉగ్రవాదులకు మద్దతగా చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో మంగళవారంజరిగిన ఉగ్రదాడి గురించి అందరికీ తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు

మిగతా 12లో..

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్

శ్రీనగర్,ఏప్రిల్ 25 : పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు

మిగతా 2లో..



# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): హెచ్‌ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు. భారత్ సమ్మిట్ – 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫిన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు. భారత జాతీయ కాంగ్రెస్ 140వ వార్షికోత్సవం, అలీనోద్యమానికి ఆధారమైన 1955 నాటి బండుంగ్ సదస్సు జరిగి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా డెలివరింగ్ గ్లోబల్ జస్టిస్ ఇతివృత్తంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సదస్సు నిర్వహిస్తోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'న్యాయ్'ఆలోచన ఆధారంగా ఇది రూపొందింది. భారతీయ విలువలతో కూడిన న్యాయమైన, ఉదారవాద ప్రపంచ వ్యవస్థను నిర్మించే లక్ష్యంతో సదస్సు నిర్వహిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు తొలిరోజు సదస్సులో స్వాగతోపన్యాసం చేయనుండగా రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక ప్రసంగాలు చేయనున్నారు. అనంతరం 'హైదరాబాద్ డిక్లరేషన్'ను ప్రకటిస్తారు. సదస్సు ముగింపు సమావేశంలో ప్రియాంక గాంధీ, కె.సి.వేణుగోపాల్ ప్రసంగిస్తారని తెలుస్తోంది.



## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత

కస్తూరి రంగన్ సేవలు నిరుపమానం
నివాళి అర్పించిన సిఎం రేవంత్

బెంగళూరు,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబొరేటరీ నుంచి

మిగతా 12లో..

## సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

ఆనాడు కేసీఆర్ ఇక్కడి నుంచే కదిలారు
యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్‌రావు

సిద్దిపేట,ఏప్రిల్ 25 : తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం

మిగతా 2లో..

## రియాజ్ ఉల్ హసన్ ఘన విజయం

హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తాచాటిన ఎంఐఎం

హైదరాబాద్,ఏప్రిల్ 25 : హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఊహించిందే జరిగింది. నగరంలో పట్టున్న మజ్లిస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం గెలిచింది. ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ కు 63 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి గౌతమ్ రావుకు 25 ఓట్లు వచ్చాయి. దాంతో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా రియాజ్ ఉల్ హాసన్ విజయం సాధించారు. పార్టీ అభ్యర్థి ఘన విజయం సాధించడంపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ హర్షం వ్యక్తం చేశారు. అభ్యర్థి రియాజ్ ఉల్ హసన్ ను అభినందించారు. ఈ ఎన్నికలకు అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్ దూరంగా ఉన్నాయని తెలిసిందే. 22 ఏళ్ల తర్వాత హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు నిర్వహించార. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీలు ఈ ఎన్నికకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించాయి. మరోవైపు అనూహ్యంగా బీజేపీ అభ్యర్థిని బరిలో దింపడంతో ఎన్నిక

మిగతా 12లో..



# మీరు చేసిందేమిటి?

- కాంగ్రెస్ ఏడాది పాలలోనే విసిగిపోయిన ప్రజలు
- వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారు
- పార్టీని మరింత బలోపేతానికి అనునిత్యం కృషి
- వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది మేమే
- సీఎం రేవంత్‌లో అపరిచితుడున్నారు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్ 25 : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అనునిత్యం కృషి చేస్తున్నారు. గత ఎన్నికల్లో తాము అధికారం కోల్పోయినా వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది తామేనని కేటీఆర్ చెబుతున్నారు. కాంగ్రెస్ ఏడాది పాలలోనే ప్రజలు విసిగిపోయారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ మీద దుమ్మెత్తిపోయడం తప్ప వీళ్లు చేసిందేమి లేదని వ్యాఖ్యానించారు.

మిగతా 2లో..



# సంపాదకీయం

## పాక్ ఎప్పుడూ పక్కలో బల్లెమే !

భారత్‌లో ఉగ్రదాడులు జరినప్పుడల్లా పాక్ బుకాయింపులతో కాలక్షేపం చేస్తుంది. తనకు సంబంధం లేదని చెబుతుంది. ఉగ్రవాదులకు మాదేశంలో స్థానం లేదని చెప్పడం కూడా అలవాటు చేసుకుంది. ముంబై ఉగ్రదాడుల సమయంలోనూ ఇదే చెప్పింది. అలాగే అజ్మల్ కసబ్ గురించి వివరాలు చెప్పినా కసబ్ మా దేశస్థుడు కాదని బొంకింది. చివరకు కసబ్ పుట్టుపూర్వోత్తరాలు బయటపడ్డాక కూడా అదే పాట పడింది. ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడితో తమకు సంబంధం లేదని పేర్కొంది. మరి ఢిల్లీలోని పాక్ రాయబాబరి కార్యాలయంలో కేక్ సంబరాలపై ఆ దేశం స్పందించాల్సి ఉంది. ముష్కరులకు పాక్ పూర్తి మద్దతు ఇస్తోందన్న వాదనకు కేక్ వ్యవహారం పక్కా రుజువుగా నిలిచింది. ఇవన్నీ మరచిపోయి బలూచిస్థాన్ ఘటనలను భారత్‌కు అంటగట్టే ప్రయత్నం చేసి చేతులు కాల్చుకుంది. మనం టెర్రరిస్టుల జాబితా సమర్పించినా, వారు పాక్‌లో తిష్టవేసుకుని వున్నా వారిని మాత్రం అప్పగించడం లేదు. హాఫీజ్ సయీద్ లాంటి ఉగ్రవాదులను దాచిపెడుతోంది. వారికి పాలుపోసి పెంచుతోంది. ఇదంతా ఒక ఎత్తయితే దాడి తరవాత పాక్ నాయకులు చేస్తున్న ప్రకటనలు ఆ దేశ కుత్సితాన్ని బయటపెడుతున్నాయి. దాడులను ఏనాడు పాక్ ఖండించడం లేదు. ఆధారాలు చూపితే చర్యలు తీసుకోవడం లేదు. సరికదా తాజాగా కూడా పాక్ నేతల ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతమించ్చేలా, పాక్ అండదండలతో వ్యవహారం నడిచినట్లుగా కనిపిస్తోంది. నిజానికి మత ప్రాతిపదికన భారత్‌ను చీల్చుకుని ఏర్పడ్డ పాక్ పాలకులు ఏనాడూ నిజాయితీగా లేరు. భారత్‌ను వర్గశత్రువుగా చూపించి పబ్బం గడుపుకోవడం, కాశ్మీర్ బూచి చూపి ప్రజలను వశపర్చుకోవడం తప్ప..ఆ దేశం సర్వ నాశనం అయినా వారికి పట్టింపు లేదు. ఇదంతా నాటి భాతర పాలకులు చేసిన దుర్మార్గపు రాజకీయ క్రీనీడ కారణంగా మనకు సంక్రమించిన రావణకాష్టంగా చెప్పుకోవాలి. దీనికి ఎక్కడో ఓ చోట మందు పెట్టాలి. వ్రణం తీవ్రమయితే కాలు తీసేయాల్సిందే. పాక్ కాల్లూచేతులు విరిచేందుకు వెనకాడరాదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ టెర్రరిస్టుల విషయంలో దాయాది పాక్ దేశ అసలు రంగు ఇప్పుడు బయటపడింది. బయటకు మాత్రం పహల్గాం టెర్రరిస్ట్ దాడితో మాకు సంబంధం లేదని సుద్దాపూస మాటలు మాట్లాడి.. దాడిని ఖండించింది. కానీ పాక్ ఉప ప్రధాని వ్యాఖ్యలతో వారి నిజస్వరూపం బట్టబయలైంది. 28 మంది అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా ఊచకోత కోసిన నరరూప రాక్షసులను పాక్ డిప్యూటీ పీఎం ఇషాక్ దార్ స్వాతంత్ర్య సమరయోధులతో పోల్చాడు. ఆయన వ్యాఖ్యలతో పాక్ వక్రబుద్ధి ప్రపంచదేశాల ముందు మరోసారి తేటతెల్లమైంది. పహల్గాం ఘటనపై ఇషాక్ దార్ ఇస్లామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ జిల్లాలో దాడులు చేసిన వారు స్వాతంత్ర్య సమరయోధులు అని అభివర్ణించారు. భారత్ సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంపైన కూడా తనకు తోచిన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్‌లో 240 మిలియన్ల మందికి సింధు నది నీరు అవసరం. మీరు ఆ ఒప్పందాన్ని ఆపలేరు. ఒకవేళ ఇండస్ ట్రీటీ- రద్దు చేస్తే అది యుద్ధ చర్యకు సమానం అని హెచ్చరించారు.ఆ దేశం కూడా అదే విధమైన ప్రతిచర్యను ఎదుర్కొంటుందని అన్నారు. 28 మందిని మానవత్వం లేకుండా మట్టుబెట్టిన ఉగ్రవాదులను పాక్ ప్రధాని ఏకంగా స్వాతంత్ర సమరయోధులతో పోల్చడంపై భారత ప్రజలు భగ్గుమంటున్నారు. ఇదే పాక్ అసలైన బుద్ధి అని విమర్శిస్తు న్నారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. పర్యాటకులను మతం ఆధారంగా పరిశీలించి, అడిగి మరీ ఉగ్రమూకలు విచక్షణరహితంగా కాల్పులు జరిపాయి.ముష్కరుల పాశవిక దాడిలో 26మంది అమాయక ప్రజలు మృతి చెందగా.. మరికొందరు పర్యాటకులు బుల్లెట్ గాయాలకు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో పహల్గాంలో దాడికి పాల్పడిన ముష్కరుల కోసం భారత దళాలు జమ్మూ కాశ్మీర్‌ను అణువణువునా శోధిస్తున్నారు. అందరూ నిరాయుధులు.. సామాన్యులు..తమను విడిచిపెట్టాలని బతిమలాడినా ఉగ్రమూకలు పట్టించుకోలేదు. తలకు తూపాకీ గురిపెట్టి అత్యంత కర్కశంగా వారిని కడతేర్చారంటే ఎంతటి మత దురహంకారులో అర్థం చేసుకోవాలి. . కశ్మీర్‌లోని బైసరన్ లోయలో జరిగిన ఈ దాడి వెనక లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు సైఫుల్లా..ఉగ్రమూకలను అమాయకుల మీద ఉసిగొల్పారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎల్ఈటీకి అనుబంధంగా ఉన్న కరుడుగట్టిక ఉగ్రవాదుల బృందం బైసరన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను మట్టుపెట్టింది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఈ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. వీరికి స్థానిక మిలిటెంట్లు తోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు మరికొందరు పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. పాక్ ప్రభుత్వ మద్దతుతో హాఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సహాయపడి ఉండొచ్చని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎప్పుడైనా టెర్రరిస్టులు పాక్ నుంచే వస్తుంటారు. పాక్ నుంచే శిక్షణ పొందుతారు. పాక్ వారిని ఉసిగొల్పుతుంది. కనుక మనం తీసుకునే చర్యలు ప్రపంచం కూడా హర్షించేలా.. పాక్ నడ్డివిరిచేలా ఉండాలి. పాక్ ఇక జన్మలో కోలుకోకుండా చేయాలి. దెబ్బకొడితే జీవితాతంతం మరచిపోకుండా చేయాలి. అప్పుడే మనకు ఈ ఉగ్రదాడుల బెడద ఉండదు. అయితే ఎంతసేపు ఎవరు దాడిచేస్తారో అన్న అప్రమత్తతో పాటు ఉగ్రవాదుల ఏరివేతలో ఇజ్రాయిల్ సహకారం తీసుకుంటే మంచిది.

# పాక్ పౌరుల జాబితా పంపండి

మొదటిపేజీ తరువాయి..

చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు.

మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు-ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారీ కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు- జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది. తెలంగాణలో వీసాలతో ఉన్న పాక్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలని, లేకుంటే చటంటప్రకారం చర్యలు తప్పవని డిజిపి హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్‌ను అన్ని రకాలుగా దెబ్బ కొట్టడానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. 48 గంటల్లో పాకిస్తానీలు దేశం వదలి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇక, తెలంగాణ పోలీసులు శాఖ కూడా వీసాల రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో ..తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవు. మెడికల్ వీసాల మీద ఉన్నవారికి ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# మరోసారి పాకిస్థాన్‌ను ఓడించాలి



మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ప్రభుత్వం తరఫున చనిపోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆ కుటుంబాలకు అండగా నిలబడతామని ఆయన ప్రకటించారు.భారత ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుంది, ఇది రాజకీయాల గురించి పార్టీల గురించి చర్చించే సమయం కదు. ఈ వేదికగా మేము ప్రధానికి మద్దతిస్తున్నామని తెలుపుతున్నాం, అన్ని పార్టీల జెండాలను వదిలేసి ప్రతి ఒక్కరూ ఉగ్రవాదంపై పోరాడేందుకు బయటికి రావాలి,

ఇందిరాగాంధీని గుర్తుకు తెచ్చుకుని పాక్‌కు మరోసారి గట్టిగా బుద్ధి చెప్పాలి, మరోసారి పాకిస్థాన్‌ను ఓడించి పీవోకేను భారత్‌లో కలపాలని అన్నారు. మరోవైపు హైదరాబాద్ మక్కా మసీదులో నల్ల రిబ్బన్లు ధరించి ముస్లింలు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ పిలుపుతో ముస్లింలు కదలివచ్చారు. శాస్త్రీపురంలోని మసీదు వద్ద నమాజ్‌కు ముందు ఒవైసీ నల్ల రిబ్బన్లు పంపిణీ చేశారు. మక్కా మసీదులో ప్రార్థనల అనంతరం ముస్లింలు.. ప్రదర్శన నిర్వహిస్తూ పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినదించారు. పాకిస్థాన్ ముర్దాబాద్, హిందుస్తాన్ జిందాబాద్ అంటూ ముందుకు సాగారు. చార్మినార్, మక్కా మసీద్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మీరు చేసిందేమిటి?

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ హయాంలో తెలంగాణ అస్థిత్వాన్ని ఆగమైందని అన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా వారంతా గులాబీ జెండా, తెలంగాణ భవన్ వైపు చూస్తున్నారన్నారు కేటీఆర్. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రీఎంట్రీ అంటూ ఏం ఉందని, ఎప్పుడు ప్రజల్లో ఉండే నాయకుడు, తెలంగాణ సాధకుడు కేసీఆర్ అని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఎప్పుడు ప్రజల్లో ఉండే నాయకుడు కేసీఆర్ అన్న కేసీఆర్, ప్రత్యేకంగా రావటంలేదన్నారు. కేసీఆర్‌కి రీ ఎంట్రీ అవసరం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి కేసీఆర్, 24 ఏళ్లుగా తన చుట్టూ రాజకీయం తిప్పుకుంటున్న నేత కేసీఆర్ అన్నారు. కేసీఆర్ మౌనం సంచలనమే.. మాట్లాడినా సంచలనమే అన్నారు. ప్రతి ఏటా పార్టీ అవిర్భావ దినోత్సవం నిర్వహిస్తామన్నారు. వరంగల్‌లో అనేక మహాసభలు నిర్వహించుకున్నామని బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు వరంగల్ మళ్లీ వేధికైందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ పార్టీ అబద్దాలను ప్రజలు ముందు ఉంచుతామన్నారు. వరంగల్ వేదికగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేయబోతున్నారని కేటీఆర్ తెలిపారు. ఓరుగల్లు వేదికగా సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్‌కు సిద్ధమవుతోంది కారు పార్టీ. 10 లక్షల మందితో రజతోత్సవ సభను నిర్వహించేందుకు గులాబీ దళం సన్నాహాలు చేస్తోంది. వరంగల్‌ను సెంటిమెంట్‌గా భావిస్తున్న గులాబీ పార్టీ..మూడు జిల్లాల సరిహద్దు అయిన ఎల్కతుర్తిలో రజతోత్సవ సభను ఏర్పాటు చేసింది. సభకు 10 లక్షల మంది తరలి వస్తారన్న అంచనాతో 1,213 ఎకరాల్లో సభా స్థలాన్ని సిద్ధం చేశారు.పార్టీ చరిత్రలో ఇదే భారీ బహిరంగ సభ కాబోతుందని చెబుతున్నాయి గులాబి శ్రేణులు. సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేతలు భారీ జన సమీకరణపై దృష్టిసారించారు. ఈ మేరకు ప్రజలతో సమన్వయం చేసుకునేందుకు గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు నేతలకు బాధ్యతలు అప్పగించారు గులాబీ బాస్. దీంతో వారంతా జనసమీకరణలో బిజీ అయిపోయారు. ఈ సభతో తమ సత్తా చాటుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చే జనాలకు ఏ మాత్రం ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్లాన్ ప్రకారం ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిలో ఓ అపరిచితుడు ఉన్నాడని అన్నారు. ఈయన బయట రాములా..లోపల రెమోలా ఉంటాడన్నారు. బయటనేమో మాకు అప్పుపుట్టట్లేదని.. మమ్మల్ని ఎవరూ



నమ్మట్లేదని అంటారు.. కానీ అసెంబ్లీలో మాత్రం తాము లక్షా 58 వేల కోట్ల అప్పు చేశామంటారు. మళ్లీ బడ్జెట్‌లో మాత్రం తెలంగాణ మిగులు రెవెన్యూ స్టేట్ అని చూపిస్తారు అని ఆయన అన్నారు. తాము పదేళ్లలో చేసిన అప్పు 4.17లక్షల కోట్లు అని కేటీఆర్ చెప్పారు. తాము చేసిన అప్పుతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ వ్యవస్థను బాగు చేశామని. ఇంటింటికి మంచినీళ్లు అందించామన్నారు. రేవంత్ ప్రభుత్వం లక్షా 60వేల కోట్లు అప్పు చేసి ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు.తెలంగాణకు విఘాతం కలిగితే వెంటనే స్పందించే వ్యక్తి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు నిరాధారమన్నారు.ఒక దశలో కాంగ్రెస్‌తో విలీనం అవ్వాలని అనుకున్నామని, కానీ ప్రజల కోరిక మేరకే తాము విలీనం కాకుండా ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చిందని అన్నారు.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

## జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

మొదటిపేజీ తరువాయి..

ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

## పోన్ ట్యాపింగ్ కేసులో వాదనలు

మొదటిపేజీ తరువాయి..

తరఫున ప్రముఖ న్యాయవాది సి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభాకర్‌రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారని, ముందస్తు బెయిల్ ఇస్తే వెంటనే హైదరాబాద్ వస్తారని కోర్టుకు వివరించారు. ఆయన 30 ఏళ్లకు పైగా వివిధ హోదాల్లో పని చేశారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్నారని వివరించారు. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్‌రావు ముందస్తు బెయిల్ పొందారని, అందువల్ల ప్రభాకర్‌రావుకు కూడా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బెయిల్ ఇస్తే దర్యాప్తునకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని, రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఫోన్ ట్యాపింగ్ కేసు పెట్టారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సాక్ష్యాలను ధ్వంసం చేశారన్నది నిజం కాదని వాదించారు. పోలీసుల తరఫున సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. 65 ఏళ్ల వయసుందన్న సాకుతో ప్రభాకర్‌రావు దర్యాప్తు నుంచి తప్పించుకోలేరన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు- పూర్తి ఆధారాలు ఉన్నాయని, హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేసి నీళ్లలో పడేసినట్లు దర్యాప్తులో తేలిందని లూథ్రా న్యాయస్థానానికి వివరించారు. ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని కోరారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం.. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

## సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

మొదటిపేజీ తరువాయి..

రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తుచేశారు. చాలా పార్టీలు పుడుతుంటాయి, పోతుంటాయి.. కానీ బీఆర్ఎస్ మాత్రం లక్ష్యాన్ని ముద్దాడిందని తెలిపారు. కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసిందన్నారు. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల ప్రభుత్వం, ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షమేనని స్పష్టం చేశారు. లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి ఆనాడు రామదండు కదిలింది. నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని చెప్పారు. 'కాశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్దిపేట నుంచి పాదయాత్రలో బయలుదేరిన విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది ఈనెల 27న వరంగల్‌లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

# కాశ్మీరులో అలజడులే ఉగ్రవాదుల లక్ష్యం.. రైల్వే ఆస్తులు, కశ్మీర్ పండిట్లు లక్ష్యం

### దాడులపై నిఘావర్గాల అంచనా.. పాక్ హ్యాకర్ల పన్నాగం.. ఆర్మీ కాలేజీ వెబ్‌సైట్ హ్యాక్

న్యూఢిల్లీ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి): కాశ్మీర్‌లో విధ్వంసం సృష్టించే లక్ష్యంతో ఉగ్రవాదులు ప్రణాళికలు రచించినట్లు తెలుస్తోంది. ఇటీవల దాది కూడా ఇందులో భాగమని భావిస్తున్నారు. అక్కడ సాధారణ పరిస్థితిలు రాకుండా చూడడమే వీరి లక్ష్యమని తెలుస్తోంది. రైల్వే మౌలిక సదుపాయాలు, కశ్మీరీ పండిట్‌లతోపాటు కశ్మీర్ లోయలో పనిచేస్తున్న స్థానికేతరులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులకు ప్రణాళికలు వేస్తున్నట్లు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో భద్రతా దళాలు మరింత అప్రమత్తమైనట్లు-అధికారులు వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం నిఘా వర్గాలు ఈ విషయాలను పసిగట్టినట్లు తెలిసింది. జమ్మూ కశ్మీర్‌లో పనిచేసే స్థానికేతరులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నట్లు- నిఘా వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా అక్కడ పనిచేస్తున్న రైల్వే ఉద్యోగుల్లో ఎక్కువ మంది ఇతర రాష్ట్రాల నుంచి వెళ్లినవారే. దీంతో దాడుల ముప్పు దృష్ట్యా రైల్వే భద్రతా సిబ్బంది తమ బ్యారక్‌ల నుంచి బయటకు రాకుండా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు కశ్మీరీ పండిట్‌ల లక్షయంగా దాడులు చేసేందుకు పాకిస్థాన్ ఐఎస్ఐ ప్రణాళికలు వేస్తున్నట్లు- నిఘా వర్గాలు గుర్తించాయి. వీరితోపాటు- శ్రీనగర్, గాందెర్బల్ జిల్లాల్లోని పోలీసు సిబ్బందికి కూడా హెచ్చరికలు జారీ చేశాయి. ఉగ్రదాడుల ముప్పు పొంచి ఉందన్న వార్తల నేపథ్యంలో భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయి. రైల్వే ప్రాజెక్టులను ధ్వంసం చేసే ప్రయత్నాలను అడ్డుకునేందుకు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ఆర్పీఎఫ్ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వచ్చినట్లు- సమాచారం. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇండియా, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే ప్రయత్నంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. సింధు జలాల సరఫరాను కూడా నిలిపివేసింది. భారత్ తీసుకునే నిర్ణయాలతో పాకిస్తాన్ అతలాకుతలం అవుతోంది. అయితే ఇంత జరుగుతున్నా పాకిస్తాన్‌కు మాత్రం బుద్ధిరావటం లేదు. పాడు పనులు చేస్తూనే ఉంది. పాకిస్తాన్‌కు చెందిన కొందరు హ్యాకర్లు .. ఆర్మీకి చెందిన కాలేజీ వెబ్ సైట్‌ను హ్యాక్ చేశారు. ఆర్మీ వర్గాల సమాచారం ప్రకారం.. ఆర్మీ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ-కి చెందిన ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వెబ్ సైట్‌ను పాకిస్తాన్‌కు చెందినట్లు-గా భావిస్తున్న కొందరు హ్యాకర్లు హ్యాక్ చేశారు. అంతేకాదు.. ' యూ ఆర్ హ్యాక్డ్ ' అంటూ వెబ్ సైట్ హోం పేజీలో ఓ మెసేజ్‌ను కూడా వదిలారు. అందులో 'టీ-మ్ ఇంసేన్ పాక్' అని ఉంది. ఈ నేపథ్యంలో ఆర్మీ వర్గాలు అప్రమత్తం అయ్యాయి. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీ-ం సాయం తీసుకుంటామని స్పష్టం చేశాయి. గతంలోనూ టీ-మ్ ఇంసేన్ పాక్ గ్రూపు సైబర్ దాడులకు పాల్పడినట్లు- తెలుస్తోంది. భారత ప్రభుత్వ, ఇతర వెబ్ సైట్లను హ్యాక్ చేయడానికి ఈ గ్రూపు ప్రయత్నించింది. 2023 జీ20 సమ్మిట్ సమయంలోనూ ప్రభుత్వ వెబ్ సైట్‌ను టార్గెట్ చేసినట్లు- తెలుస్తోంది. తరచుగా సైబర్ దాడులకు పాల్పడుతూ విఫలం అవుతూ వస్తోంది.



# భూభారతి చట్టం అమలుతో మండల స్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం

## కలెక్టర్ అభిలాష అభినవ్






**నిర్మల్ డివిజన్ రిపోర్టర్, ఏప్రిల్ 24, (ప్రజా జ్యోతి) :** భూభారతి చట్టం అమలు ద్వారా ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలన్నీ మండల స్థాయిలోని పరిష్కారానికి వీలుంటుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. జిల్లాలోని లక్ష్మణచందా మండల కేంద్రంలో గల రైతు వేదికలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టం అమలు ద్వారా ప్రజల భూ సమస్యలన్నీ సులభంగా వేగంగా పరిష్కరించేందుకు వీలు పడుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, తదితర అంశాల పరిష్కారానికి దరఖాస్తులు చేసుకున్న వాటికి నిర్ణిత గడువు ఉంటుందని, ఆ గడువు లోపలే అధికారులు వీటన్నింటిని పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. ఎక్కువ శాతం భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సమస్యలు మండలంలోని తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించబడతాయన్నారు. క్రయవిక్రయాల ద్వారా పట్టా మార్పిడి, వారసత్వ పట్టా మార్పిడి వంటి అనేక పనులు సులభతరంగా చేసుకోవచ్చన్నారు. ఈ నూతన భూభారతి చట్టాన్ని అనుసరించి ప్రజలకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందన్నారు. సాదాబైనామా ప్రక్రియ తిరిగి వినియోగంలోకి తీసుకురావడం వల్ల ఎంతో మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరళతరం చేయడం వల్ల అధికారుల చుట్టూ మాటిమాటికి తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల భూ సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసిల్దార్ జానకి, ఎంపీడీవో రాధా రాథోడ్, మండల ప్రత్యేక అధికారి మోహన్ సింగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, డిసిసిబి వైస్ చైర్మన్ రఘునందన్, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఇతర అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకై సిర్పూర్ యులో కార్డెన్ సెర్చ్

**జైనూర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా-సిర్పూర్ (యు) మండలంలో సేవదాస్ నగర్ గ్రామంలో కార్డన్ & సెర్చ్ ఆపరేషన్... నేరాల నివారణలో భాగంగా, జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస్ రావు, ఐ.పి.ఎస్ గారి ఆదేశాలమేరకు మరియు ఏఎస్పీ శ్రీ చిత్త రంజన్, ఐ.పి.ఎస్ గారి పర్యవేక్షణలో శుక్రవారం ఉదయం సిర్పూర్ (యు) మండలంలోని సేవదాస్ నగర్ గ్రామంలో కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామని జైనూర్ సీఐ ఎల్పుల రమేష్ తెలిపారు.

**ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ :** కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ అనేది నేరాల నియంత్రణలో ముఖ్యమైన భాగంగా ఉండి, క్రిమినల్ కార్యకలాపాలను గుర్తించడంలో మరియు వాటిని అణిచివేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ఆపరేషన్ ద్వారా శంకాస్పద వ్యక్తులను గుర్తించడం, అక్రమ వాహనాలు, మత్తుపదార్థాల స్వాధీనం, మరియు నేరచరిత్ర ఉన్నవారిపై నిఘా పెట్టడం ద్వారా ప్రజల భద్రతకు అనుకూలమైన వాతావరణాన్ని నెలకొల్పే అవకాశం ఉంటుంది. ప్రతి గ్రామం మరియు పట్టణం నేరముక్తంగా ఉండే లక్ష్యంతో పోలీస్ శాఖ నిరంతరం కార్డన్ & సెర్చ్ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉంది. దీనిలో భాగంగా ఈ రోజు 25.04.2025 ఉదయం 0500 గంటల నుండి సిర్పూర్ (ఉ) మండలంలోని సేవాదాస్ నగర్ గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగినది. ఇంటింటి తనిఖీలు జరిపి సరైన ధ్రువపత్రాలు లేని 06 ద్విచక్ర వాహనాలు మరియు ఒక ఆటో స్వాధీనం చేసుకున్నామని, అలాగే 08 లీటర్ల గుడుంబా (స్వాధీనం) చేయబడిందని తెలిపారు. అట్టి గుడుంబా తయారు చేసి అమ్మిన నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు వివరించారు. రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా తనిఖీలు నిర్వహించి నేరాల నియంత్రణకు కృషి చేస్తామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు బానిసకాకూడదని, పోలీసులు అన్ని విధాలుగా ప్రజలకు సహాయపడతారని పేర్కొన్నారు.

**వాహనదారులపట్ల సూచనలు :**

– తాగి వాహనం నడపరాదు.

– లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు. మరియు మైనర్ పిల్లలు వాహనాలు నడపడం

– హెల్మెట్ ధరించడం తప్పనిసరి.

**ప్రజల పట్ల విజ్ఞప్తి:** – అనుమానాస్పద వ్యక్తులు గ్రామంలో కనిపించినట్లయితే, స్థానిక పోలీస్ స్టేషన్ లేదా 100 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. – పోలీసులు అతి తక్కువ సమయంలో స్పందించగలుగుతారని తెలిపారు.

కార్డన్ సెర్చ్ అనంతరం గ్రామంలో ఫ్లాగ్ మార్చ్



నిర్వహించబడింది.

**పాల్గొన్న పోలీసు సిబ్బంది వివరాలు:**

– సీఐ ఎల్పుల రమేష్ (జైనూర్)

– ఎస్సైలు: రామకృష్ణ (ఎస్సై సిర్పూర్–యు),రవి కుమార్ (ఎస్సై జైనూర్),గంగన్న(ఎస్సై లింగాపూర్ ఎస్సై) – %జుష్ట్రఐ।

– 10 మంది తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ సిబ్బంది – 12 మంది సివిల్ పోలీస్ సిబ్బంది

– 02 మంది మహిళా పోలీస్ సిబ్బంది

## అసిఫాబాద్ ఎమ్మెల్యేని ఆహ్వాన పత్రం ఇచ్చిన అంబేద్కర్ సంఘం నాయకులు



**జైనూర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని కలిసిన అంబేద్కర్ సంఘం నాయకులు జైనురు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కామ్లే బాబాసాహెబ్ ఆధ్వర్యం లో ఆ సంఘం నాయకులు శుక్రవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఈనెల 29న జైనురు లోని మార్కెట్ యార్డులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఇట్టి జయంతి వేడుకలకు తప్పక రావాలని ఆ సంఘం నాయకులు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కొవ లక్ష్మి గారిని కలిసి ఆహ్వాన పత్రం అందించారు. ఇందుకు గాను తప్పకుండా జయంతి వేడుకలకు హాజరవుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఆ సంఘం అధ్యక్షులు కాంబ్లీ బాబాసాహెబ్ తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కాంబ్లీ అన్నారావు ఫోన్ కామ్లే సిద్దు భూతలే కిరణ్ తదితరులు ఉన్నారు.

## ఐబిపిఎం ప్రమాద భీమ పాలసీ అవగాహన





**జైనూర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పాట్నాపూర్ గ్రామంలో ఐబిపిఎం మేనేజర్ ఇండియన్ పోస్ట్ ప్రమాద బీమా పాలసీ అవగాహన సదస్సు శుక్రవారం రోజున నిర్వహించారు గ్రామంలో ప్రతి ఒక్కరు ఇండియన్ పోస్ట్ పాలసీ చేసుకోవాలన్నారు అలాగే చైల్డ్ ఆధర్ మరియు ఆధర్ లో మొబైల్ నెంబర్ అప్డేట్ కొరకు ఈ సదస్సు నిర్వహించారు మేనేజర్ మాట్లాడుతూ గ్రామంలో సుకన్య యోజనలాంటి పథకాలు ప్రజలు ప్రతి ఒక్కరు ఇండియన్ పోస్ట్ ద్వారా తీసుకోవాలి ప్రమాదవశాత్తు ఏమైనా జరిగినచో పాలసీ తీసుకుంటే కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని పోస్ట్ అందిస్తారని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మేనేజర్ సి రాజేష్ పట్నాపూర్ పోస్ట్మాన్ ముందే అశ్విన్ కూడా మామడ పోస్ట్మాన్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్ బైక్ ఢీ ఒకరు మృతి



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** లక్షెట్టిపేట పట్టణంలోని ఆంధ్ర బోర్ హర్ష హోటల్ ముందు జాతీయ రహదారి పై బైక్ను వెనకాల వస్తున్న వాహనం ఢీకొనగా బైక్ నడుపుతున్న చెవుల రాజలింగయ్య అనే 62 సంవత్సరాల వ్యక్తి మృతి చెందాడు. మృతుని స్వస్థలం గొల్లపెల్లి మండలం అబ్బాపూర్ గ్రామం. ఈరోజు ఉదయం సుమారు 10 గంటలకు తన బైక్ పై ఉత్కూర్ చౌరస్తా నుండి ఆంధ్రబోర్ లోని తన కొడుకు టైర్ల దుకాణంకు వెళ్తుండగా వెనుకాల నుండి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లడంతో తీవ్ర గాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా మార్గ మధ్యలో మృతి చెందటం జరిగిందని మృతుని చిన్న కొడుకు చెవుల మహేందర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపేందుకే

# భారత్ సమ్మిట్ ప్రధాన ఉద్దేశ్యం

### ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి



**ఖానాపూర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రగతి పథంలో నడిపేందుకే భారత్ సమ్మేట్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందని నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు నడుమ పొంచి పటేల్ అన్నారు.

**హైదరాబాద్(హెచ్ఐసీసీ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌తో శక్రవారం హైదరాబాదులోని నోవాటెల్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన భారత్ సమ్మిట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అహింసా, సత్యం, న్యాయం, ప్రజాస్వామ్యం వంటి కాంగ్రెస్ పార్టీ మూల సూత్రాలపై నెహ్రూ ఆలినోద్యమానికి స్ఫూర్తిగా తీసుకొని ఈ సమ్మిట్ జరుగుతుందని తెలిపారు. దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భరత్ సమ్మిట్‌ను నిర్వహిస్తుం దని అన్నారు. ఈ సమ్మిట్‌లో యువత రాజకీయం, సమాచార వాస్తవాలు అపోహలు, లింగ సమానత్వం, మహిళల హక్కులు తదితర అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు.



## లక్ష్మి ప్రసన్న చావుకు కారణమైన వారిపై చర్యలు తీసుకొని, ఆమే కుటుంబాన్ని ఆదుకోవాలని దళిత సంఘాల డిమాండ్




**వాంకిడి, ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి) :** కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా మంచిర్యాలలోనీ సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న లక్ష్మి ప్రసన్న శుక్రవారం ఉదయం చనిపోయినా అధికారులు స్పందించడం లేదని, ఆమె మృతిపై అనేక నుమానాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసిన అధికారులు స్పందించడం లేదని వారు పేర్కొన్నారు.ఆమె మృతిపై విచారణ చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో నీ జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు డిమాండ్ చేశారు. ఆమె అస్వస్థతకు గురైన వెంటనే సంభంధించిన అధికారులు సకాలంలో స్పందించలేదని,వెంటనే అధికలు స్పందించి ఉంటే లక్ష్మి ప్రసన్న బ్రతికేదని వారు పేర్కొన్నారు.అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం పోయిందని,ఎస్సి వసతి గృహాల్లో గాని,గురుకుల పాఠశాలల్లో సరియగు వసతులు కల్పించడంలో అధికారులు విఫలం చెందడంతో ఇలాంటి మరణాలు సంభవిస్తున్నాయి వారు అన్నారు. దళిత అమ్మాయిల పట్ల అధిలారు నిర్లక్షం వీడి సరైన వసతులు కల్పించక పోవడం వల్ల విద్యార్థినులు బలి అవుతున్నారని, గతంలో వాంకిడి మండల కేంద్రంలో నీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో సైతం ఇలాంటి మరణాలు సంభవించాయని, ఆది మరచిపోక ముందే ఈ రోజు మంచిర్యాల సాంఘిక సంక్షేమ శాఖ గురుకులలో డిగ్రీ కళాశాల విద్యార్థి మరణించడం అధికారుల నిర్లక్ష్యాన్ని నిదర్శనమని వారు పేర్కొన్నారు. నిరుపేద లక్ష్మి ప్రసన్న కుటుంబాన్ని అధికారులు ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్, ఆర్గనైజర్ విజయ్ ఉప్రే, ఎస్ ఎస్ డి, బాధ్యులు దుర్గం సందీప్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుర్గం మనోజ్ (చింటూ), ఉప్రె.రోషన్, సురేందర్, రమేష్, జైపాల్, స్వాగథ్, ఛంద్రమని, ప్రశాంత్, ప్రకాష్, మారుతి తదితరులు పాల్గొన్నారు.


# పారిశుద్ధ్యంపై ఇంత నిర్లక్ష్యమా?

## పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది

**నెలల తరబడి డ్రైనేజీలో నిలుచున్న మురికి నీరు.. జ్యారాలతో ఆస్పత్రి పాలవుతున్న గ్రామస్తులు**











**వాంకిడి,ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని బంబార గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులు చేపట్టగా నెలల తరబడి మురికి నీరు డ్రైనేజీలో నిలువ ఉండి దుర్వాసనతో, జ్యారాలతో గ్రామస్తులు ఆసుపత్రి పాలవుతున్నారు, డ్రైనేజీ లో ఉన్న పూడికను తీయక , చిత్తాచెదారం చేరి దుర్వాసనగా మారి ఉన్న డ్రైనేజీలను చూస్తే గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుద్ధంపై ఎంత శ్రద్ధ వహిస్తున్నారు తెలుస్తుంది, గ్రామస్తులు పదేపదే పంచాయతీ కార్యదర్శి కి తెలియజేసిన నిమ్మకు నీరెట్టినట్టు వ్యవహరిస్తున్నారు తప్ప పారిశుద్ధ పనులు చేపడతాలేరని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు, ఇప్పటికైనా సంబంధితపై అధికారులు స్పందించి పారిశుద్ధ పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు..

## ఉగ్రదాడికి నిరసనగా స్వర్ణకారుల దుకాణాల బందు




**ఖానాపూర్ ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** ఉగ్రవాదుల దాడికి నిరసనగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ స్వర్ణ కారుల సంఘం ఆధ్వర్యంలో వారి వారి బంగారు నగల దుకాణాలను శుక్రవారం స్వచ్ఛందంగా బంద్ చేశారు పాకు ఉగ్రవాద చర్యను తీవ్రంగా ఖండిస్తూ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుండి జగన్నాథ్ చౌకు వరకు ర్యాలీగా వెళ్లారు హిందువుల మనగడ రోజురోజుకు త రిగిపోతుందని ఆరోపించారు ఈ కార్యక్రమంలో స్వర్ణకార బాధ్యులు మాజీ మార్కెట్ చైర్మన్ కదార్ల గంగా నరసయ్య తుమ్మలపల్లి లక్ష్మణ్ వెంకటేష్ జగన్ తదితరులు పాల్గొన్నారు

## నిర్మల్ జిల్లా టిపి.సి.సి. పరిశీలకూలుగా చంద్రశేఖర్ గౌడ్ ఎం.డి. అవేజ్‌ల ఎంపిక



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లాకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలకునిగా చంద్రశేఖర్ గౌడ్ ఎండి.అవేజ్‌లని ఎంపిక జరిగింది.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మమహేష్ కుమార్ గౌడ్ నియమించి నట్లు ఉత్తర్వులను జారీ చేశారు ఎంపిక పట్ల జిల్లా ఆదివాసీల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ హర్షం వ్యక్తం చేశారు.

## పహల్గంలో పర్యాటకులపై జరిగిన దాడికి నిరసనగా ఖానాపూర్ కోర్టు విధులకు బహిష్కరణ



**ఖానాపూర్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి) :** ఉగ్రదాడికి నిరసనగా ఖానాపూర్ కోర్టును శుక్రవారం బహిష్కరించారు ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ కుమార్ తదితర కార్యవర్గం న్యాయవాదులు జమ్మూ కశ్మీర్ లోని పహెల్గం లో జరిగిన ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు మృతులకు సంఘీభావం తెలుపుతూ అమాయకుల పైన ముష్కరుల మరణ హోమానికి తీవ్రంగా ఖండిస్తూ వారిని వెంటనే శిక్షించి, మృతులకు ప్రభుత్వ ఆదుకొని,క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి అనిఅన్నారు ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాత్రరాజం సురేష్, ఏజిపి ఆసిఫ్ అలీ, ప్రధాన కార్యదర్శి పి రాజలింగం డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో న్యాయవాదులు ఖాజా, ఏజిపి ఆసిఫ్ అలీ, న్యాయవాదులు బాశెట్టి శివ, జి కిషోర్ కుమార్, కమలాకర్, సలీం ఖాన్, సిల్వేరి వేణు, రవి, ఖదీర్, రాసమల్ల అశోక్, ఎర్ర రవి తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో ఎమ్మెల్యే దంపతుల వివాహ మహోత్సవం



**ఖానాపూర్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గ ప్రజా నాయకులు స్థానిక శాసనసభ్యులు ద్రుపద వేడ్మ బొజ్జు పటేల్ దంపతులు వివాహ వార్షికోత్సన్నీ ఖానాపూర్ కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్స్ ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజిద్ మాజి మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దయనంద్,పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, జనరల్ సెక్రెటరీ షబ్బీర్ భాష మనాటి మండల పట్టణ అధ్యక్షులు సలీం ఖాన్ మాజీ మున్సిపల్ చైర్మన్అంకం రాజేందర్ మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులుకదర్ల గంగ నర్సయ్య మాజీ కౌన్సిలర్‌లు కావాలి సంతోష్, అమణుల్ల ఖాన్ పరమి సురేష్ జన్నారం శంకర్ ఖాజా, అసిఫ్ అలీ,జంగిలి శంకర్, ద్యావతి రాజేశ్వర్ మిర్జా బేగ్ మదిరే సత్యనారాయణ జహీర్ భాయ్ దాసరి మల్లయ్య, శేషాద్రి, అశోక్, జియా షాకిర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు పరామర్శ 10వెల ఆర్థిక సహాయం

### ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్



**ఖానాపూర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండలం దంతనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సనావుల్లా ఖాన్ హైదరాబాదులోని రెనోవా సెంచరీ ఆసుపత్రిలో ఓపెన్ హార్ట్ సర్జరీ చేసుకొని చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆసుపత్రికి చేరుకొని సనావుల్లా ఖాన్ ను పరామర్శించి.డాక్టర్లతో మాట్లాడి 10వెల ఆర్థిక సహాయం అందించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి కార్యకర్తలు

### అసెంబ్లీ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్



**ఖానాపూర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లోని కడెం మండలం ఉడుంపూర్ నర్సాపూర్ గ్రామాలకు చెందిన బిజెపి కార్యకర్తలు యువకులు టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు అసెంబ్లీ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్ తెలిపారు వారిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు గత 10 ఏళ్లలో టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి ప్రజలు మరువలేనని ఈనెల 27న వరంగల్ జరగనున్న రజితోత్సవ సభకు కార్యకర్తలు పాల్గొనాలని తిరిగి రానున్న రోజుల్లో టిఆర్ఎస్దే అధికారం అని కెసిఆర్ పాలన భేష్ అని ఇప్పటికే ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారని జాన్సన్ నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జమ్ము కాశ్మీర్‌లో అమాయక ప్రజలపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి

– ఉగ్రవాదుల తూటాలను అంతమొందించాలి



**ఉమ్మడి గండీడ్ మహమ్మదాబాద్. (ప్రజా జ్యోతి)** జిమ్ము కాశ్మీర్ లో అమాయక ప్రజలపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని వారి తూటాలని చాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే ఎం నారాయణ అన్నారు. సామాన్య ప్రజలను లక్ష్యంగా చేసుకొని వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బ తినే విధంగా ఉగ్రవాదులు చేయడం చాలాహౌ బాధాకరమని వారు తెలిపారు. ఇటువంటిహౌ అగ్రైత్యాలకు పాల్పడి మన దేశ సమైక్యతను కించపరిచే విధంగా చేయడంహౌవింతవరకు ఇది సమంజసమని ఆయన అన్నారు. కులం ప్రాంతం అనే బేధాలు మర్చిపోయి ఐక్యంగా జీవించే భారతీయ సమాజాన్ని చీల్చాలని చేసే ప్రయత్నాలు మానవత్వానికి విరుద్ధమని వారు తెలిపారు. ఉగ్రవాదుల తూటాలను నేల రాల్చి అమాయక ప్రజలను కాపాడే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు తల్లిదండ్రులను గౌరవించాలి

– న్యాయసేవ సంస్థ కార్యదర్శి నసీమ్ సుల్తానా





**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్కర్నూల్ కార్యదర్శి శ్రీమతి నసీం సుల్తానా శుక్రవారం ప్రశాంతి నిలయం లూర్దునగర్ లో గల వయోవృద్ధుల ఆశ్రమం లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వయోవృద్ధులను, వృద్ధురాల్లను పలకరించి వ్యక్తిగతంగా వారి యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎవరికైనా ఏమైనా ఆరోగ్య సమస్యలు మౌలికపరమైన సమస్యలు ఉన్నట్లయితే మా సంస్థ తరఫున వాటిని పరిష్కరిస్తామన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఇలాంటి వృద్ధాశ్రమాలు నిర్వహిస్తూ వారి బాగోగులను చూసుకునే ఆశ్రమ నిర్వాహకులను అభినందించారు. భవిష్యత్తులో తల్లిదండ్రులు పిల్లలను సక్రమమైన మార్గంలో నడుచుకుంటూ తల్లిదండ్రులను పెద్దలను గౌరవిస్తూ తల్లిదండ్రుల బాగోగులను చూసుకునే విధంగా పిల్లలను తీర్చిదిద్దాలని,భవిష్యత్తులో ఇలాంటి ఆశ్రమాలు తగ్గించుకోవడానికి అవకాశం ఉందని అన్నారు. అనంతరం వారితో పాటలు,జానపద పద్యాలు పాటించి సమావేశంలో ఉత్తేజపరిచారు.చివరగా వృద్ధులకు పండ్లు బిస్కెట్ ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీ రామ్ ఆర్య,ఆశ్రమ నిర్వాహకురాలు మెర్సీ థామస్,ఇతర సిస్టర్లు వృద్ధులు సంస్థ ఉద్యోగులు పత్రికా సోదరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలి

– జిల్లా విద్యా అధికారి రమేష్ కుమార్ – ఈనెల 27న 'మాడల్' ప్రవేశ పరీక్ష

**కల్వకుర్తి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** తెలంగాణ మాడల్ స్కూల్స్‌లో సీట్ల భర్తీకి ఈ నెల 27వ తేదీ ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్టు డిఇఓ రమేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్‌టికెట్లను telanganams.cgg.gov.in వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని డీఈఓ పేర్కొన్నారు.27న ఉదయం 10 గంటల నుంచి12 గంటల వరకు 6వ తరగతిలో ప్రవేశాలకు, అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 7వ తరగతి నుంచి 10వ తరగతుల్లో ప్రవేశాలకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని వెల్దండ మోడల్ స్కూల్, కోడేరు మోడల్ స్కూల్ లోనే పరీక్ష కేంద్రాలను జరిగిందని తెలిపారు. మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షల సమయం కంటే అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని డిఇఓ తెలిపారు.

# లేబర్ కోడులును వెంటనే రద్దు చేయాలి

– సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు



**కల్వకుర్తి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం సిఐటియు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాసిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఒక బిఎంఎస్ తప్ప ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుందని ఆ సమ్మెలో యూనియన్లకు అతీతంగా అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక వర్గాన్ని కోరారు. అందుకోసం అన్ని మండల గ్రామస్థాయి వరకు సంఘటిత అసంఘటిత రంగ కార్మికులను కార్మిక వర్గానికి జరుగుతున్న అన్యాయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కార్మికులను చైతన్య పరచాలని అందుకు ప్రతి రంగం బాధ్యులు కృషి చేయాలని తెలిపారు. ప్రధానంగా బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్లో స్కీం వర్కర్లకు కార్మికులకు సామాన్య ప్రజలకు మేలు చేసేటందుకోసం కాకుండా అంబానీ ఆదానీల కోసం మేలు జరిగే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తున్నదని అంతేకాకుండా స్వాతంత్రం రాకముందు నుండి 100 సంవత్సరాల క్రితం సాధించుకున్న 29కార్మిక చట్టాలని రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తున్నదని అందులో భాగంగా పని గంటలు పెంచాలని సంఘం పెట్టుకోవడం సమ్మె చేయటం లాంటి హక్కులను కాల రాయాలని బిజెపి ప్రభుత్వం పన్నుతున్న కుట్రలను ఈ దేశ కార్మిక వర్గం తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు మాసమ్మ, జయమ్మ ,అలివేల, బాల మల్లయ్య, సుభద్ర, ఆంజనేయులు చంద్రకళ, శ్రీదేవి, సుమతి, విద్యారాణి, పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో ఉత్సవాలను జరుపుకుందాం

– ఏఐటీయుసీ కార్యదర్శి మారేడు శివశంకర్




**నాగర్ కర్నూల్,(టౌన్) ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** మే డే ఉత్సవాలను ఘనంగా గ్రామ గ్రామాన జరుపుకోవాలని ఏఐ టి యు సి కార్యదర్శి మారేడు శివశంకర్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ అమరుల స్ఫూర్తితో 139వ,మే డే సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి కాంట్రాక్టు ఉద్యోగాలను పర్మెంటు ఉద్యోగాలుగా ప్రమోట్ చేసి,కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని 44 చట్టాలను సవరించి నాలుగు కోడ్ లు గా విభజించి కార్మికుల కోసం పనిచేయకుండా బడా వ్యాపారవేత్తలకు కొమ్ముకాస్తూ నాలుగు కోడ్ లు వ్యాపార సామ్రాజ్యానికి అనువుగా సులువుగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో 44 చట్టాలను 25గా కొనసాగించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను కార్మికుల పక్షాన నిలబడాలి తప్ప, ప్రైవేటు సంస్థలు విచ్చలవిడిగా అభివృద్ధి చెందిన తరుణంలో, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను కల్పించాలన్నారు.అనిల్ అంబానీ, ముఖేష్ అంబానీ, నీరో మోడీ, లలిత్ మోడీ లకు వేల ఖోట్లు మాఫీ చేస్తున్నారని, బడుగు బలహీన పేదలకు మాత్రం దేశవ్యాప్తంగా రుణమాఫీ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బండి లక్ష్మణ్ పతి, కేశముల శివకృష్ణ, గొర్ల సత్యం, పరశురాం పాల్గొన్నారు.

# గులాబీ జెండాను ఎత్తండి..వరంగల్ సభకు తరలిరండి

– మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పిలుపు





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** ఈనెల 27న వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు గులాబీ జెండా చేత పట్టి పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.. శుక్రవారం ఉదయం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని జాతీయ రోడ్డు పైన వరంగల్ సభకు సంబంధించిన గోడ పత్రికలను వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి గులాబీ జెండా ఒకటే శ్రీరామరక్ష అని అందుకు ప్రతి గ్రామ మండల జిల్లా స్థాయి నుంచి పెద్ద ఎత్తున ఆ సభకు స్వచ్ఛందంగా తరలి వెళ్లడానికి ప్రజల సిద్ధమయ్యారని చెప్పారు ఈ సభ దేశములనే అతిపెద్ద సభగా నిల్చడం ఖాయమని చెప్పారు బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఇంత పెద్ద సభను నిర్వహించడం పట్ల తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు సొంత ఇంట్లో జరిగే పండుగగా స్వీకరిస్తున్నారని తెలిపారు. ఈ సభకు మఖ్తల్ నియోజకవర్గం నుంచి దాదాపు 5,000 మంది ప్రతినిధులు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. అందుకు కావాల్సిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని చెప్పారు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కార్యకర్తలు సభకు వెళ్లేటప్పుడు ఆయా గ్రామాలలో పార్టీ జెండాను ఆవిష్కరించి బయలుదేరాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్న హనుమంతు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోవిందరావు,జుట్ల శంకర్,గుర్లపల్లి గాలిరెడ్డి, మన్నన్,బండారి ఆనంద్,కర్రెమ్ అంజనేయులు మామిళ్ళ అమ్రేష్,భూత్పూర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఓపెన్ స్కూల్ పరీక్షలు

– డిఇఓ రమేష్ కుమార్




**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాలో టి.ఓ.యస్.యస్ ఓపెన్ స్కూల్ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఓపెన్ స్కూల్ పరీక్షలను రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి ఓపెన్ స్కూల్ టెన్త్ క్లాస్ విద్యార్థుల పరీక్షలకు జిల్లాలో నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ నాలుగు పరీక్షా కేంద్రాలలో మొత్తం 380 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఇంటర్మీడియట్ విద్యార్థులకు జరిగిన పరీక్షలకు 4 పరీక్షా కేంద్రాలలో 804 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లాలో ప్రశాంతంగా పరీక్షలు వహించడం జరిగిందని తెలిపారు.పరీక్షల నిర్వహణను జిల్లా ఓపెన్ స్కూల్ అధికారి శివ ప్రసాద్ పర్యవేక్షణ చేశారు.

# గ్రామాలను పరిశుభ్రంగా గాఉంచుకోవాలి

– అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**ఉమ్మడి గండీడ్ మహ్మదాబాద్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 25** మహబూబ్నగర్ బ్యూరో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అడిషనల్ కలెక్టరు శివేంద్రప్రతాప్ అన్నారు. శుక్రవారం నాడు ఉమ్మడి గండీడ్ మహమ్మదాబాద్ మండలాలలో చెన్నయ పల్లి తాండ మహమ్మదాబాద్ మండలం నంచర్ల,చౌధర్పల్లి పెద్దతండాలో పంచాయతీ రికార్డులు, నర్సరీలు, సెగ్రిగేషన్ షెడ్డులను పరిశీలించారు. ఎండాకాలం దృష్ట్యా ప్రజలకు తాగునీరు ఇబ్బంది లేకుండాచూడాలని కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో గండీడ్, మహమ్మదాబాద్ ఎంపీడీవోలు దేవన్న, నరేందర్రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శ్యామ్ , హనుమంతు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2030 నాటికి మలేరియా పూర్తిగా నిర్మూలించాలి

– జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎం వెంకట దాస్



**నాగర్ కర్నూల్ (టౌన్)ఏప్రిల్ 35ప్రజా జ్యోతి** ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకటదాస్ ప్రారంభించి జిల్లా పరిషత్ (పాత కలెక్టరేట్ కార్యాలయం) కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ వెంకట దాస్ గారు మాట్లాడుతూ 2030 నాటికి ఎలేరియా పూర్తిగా నిర్మూలనకై వైద్య సిబ్బంది నిబద్ధతితో పనిచేయాలని సూచించారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల మేరకు 2008 నుండి ప్రతి సంవత్సరం ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు. ప్లాస్మోడియం పరాన్న జీవులు గల ఆడ అనాఫిలిస్ దోమ కాటు ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, మెదడు వాపు వ్యాధులు వ్యాపిస్తాయని మన ఇల్లు మరియు పరిసరాలలో ఈ వ్యాధికారగా దోమలు పెరుగుతాయని అన్నారు.2024 సంవత్సరంలో నాగర్ కర్నూల్ జిల్లాలో నాలుగు మలేరియా కేసులు నమోదయ్యాయి వీరికి మలేరియా చికిత్స అందించి ఆ ఇంటి పరిసరాలలో ఇండ్లలో పైరెత్రం స్ప్రే,ఆంటీ లార్వా మందులను పిచికారి చేయించామన్నారు.దోమలు పుట్టకుండా కుట్టకుండా చేయడంలో ప్రజలు సహకరించాలని కోరారు.ప్రజలు తమ ఇంటి ఆవరణలో,మరియు కప్పు పైన పనికిరాని సీసాలు,డబ్బాలు,రబ్బర్ టైర్లు,కొబ్బరి చిప్పలు లేకుండా చేసుకోవాలి ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారి స్వచ్ఛందంగా డ్రై డే( పొడి దినం) పాటించాలన్నారు.నీరు నిల్వ ఉంచే డ్రమ్ములలో,నీటి తొట్లలో వారానికి ఒకసారి నీటిని తొలగించి,కొబ్బరి పీచుతో శుభ్రంగా కడిగి, ఒక 30 నిమిషాలు ఆర పెట్టుకోవడం ద్వారా ఈ వ్యాధికారక దోమలు పెరగకుండా చేయవచ్చని ఇంటిపైన ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకుపై మూత ఉంచుకోవాలని ఇంటి లోకి దోమలు రాకుండా కిటికీలకు,తలుపులకు జాలీలు పెట్టుకోవాలని దోమతెరలతో దోమలను నియంత్రించగలమని తెలియజేశారు.కార్యక్రమంలో టీకా కరణధికారి డాక్టర్ రవికుమార్,అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్.శ్రీనివాసులు,వైద్యాధికారులు డాక్టర్ వాణి, డాక్టర్ సంతోష్ అభిరామ్,ఎం ఎల్ హెచ్ పి లు, పర్యవేక్షణ సిబ్బంది,ఏఎన్ఎంలు,మగ ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడే కల్వకుర్తిలో భూభారతిపై అవగాహన సదస్సు



**కల్వకుర్తి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణంలోని వాసవి నగర్ లో ఉన్న మార్కండేయ భవన్లో భారతి పోర్టల్ పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ ఇబ్రహీం తెలిపారు ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపి మల్లురవి, కలెక్టర్ బాదావత్ సంతోష్, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని వారు పేర్కొన్నారు. భూభారతి పోర్టల్ పై సందేహాలు సలహాలు ఇవ్వాల్సిందిగా తాసిల్దార్ ఇబ్రహీం కోరారు.

### చివరి దశకు చేరుకున్న
# ఎస్ఎల్‌బిసి సహాయక చర్యలు

– మట్టి, బురద తొలగింపు దాదాపు పూర్తి



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాలోని శ్రీశైలం ఎడమ గట్టు %బూాదీజ% సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలు చివరి దశకు చేరుకున్నాయి.సొరంగంలో చిక్కుకున్న ఆరుగురి కోసం 62 రోజులుగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.మట్టి, బురద తొలగింపు దాదాపు పూర్తి అయినప్పటికీ డేంజర్ జోన్ సమీపంలో మాత్రం సహాయక చర్యలు ప్రారంభించలేదు.ప్రభుత్వం ఈ రోజు (శుక్రవారం) ఈ విషయంపై ఏదో ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.ఆ తర్వాత సహాయక చర్యలు కొనసాగే అవకాశం ఉందని అదుకారులు తెలిపారు.

### తిమాజీపేట్‌లో
# ఉగ్రదాడులను నిరసిస్తూ ముస్లింల నిరసన



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడులను నిరసిస్తూ నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తిమాజీపేట మండల కేంద్రంలో ముస్లింలు శుక్రవారం ప్రత్యేక నమాజు అనంతరం కాశ్మీర్ లోని పహల్గ%శీ% లో ఉగ్రవాదులు 28 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఘటనను నిరసిస్తూ ముస్లిం సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ర్యాలీ నివాహించి ప్రధాన రోడ్డు అంబేద్కర్ కూడలిలో నిరసన వ్యక్తం చేసి కాశ్మీర్ ఘటనను ముక్తకంఠంతో ఖండించారు. ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### ఉగ్రవాద దుశ్చర్యలను
# నిరసిస్తూ ముస్లింల నిరసన

- పాకిస్తాన్‌కు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్లే కార్డుల ప్రదర్శన
- ఉగ్రవదానికి వ్యతిరేకంగా గళమెత్తిన ముస్లిం సమాజం

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** కాశ్మీర్‌లోని పహల్గంలో ఉగ్రవాదుల దుశ్చర్య ను నిరసిస్తూ నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ముస్లిం సమాజం గళమెత్తింది.శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి,ప్లే కార్డులతో భారీ నిరసనలు చేపట్టారు.ఉగ్రవాదానికి పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఉగ్రవాదుల దుశ్చర్యను,ఉగ్రవాదుల ఆరాచకాలను పాకిస్తాన్ సహకరిస్తుందని పలువురు ముస్లిం సంఘాల బాధ్యులు ఆరోపించారు.



# క్షణాల్లోనే కూప్పకూలిన వ్యక్తి

– గుండెపోటుతో మృతి

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ (టౌన్) ప్రజా జ్యోతి** గుండెపోటుతో వ్యక్తి మృతిచెందిన సంఘటన నాగర్కర్నూల్ జిల్లా కోడేరు మండలం తీగలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తీగలపల్లి గ్రామానికి చెందిన గోపాల శంకరయ్య (47) శుభకార్యానికి వెళ్లి వచ్చి తన ఇంటి సమీపంలో సేదతీరుతుండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో క్షణాల్లోనే కుప్పకూలి మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.



### వెంకట్ రెడ్డి ప్రథమ
# వర్ధంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే

**అడ్డాకుల. ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ అడ్డాకుల మండల యువత అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి తండ్రి వెంకటరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో శుక్రవారం సాయంత్రం దేవరకద్ర ఎమ్మెల్యే మధు సూదన్ రెడ్డి పాల్గొన్నారు. వెంకట్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు ఆలస్యం కావద్దు తేమ శాతం రాగానే ప్రక్రియ మొదలవ్వాలి

**జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** ధాన్యం కొనుగోలు ఆలస్యం కావద్దని, తేమశాతం రాగానే కొనుగోలు ప్రక్రియ మొదలవాలని, ఓపీ ఎమ్ ఎస్ లో వెనువెంటనే వివరాలు నమోదు అవ్వాలని, రిజిస్టర్ల నిర్వహణ సరిగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, జిల్లా మండల గ్రామస్థాయి అధికారులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పైన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీఓ లు, పిడి, డి ఆర్డీ ఓ, డిఎమ్ సివిల్ సప్లై, డిసిఎస్ఓ, డిసిఓ, తహసీల్దార్లు , వ్యవసాయ, మార్కెటింగ్, డిపిఎమ్, ఏపిఏం తదితర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో శుక్రవారం జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రతీ కేంద్రాన్ని సమీక్షిస్తూ ఏ కేంద్రానికి ఎంత ధాన్యం వచ్చింది, ఇప్పటివరకు తేమ శాతం వచ్చి కొనుగోలు అయిన ధాన్యం వివరాలను, నమోదు చేసిన ఓపీఎంఎస్ వివరాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేసి ఒపీఎంఎస్ లో వివరాలను నమోదు చేసి ట్యాగ్ చేసిన మిల్లుకు తరలించాలన్నారు. తేమ శాతం వచ్చిన కూడా ధాన్యం కొనుగోలు చేయకపోయినా కొనుగోలు అయిన ధాన్యం వివరాలను ఒపీఎంఎస్ లో నమోదు చేయకపోయినా చర్యలు తప్పవన్నారు. అలాగే కొనుగోలు ప్రక్రియ కు సంబందించిన ప్రతీ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేస్తూ ఉండాలని ప్రతీ రోజు అన్ని కేంద్రాలలో రిజిస్టర్ లను పక్కాగా నిర్వహించాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అకాల వర్షాల నేపథ్యంలో తడవకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. తేమ శాతం వచ్చినా కొనుగోలు జరగకపోతే సంబంధిత కేంద్ర నిర్వాహకుల పై తప్పకుండ చర్యలు తీసుకుంటామన్నారు. గత సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగిందని ఈసారి కూడా ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండా ధాన్యం కొనుగోలు సాఫిగా జరగాలని కలెక్టర్ తెలిపారు.

# షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి

**ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**



**వెంకటాపురం, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో శుక్రవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు అధ్యక్షన షెడ్యూల్డ్ ప్రాంత చట్టాల అమలుకై మే 5న ములుగు జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ.. ఐదవ షెడ్యూల్డ్ భూభాగంలో ఆదివాసుల షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు,రక్షణపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులపై కుట్టిల కుతంత్రాలు చేస్తూ ఆదివాసుల జీవన విధానాన్ని సంస్కృతి సాంప్రదాయాలను విచ్చిన్నం చేస్తూ ఆదివాసుల చట్టాలు నిర్వీర్యం చేస్తూ ఆదివాసుల జీవన మరణ పోరాటంలోకి నెట్టివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతలలో 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములు మరికాల(జెడ్),అంకన్న గూడెం(జెడ్), వాడగూడెం(జడ్) వీరభద్రారం(జడ్), వెంకటాపురం (జడ్)లలో వలస గిరిజనేతరులు భూము లను ఆక్రమించి అక్రమ పట్టాలను పొందారని,సమగ్ర విచారణ జరిపి రద్దు చేయాలని ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు.ఆదివాసుల స్వయంపాలన సాధికారత సాధించేందుకు రూపొందించిన రాష్ట్ర షెడ్యూల్డ్ ప్రాంత పంచాయతీల విస్తీరణ చట్టం(పెసా)అమలుకు నోచుకో వడం లేదని అన్నారు.ఆదివాసి ప్రాంతాలలో పంచాయతీ రాజ్ సంస్థల మౌలిక స్వరూపం వాటి అధికారాలు సూచిం చవలసిందిగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ దిలీప్ సింగ్ భూరియా అధ్యక్షతన కమిటీని నియమించిం దని అన్నారు.షెడ్యూల్డ్ ప్రాంతలలో గ్రామసభలకు విస్తృత అధికారాలు సిఫార్సు చేస్తూ భూరియా కమీటి 1995లో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని తెలిపారు. పీసా నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని,షెడ్యూల్ ప్రాంత చట్టాలను ప్రతిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,సోడి గోపి, కేక్కెం తేజ,సూరిటి నవదిప్,మిడియం అర్జున్,బొగ్గుల రాంబాబు,బొగ్గుల రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్**





**వెంకటాపురం,ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంలో భూములకు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు.శు క్రవారం మండలంలోని పాత్రపురం రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావుతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి ఆర్ఓఆర్ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. చట్టంలో గల ముఖ్య విషయాలను క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి పరిష్కరించలేని సమస్యలను భూ భారతిలో సరి చేసే అవకాశం ఉందని తెలిపారు.రైతు పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి విస్తీర్ణములో హెచ్చుత గ్గులు ఉంటే తక్షణమే పరిష్కరించవచ్చని తెలిపారు.గతంలో సెటిల్మెంట్ పట్టాలు ఉన్న రైతులు ధరణిలో పట్టా మార్పు చెంది వస్తుందనే దానికి కూడా పరిష్కారం వెంటనే లభిస్తుందని అన్నారు.రైతులు సాగు చేసుకునే భూములలో గతంలో సెటిల్మెంట్ భూమి అని ఉండేవి.ఇప్పుడు గవర్నమెంట్ భూమి అని చూపిస్తుందనే వాటికి రెవెన్యూ శాఖ వారు పరిశీలించి పరిష్కరిస్తారని అన్నారు.రైతులు పట్టాల కోసం గతంలో ఉన్న ఆధారాలను జతపరుస్తూ స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.భూమి పొజిషన్లో ఒకరు ఉండి పట్టా మరొకరి పేరున వచ్చిన సందర్భాలు చాలా ఉన్నాయని,అలాంటి సమస్యలకు భూభారతలో వెంటనే పరిష్కారం దొరుకుతుందని అన్నారు.వారసత్వ భూములకు సంబంధించిన వాటిని వారసత్వంలో కుటుంబ సభ్యులు అందరూ ఒప్పుకున్న తర్వాతనే పరిష్కారం అవుతుందని అన్నారు.సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఒక సంవత్సరం గడువు ఇచ్చిందని,ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు.భూభారతి చట్టంలో సమస్యలన్నీ స్థానికంగానే పరిష్కారం అవుతాయని,ఒకవేళ అక్కడ భూమి కలిగిన ఆసామి తృప్తి చెందని యెడల పై అధికారులను ఆశ్రయించే అధికారం భూభారతి చట్టంలో ఉందని తెలిపారు.స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో న్యాయం జరగకపోతే ఆర్డీవో కార్యాలయం,అనంతరం జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించవచ్చని అన్నారు.గతంలో చాలాచోట్ల భూ రికార్డులలో ఒకచోట తప్పుడుగా పేరు నమోదు అయిన వారు అదే అలుసుగా తీసుకొని అక్రమ పట్టాలు చేయించుకొని పట్టాదారుగా కొనసాగుతున్నారని, భూభారత్ చట్టంలో అలాంటి పట్టాదారులను తొలగించ బడుతుందని అన్నారు. రైతులకు వెసులుబాటుగా సెకండ్ లెవెల్ అప్పీల్ సిస్టం ఉందని తెలిపారు. భూభారతి చట్టానికి అటవీ భూములకు ఎటు వంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. భూమి గల రైతుకు పట్టాతో పాటు భవిష్యత్తులో భూధార్ కార్డు ఇవ్వ బడుతుందని ఇందులో సర్వేనెంబర్, పట్టాదారు పేరు, విస్తీర్ణం, భూమి పొజిషన్, డిజిటల్ సర్వే రికార్డు పొందవలసి ఉంటుందని అన్నారు. రైతులు తొందరపడ కుండా సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం సమయం ఇవ్వడం జరిగిందని, ఎవరు బ్రోకర్లను ఆశ్రయించి మోసపోవద్దని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో రైతుల కోసం ప్రభుత్వం వీరికి సహాయంగా ఒక ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ప్రభుత్వం కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు.నిరుపేదలు కుటుంబ పోషణ కోసం సాగు చేసుకునే ప్రభుత్వ భూములు,అసైన్మెంట్ భూములను కొనుగోలు చేసినట్లయితే అలాంటి భూములను కొన్న వాళ్ల పేరుమీద పట్టా చేయడం కుదరదని తెలిపారు. గతంలో భూములకు సంబంధించి రిజిస్టర్లో మార్పులు చేర్పులు చేసేవారని అలాంటి మా దృష్టికి కూడా కొన్ని వచ్చాయని తెలిపారు.అలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే ప్రభుత్వ పరంగా శిక్షార్పులు అవుతారని అన్నారు. అనంతరం రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని సలహాలు,సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు.ఈ సందర్భంగా 15 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య,ఎంపీడీవో రాజేంద్రప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్,నాయకులు శ్రీరాముల రమేష్,వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ పర్యటన సందర్భంగా వెంకటాపురం సి.ఐ బండారి కుమార్,ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించి, ఆయన ఆశయాలను తుంగలో తొక్కిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది

- టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య - అంబేద్కర్ పట్ల మొసలి కన్నీరు కార్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ.
- మాజీ మంత్రివర్యులు విజయరామారావు - అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ.
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్





**వరంగల్ తూర్పు ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి :** భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ జిల్లా బిజెపి ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బన్న ప్రభాకర్ అధ్యక్షతన సుస్మిత గార్డెన్స్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సదస్సు (సెమినార్) లో ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ శ్రీ మల్కా కొమరయ్య, మాజీ మంత్రివర్యులు శ్రీ గుండె విజయ రామారావు, బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్ హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అంబేద్కర్ కలలు కన్న సమానత్వంతో కూడిన అభివృద్ధి దిశగా నరేంద్ర మోదీ అనునిత్యం పని చేస్తున్నారని, భారతదేశానికి రాజ్యాంగం అందించినవారు బాబా సాహెబ్ అంబేద్కర్. సమాజంలో సమన్యాయం ఉండాలి సమాన హక్కులు సర్వ సమాజానికి చెందాలి ఆలోచనతో రాజ్యాంగాన్ని రాయడం జరిగినది. ఇప్పుడు కూడా అగ్రవర్ణాల పెద్దరికంలో సమాజం మొలుగుతున్నది. ప్రతి వర్గానికి ప్రతి వ్యక్తికి సమాన హక్కులు వచ్చేవరకు పోరాడడమే అంబేద్కర్ ఆశయం అంబేద్కర్ అంటే జయంతికి వర్ధంతికి దండలు వేయడం కాదు ప్రతిరోజు అంబేద్కర్ ఆశయాల కోసం పోరాటం చేయాలి.., అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం పోరాడాలి అని పిలుపు ఇవ్వడం జరిగినదని అన్నారు. అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణి కి బిల్లులు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోంది. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము ను రాష్ట్రపతి చేసింది. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసింది. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించింది. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసింది. అంబేద్కర్ కలలు కన్న సమానత్వంతో కూడిన అభివృద్ధి దిశగా నరేంద్ర మోదీ అనునిత్యం పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఇన్చార్జి రామిండ్ల బాబురావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గద్దం మహేందర్, బిజెపి సీనియర్ నాయకులు జన్ను ఆరోగ్యం, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, టి అంబేద్కర్, వర్ధన్నపేట వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మరియు బిజెపి జిల్లా పదాధికారులు, మోర్చా పదాధికారులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ



**శాయంపేట ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :** ఈనెల 27న జరగబోయే రజదోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, మాజీ ఎంపీటీసీ గడిపే విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్ పిలుపునిచ్చారు. గండ్ర దంపతుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గాదె రాజేందర్ ఆధ్వర్యంలో రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎలుకతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతోత్సవ బహిరంగ సభకు ప్రజలు, యువతి యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ధైనంపల్లి కరుణ్ బాబు, రంగు మహేందర్, ధైనంపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**శాయంపేట ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :** మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వ్యవసాయ ఆధారిత రంగాల కూలీలకు ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం క్షేత్ర సీనియర్ కార్యకర్త పోరండ్ల భానుమతి ఆధ్వర్యంలో చల్ల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవికాలంలో దృష్ట మహాత్మా జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్నటువంటి కూలీల దాహాన్ని తీర్చడం కొరకు వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండటం కొరకై ప్రజ్వల్ నుండి మజ్జిగ ప్యాకెట్లను అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ రంగంలో పని ఒత్తిడికి గురికావడం వల్ల మానసికంగా, శారీరకంగా ఒత్తిడికి గురైనటువంటి సందర్భాలలో తప్పకుండా వేసవికాలంలో చల్లటి నీళ్లను కానీ పండ్ల రసాలు కానీ మజ్జిగ ప్యాకెట్లు కానీ నిమ్మరసం లాంటివి తిసుకోవాలని, శరీరంలో వడదెబ్బకు తగులకుండా తలపై చల్లని వస్త్రాన్ని పెట్టుకోవాలని సూచించారు. అదేవిధంగా ఉదయం పూటనే వచ్చి పనిని పూర్తి చేసుకోవాలని, ఎటైనా ప్రయాణాలకు గాని పనులపై వెళ్ళినప్పుడు తప్పకుండా గొడుగు లాంటిది వెంట తీసుకొని వెళ్లాలని సంస్థ తరఫున సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, వేణు, రాజేందర్, సందీప్, కిషన్ రావు, బక్కయ్య, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభను విజయవంతం చేయండి





**ఆత్మకూరు, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** రేపు ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహా సభను విజయవంతం చేయాలని ఆత్మకూరు మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి బొల్లోజు కుమార స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్‌లో బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు రాయరాకుల రవీందర్ అధ్యక్షత కార్యకర్తల సమమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి మాట్లాడుతూ.. రేపు జరుగబోయే రజితోత్సవ మహా సభకు ఆత్మకూరు మండలం లోని అన్ని గ్రామాల నుండీ స్వచ్ఛందంగా 2500 మంది హాజరు అవుతున్నారని, కాంగ్రెస్ పాలనపై విరక్తి చెంది.. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా సరిగా నెరవేర్చలేదని ప్రజలు అగ్రహం తో ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ సావురే రాజేశ్వర్ రావు, పెద్దాపూర్ పాక్స్ మాజీ ఛైర్మెన్ నాగనబోయిన సాంబయ్య, మాజీ ఉపసర్పంచ్ కక్కేర్ల సుధాకర్ గౌడ్, మండల యూత్ ప్రెసిడెంట్ బత్తిని వంశీ గౌడ్, గ్రామ బీసీ సెల్ అధ్యక్షుడు వనపర్తి శ్రీధర్, చల్లా వీరాభిమాని వేల్పుల గణేష్, నమిండ్ల రాజ్ కుమార్, కందికొండ నరేష్, ఎలుకటి బాలరాజు, వనపర్తి ప్రదీప్, కొత్త భిక్షపతి పాల్గొన్నారు.

# సాయి ప్రకాష్ తల్లిదండ్రులను పరామర్శించిన ఎమ్మెల్యే



**వెంకటాపురం,ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు చిడెం సాయి ప్రకాష్ ఇటీవల హనుమకొండలో దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. శుక్రవారం మండల పర్యటనకు వచ్చిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు మండల కేంద్రంలోని సాయి ప్రకాష్ ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆధర్య పడకుండా ఉండాలని మనోధర్యం కల్పించారు. హంతకులను కఠినంగా శిక్షించే విధంగా పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడాలని అన్నారు.సాయి ప్రకాష్ చిన్న వయసులోనే ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాడని,మనసున్న మనిషిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,బి-బ్లాక్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,అధికార ప్రతినిధి శ్రీరాముల రమేష్,పార్టీ నా నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెహల్గాం ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ ముస్లింల ప్రత్యేక ప్రార్థన



**రాయపర్తి, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ఆలంగిరి మజీద్ లో శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం పహల్గాం ఉగ్ర వాదుల దాడిలో చనిపోయిన భారతీయుల అందరి కోసం ముస్లింలు ప్రత్యేక ప్రార్థన చేసి వారి ఆత్మలకు శాంతి చేకూర్చాలని వారి అందరికీ స్వర్గాన్ని ప్రసాదించాలని ఆ అల్లాను వేడుకోవడం జరిగినది. అలాగే ఎవరైతే చనిపోయినారో వారి అందరిని ప్రభుత్వం ఆదుకోవాలి అని కోరడం కూడా జరిగినది. ఉగ్రదాడికి పాల్పడిన వారిని ప్రభుత్వం గుర్తించి వారిపై తగు కఠిన చర్య లు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ ఎండి నయీమ్, ఎండి రఫీ, ఎండి గౌస్ పాషా, ఎండి ఉస్మాన్, రియాజ్, రాయపర్తి మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలనకు కృషి చేయాలి

- గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహణ



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జనగామ బస్టాండ్ చౌరస్తా నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మలేరియాను అరికట్టాలంటే ప్రతి ఒక్కరికి అవగాహన కార్యక్రమాలు గ్రామ స్థాయిలో నిర్వహించాలని, డ్రై డే ప్రాముఖ్యతను వివరించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, నీటి గుంతల నిర్వహణ, నీటి కుళాయిలు, విసిరేసిన ఖాళీ డబ్బాల్లో నీరు నిల్వ లేకుండా, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ కంటేయినర్స్ తదితర వస్తువులు ఇష్టానుసారం విసిరేయకుండా, కూలర్స్ లో నీటి నిర్వహణ తదితర విషయాలపై గ్రామ స్థాయిల్లో, అవగాహన నిర్వహించినట్లయితే దోమ ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చని ప్రజలకు తెలియజేయాలన్నారు. దోమ తెరలు వాడే విధంగా కిటికీలకు జాలీలను, సాయంత్రం వేళల్లో తొందరగా కిటికీలు, తలుపులు మూయడం, చిన్న పిల్లలకు సాయంత్రం వేళల్లో పూర్తీ డ్రెస్ ధరించే విధంగా అవగాహన కల్పించడం తదితర విషయాలపై అవగాహన కల్పించాలని, దోమ కాటు నుండి కాపాడుకునే పద్ధతులతో పాటు, దోమ కాటు ద్వారా వచ్చిన వ్యాధులకు సకాలములో చికిత్సలు అందే విధంగా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా మలేరియా నివారణకు కృషి చేసిన సిబ్బంది టి.రవీందర్ ఎస్ యుఓ, ముస్తఫా ఫీల్డ్ వర్కర్, అలివేలు మంగ ఏఎన్ఎం, యాదలక్ష్మి ఆశ లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమములో డా.కె.మల్లిఖార్జున్ రావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ,డా. అశోక్ ప్రోగ్రాం ఆఫీసర్, డా. కమల్ హాసన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జాతీయస్థాయి రెఫరీగా ఎంపికైన నగేష్



**గరిడేపల్లి,ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గారకుంటతండా కు చెందిన గుగులోతు నగేష్ 2025-26 ఫెడరేషన్ కప్ రెఫరీగా ఎంపికైనట్లు భారతీయ టార్గెట్ బాల్ ఫౌండర్ సోను శర్మ ఉత్తర్వులు జారీ చేశారు.నగేష్ రెఫరీ గా ఎంపిక అవడం పట్ల తెలంగాణ రాష్ట్ర టార్గెట్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ రెడ్డి మరియు సెక్రెటరీ రేవంత్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ టోర్నమెంట్ 25 ఏప్రిల్ నుండి మే 2 వరకు విద్య ఇంటర్నేషనల్ స్కూల్ ఆగ్రా(%బ.జూ%) లో జరుగుతుంది. నగేష్ జాతీయ స్థాయికి రెఫరీగా ఎంపిక అవ్వడం పట్ల గ్రామ మాజీ సర్పంచ్ బాబు నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్,సందీప్,బిక్షం, సైదా,బాబా నాయక్,కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ఉగ్ర దాడిని ఖండిస్తూ పోచంపల్లిలో ముస్లింల నిరసన

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)** కాశ్మీర్ లోని పెహల్గాం పర్యాటకులపై ఉగ్ర వాదదాడికి నిరసనగా శుక్రవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని మదీనా మస్జిద్ లో జుమా ప్రార్థనలు నిర్వహించి తదనంతరం ఉగ్రవాద దాడికి నిరసనగా ముస్లింలు నల్ల



బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉగ్రవాదం నశించాలి అని ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇమామ్ సాబ్ అస్గర్ అలీ మాట్లాడుతూ అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఉగ్రవాదాన్ని భారతదేశం నుండి తరిమివేయాలని అన్నారు. ఇస్లాం అనేది కేవలం శాంతిని మాత్రమే బోధిస్తుందని, ఇస్లాంలో ఉగ్రవాదానికి తావులేదని అన్నారు. ప్రేమ సౌభ్రతత్వం కలిగి ఉండాలని చెప్పేది ఇస్లాం అని అన్నారు. ఖురాన్ మొత్తంలో ఎక్కడ కూడా ఎదుటివారికి అన్యాయంగా అక్రమంగా బలిగొనడం, ప్రాణ, ఆస్తి నష్టం చేయమని ఎప్పటికీ కూడా ఇస్లాంలో ఖురాన్ లో బోధించదు అని చెప్పారు. ఇతరులకు సాయపడాలి, పేదలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీ షరీఫ్, సయ్యద్ సాదక్, మొహ్మద్ అజ్హర్, అబ్దుల్ రహీమ్, మొహమ్మద్ ఖయ్యూమ్, సయ్యద్ వహీద్, సయ్యద్ ఖాజా, సయ్యద్ అబ్బాస్, సయ్యద్ ఫరాద్, సయ్యద్ ఆమ్జాద్, మొహమ్మద్ సమీర్, సయ్యద్ అన్వర్, అబ్దుల్ రెహన్, అబ్దుల్ ఫారన్, మొహమ్మద్ హాజీ తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు ఎక్కడ..?

### ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్ పాలన

తుంగతుర్తి, ఏప్రిల్ 25,(ప్రజా జ్యోతి)



తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని పలు వార్డులో వీధి దీపాలు వెలుగక నెల రోజులు8 దాటీనా, గ్రామపంచాయతీ అధికారులకు పలుమార్లు వీధి దీపాలు వేయించండి అని విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న పాపాన పోవట్లేదు మండల సంబంధిత అధికారులు.నేటికిని విధి దీపాలు లేక చీకటి పడితే ఆయా వార్డులు అంధకారంగా తయారయ్యాయి. ప్రస్తుత సీజన్ సాయంకాలం కాగానే ఒకవైపు ఉరుములు మెరుపులు మరోవైపు చిరు జల్లులు పడుతుండడం వల్ల చల్లదనానికి పాములు, తేళ్లు బయటికి వస్తున్నాయి. వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. మండల వ్యాప్తంగా ఏదో ఒక గ్రామంలో నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్న స్పెషల్ ఆఫీసర్లు పట్టించుకోవడంలేదని ప్రజలు మండిపడుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వీధిలైట్లు రాత్రి సమయాల్లో వెలిగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రైల్వే కూలి యాప్ తొలగించాలంటూ స్టేషన్ సూపరింటిండెంట్ కు రైల్వే పోర్టర్ల వినతి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 25,( ప్రజాజ్యోతి ):** రైల్వే శాఖలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ రైల్వే కూలీ యాప్ ను



తొలగించి రైల్వే పోర్టర్లకు వృత్తి రక్షణ కల్పించాలని కోరుతూ జాతీయ పోర్టర్ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సూపరింటిండెంట్ తారకేశ్వర్ కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మంగ్య నాయక్, అశోక్ లు మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం రైల్వే శాఖ ఎంపిక చేసి ఆయా రైల్వేస్టేషన్లో పోర్టల్ని నియమించారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా రైల్వే శాఖని నమ్ముకుని పని చేస్తున్న పోర్టర్లను రెగ్యులర్ చేసి ఆ శాఖలో ఉద్యోగాలుకేటాయించాలని కోరారు. ప్రైవేట్ యాప్ కారణంగా పోర్టర్లకు కనీస ఉపాధి కోల్పోయే పరిస్థితి దాపరించిందన్నారు. వృద్ధులు దివ్యాంగులకు బ్యాటరీ రిక్షాలు అందించా లని కోరారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో రవీందర్, సైదా నాయక్,రమేష్ తదితరులు ఉన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం చక్కని అవకాశం

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**మునగాల ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి ):** భూ భారతి చట్టం పట్ల రైతులందరూ అవగాహన కలిగి





ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన భూ భారతి చట్టం పై మునగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ధరణిలో అనుభవదారు ఆప్షన్ లేదని, భూ భారతిలో అనుభవదారుకు హక్కు కలిగించే అవకాశం ఉందని అన్నారు. భూ భారతి చట్టం రైతుల భూ సమస్యల పరిష్కారానికి చక్కటి అవకాశం ఉన్న దృష్ట్యా రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా అన్ని మండలాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు.

జూన్ 2 నుండి ఈ చట్టం పూర్తిగా అమల్లోకి వస్తుందని, అందువల్ల రైతులు వారికున్న భూ సమస్యలపై దరఖాస్తులను ఎమ్మార్వోకుఫిర్యాదు చేసుకోవచ్చన్నారు. ఇందుకుగాను ఏలాంటి ఫీజు



చెల్లించాల్సిన అవసరం లేదని, గతంలో గే ట్ల పంచాయతీ జరిగేవని, భూముల అన్యాక్రాంతం కావడంతో రైతులు సర్వే కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ తాము ఏమి చేయలేకపోయేవారిని అన్నారు. రైతుల భూములను సర్వే చేయించి హద్దులు నిర్ణయించి మ్యాప్ తో సహా రిజిస్ట్రేషన్ సమయంలో ఇవ్వడం జరుగుతుందని, దీనిద్వారా ఎవరు భూములను కబ్జా చేసేందుకు అవకాశం ఉండదు అన్నారు.భూముల వివరాలన్నింటిని ఆన్లైన్లో చూసుకోవచ్చని, గతంలో ఏదైనా భూ సమస్యలు వస్తే పరిష్కారం కోసం ఆర్డీఓ, తహసిల్దార్ ల చేతుల్లో ఉండేది కాదని, సివిల్ కోర్టుకు వెళ్ళమని చెప్పే వాళ్ళమని,అప్పిళ్లకు అవకాశం కూడా లేదని, కానీ భూ భారతి చట్టం ద్వారా దాదాపు 90% సమస్యలు తహసిల్దార్ వద్ద పరిష్కారం అవుతాయని,లేదంటే ఆర్డీవోకు, అదనపు కలెక్టర్ కుఅప్పిలు చేసుకోవచ్చని తెలిపారు. .ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో సూర్యనారాయణ, ఏడిఏ ఎల్లయ్య, మునగాల మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మండల స్పెషల్ అధికారి శిరీష,మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, పిఏసిఎస్ చైర్మన్లు, మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ ,జానకి రెడ్డి, వేనపల్లి వీరబాబు, గన్న నరసింహారావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బచ్చు అశోక్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగరు రమేష్, సుంక అజయ్ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు భద్రం రాజు కృష్ణ ప్రసాద్, సిపిఐ నాయకులు బుర్రి శ్రీరాములు, ములకలపల్లి రాములు, మరియు మాతంగి బసవయ్య, యుగంధర్ రెడ్డి ,కొండా రామాంజి, గుండు నాగేశ్వరరావు, మెడిసిన్ మెట్ల రామచంద్రయ్య, మండల శ్రీను( గాలి మిషన్) జిల్లెపల్లి వెంకటేశ్వర్లు, సీతయ్య, అక్కినపల్లి రవి, సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ, గంధం సైదులు మరియు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ లో 28న నిరసన దీక్ష

### అన్యాక్రాంతమైన భూమిని తిరిగి ప్రభుత్వ ఆసుపత్రికి అప్పగించాలి

### అన్ని ఆధారాలు ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆవేదన

### కలెక్టరేట్ కార్యాలయంలో మండుటెండలో దీక్ష చేయనున్న సామాజిక కార్యకర్త పొడుగు హుస్సేన్

**కోదాడ టౌన్, ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి):** ఈనెల 28న జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి



సాయంత్రం 5 గంటల వరకు మండుటెండలో నిరసన దీక్ష చేయనున్నట్లు సామాజిక కార్యకర్త పొడుగు హుస్సేన్ తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని కొల్లు వెంకటేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామాజిక కార్యకర్త కుదరవెల్లి బసవయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి స్థలం అన్యాక్రాంతం అయిందని తాను గత ఎన్నో ఏళ్లుగా పూర్తి ఆధారాలతో పోరాటం చేస్తున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏ ఒక్కరూ పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎవరిని ఇబ్బంది పెట్టాలనే ఆలోచన కానీ వ్యక్తిగతంగా ఎవరిపైన ఎలాంటి స్వార్థం లేదని అన్నారు. అన్ని ఆధారాలు ఉండి కూడా పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ ఆసుపత్రి స్థలం కబ్జాకు గురి కావడం దానిని కాపాడాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా ఉండటం క్షమించరాని నేరం అన్నారు. 100 పడుకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయితే అన్యాక్రాంతం అయిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడం కష్టతరం అవుతుందని తన పోరాటం చివరి అంకానికి వచ్చిందని ఇక చేసేదేమీ లేక విసుగు చెంది దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కలగజేసుకొని అన్యాక్రాంతమైన ప్రభుత్వ ఆసుపత్రి భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు తన పోరాటం ఆగదని తెలిపారు.

## పహేల్గాం అమరులకు నివాళులు..

### హాలియాలో ముస్లింల ఆధ్వర్యంలో ర్యాలీ

**హాలియా,ఏప్రిల్25(ప్రజా జ్యోతి)** పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద దాడుల్లో పహెల్గం ఘటన లో అమరులైన భారతదేశ పౌరులకు ముస్లింలు నివాళులర్పించారు. శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం మస్జీద్-యే - మునవ్వరా కమిటీ ఆధ్వర్యంలో యువకులు నల్ల బ్యాడ్జీలు ధరించి త్రివర్ణ పతాకాలు చేత భూనీ భారత్ జిందాబాద్,టెర్రరిజం నశించాలి హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని నినాదాలు చేస్తూ మసీదు నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ




నిర్వహించారుఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ శాంతి యుత భారతదేశంలో ఉగ్రవాదానికి తావు లేదని,ఉగ్రవాద ముసుగులో భారత పౌరులను పొట్టన పెట్టుకున్న ప్రేరేపిత పాకిస్తాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం హాలియా ప్రధాన కూడలిలో ఎండను సైతం లెక్కచేయకుండా మానవహారం నిర్వహించి మృతులకు సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రార్థనలు చేశారు.కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు షేక్ అన్వరుద్దీన్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మొహినుద్దీన్,షేక్ అంజాద్ ఖాన్, మహమ్మద్ హమీద్,షేక్ అజీమ్, మహమ్మద్ జాహేద్,రషీద్, మహమ్మద్ అబ్రార్,షేక్ మహిమూద్,షేక్ ఆసీఫ్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల ఎదురు చూపు... ఫలించిన వేళ...!

### లక్ష్మీపురం లో నిరుపేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ

### నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయం

### తమ ప్రభుత్వం ఏర్పాడ్డాక రాష్ట్రం లో మొట్టమొదటిసారి గా పట్టాల పంపిణీ : మ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 25,( ప్రజాజ్యోతి ):** పేదలకు పంపిణీ చేసేందుకు భూములు కొనుగోలు చేసిన గత ప్రభుత్వం....



పంపిణీ చేయడంలో మాత్రం మీన మేషాలు లెక్కించటంతో... పదేళ్లుగా పట్టాల కోసం ఎదురుచూసిన పేదలకు... స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) చొరవతో ఎట్టకేలకు శుక్రవారం లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలోని మొట్టమొదటిసారి పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ చేసే ఈ కార్యక్రమం మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం లో శుక్రవారం చోటుచేసుకుంది. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ గ్రామంలోని ఇండ్లు లేని 80 మంది నిరుపేదలకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నెరవేరుస్తున్నదన్నారు. ముఖ్యంగా 6 గ్యారెంటీ లను అమలు చేసి ప్రజా ప్రభుత్వమని నిరూపించుకుంటున్నదని అన్నారు. ప్రత్యేకించి లక్ష్మీపురంలో నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇచ్చేందుకుగాను 2022 లో గ్రామంలోని 437 సర్వే నంబర్లో 4 ఎకరాల 37 కుంటల భూమిని భూమి కొనుగోలు పథకం కింద కొనుగోలు చేసినప్పటికీ గత ప్రభుత్వం అప్పటి నుండి పట్టాల పంపిణీ పెండింగ్ లో పెట్టడం జరిగిందన్నారు. తాను ఎం ఎల్ ఏ అయిన తర్వాత గుట్టలతో నిండి ఉన్న ఈ స్థలాన్ని చదును చేయించి, లే అవుట్ ఏర్పాటు




చేసి పట్టాలివ్వ డం జరిగిందన్నారు. ఇందుకు కృషి చేసిన స్థానిక రెవెన్యూ అధికారులు సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసిల్దార్ కే. హరిబాబు ల పాత్ర మరువలేని దన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఎక్కడా లేనివిధంగా 80 మంది నిరుపేదలకు ఇంటి పట్టాలివ్వడం సంతోషంగా ఉందన్నారు. పట్టాలు ఇచ్చిన ఈ ఇంటి స్థలాలలోనే ఇందిరమ్మ ఇండ్లను సైతం నిర్మించి. ఇస్తామని, ఇందిరమ్మ కాలనీగా ఏర్పాటు చేస్తామనిచెప్పారు. దీనిని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని పట్టాలు పొందిన వారందరికీ ఇండ్లు కట్టిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసిల్దార్ హరిబాబు, తాజా మాజీ సర్పంచ్ పాతకోటి మంగమ్మ సైదులు,మాజీ ఎంపీటీసీ ఆవుల రజిత దేవేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శాంతా శ్రీనివాస్, గంధం బాల సైదులు,మాతంగి రవి,నరసింహాచారి, మట్టపల్లి సైదులు, గంధం వెంకన్న, మత్స్యకారుల సంఘం చైర్మన్ పాత కోటి వెంకటయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు కుర్ర వినోద్,గంధం సతీష్, పాతకోటి సుధాకర్,యరడ్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులు హేయమైన చర్య

### ఉగ్రమూకలను కఠినంగా శిక్షించాలి: డిజెఎఫ్ మండల కమిటీ డిమాండ్

**తుంగతుర్తి, ఏప్రిల్ 25,(ప్రజా జ్యోతి):** కాశ్మీర్ లోని అనంత నాగ్ జిల్లా పహిల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 28 మంది తమ ప్రాణాలను కోల్పోవడం అత్యంత హేయమైన చర్యగా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీ జే ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కొండగడుపుల ఎల్లయ్య





అభివర్ణించారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ...ఆహ్లాదకరమైన వాతావరణంలో రమణీయమైన పచ్చికబయళ్ళ అందాలను ఆస్వాదిస్తూ కుటుంబ సభ్యులతోటి ఆనంద కరంగా గడుపుచున్న సమయంలో ఉగ్రవాద మూకలు దాడి చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.మీది ఏ మతం అంటూ అడిగి మరీ వారు జరిపిన కాల్పుల తూటాలకు అమాంతంగా అరుపులు, కేకలతోటి కళ్ళముందే కుటుంబ సభ్యులును కోల్పోవడం బాధాకరమన్నారు.ఈ సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ భారతావని అండగా ఉండాలని, కోరుతూ భారత ప్రభుత్వం నిందుతులను కఠినంగా శిక్షించి ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడం కొరకు కఠినమైన చర్యలు తీసుకోవాలని డీజేఎఫ్ తుంగతుర్తి మండల కమిటీ తరఫున డిమాండ్ చేసారు. బాధిత కుటుంబాలకు డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తరుపున మృతుల కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేయుచున్నామని అన్నారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి : ఎంఏ ఇక్బాల్

### ఉగ్రవాది దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న సిపిఎం నాయకులు

**ఆలేరు, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** జమ్మూ కాశ్మీర్ పహల్గాం ప్రాంతంలో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఆలేరు బస్టాండ్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉగ్రవాద దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ పహల్గాం దాడి మానవత్వంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఉగ్రవాదానికి మతమూ, జాతీ ఉండవని, ప్రపంచంలో ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ముప్పుగా మారుతుందని అన్నారు. దేశంలోని శాంతి భద్రతలను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడమే ఈ దాడికి కారణమని ఆయన విమర్శించారు. దాడిలో 23 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని, దాడి జరిగిన తర్వాత కేంద్రం అత్యవసర సమావేశాలు నిర్వహించడం విడ్డూరమని పేర్కొన్నారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించడంతోపాటు, దాడిలో



ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కుటుంబాలకు కేంద్రం తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. దేశంలోని మతాల మధ్య, జాతుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు దేశంలోనే కొన్ని శక్తులు, దేశం బయట నుంచి కుట్రలు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశభక్తులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యతకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పాడి రైతుల జిల్లా నాయకులు మంగ నరసింహులు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మురిగాడి చంద్రశేఖర్, సిపిఎం మండల నాయకులు సూదగాని సత్యరాజయ్య, ఘనగాని మల్లేశం, పిక్క గణేష్, చెక్క పరశు రాములు, కాసుల నరేష్, మోరిగాడి లక్ష్మణ్, అబ్దుల్ మతిన్, మొరిగాడి అశోక్, బర్ల సిద్ధులు, ఎండి అమీర్, ఘనగాని రాజు, చౌడబోయిన యాదగిరి, మాదాని నవీన్, ఎండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడి అమానుషం

### కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ జిల్లా అధ్యక్షుడు కాసర్ల గణేష్

**తుంగతుర్తి, ఏప్రిల్ 25,(ప్రజా జ్యోతి):**



జమ్ము కాశ్మీర్లోని పహేల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య అని కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కాసర్ల గణేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... మానవత్వాన్ని మరిచి క్రూరంగా హత్యకు పాల్పడిన ఘటన యావత్ దేశాన్ని కలిచివేసింది అన్నారు. ఈ దాడిని కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఉగ్ర దాడిలో మృతి చెందిన 28 మంది కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎఎంసీ డైరెక్టర్ పెంట ఇంద్రు




**ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.కంటం గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యల గురించి అఎంసీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు ఎమ్మెల్సీ మహేష్ కు సమస్యలను వివరించడం జరిగింది. కంటం గ్రామం నుండి మెయిన్ రోడ్ వరకు ఆర్. ఎన్. బి రోడ్ వెడల్పు పెంచావాల్సిందిగా. రోడ్ ఇరుకుగా ఉండటం వలన రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది, రోడ్ విస్తరణకు నీదులు.ఎమ్మెల్సీ కోట నుండి 30లక్షల నిధులు విలేజ్ లో సీసీ రోడ్ లకు. మరయు కంటం గ్రామంలో ఎక్కువ పెద కుటుంబాలు ఉండటం వలన మొదటి విడతగా ఎక్కువ ఇందిరామ్మ ఇండ్లను సంక్షన్ చేయవలసిందిగా కోరటం జరిగింది.ఇందుకు గాను మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి ప్రతి సమస్యను తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇందులో అఎంసీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**జక్రాన్ పల్లి ప్రజాజ్యోతి న్యూస్** జక్రాన్ పల్లి మండల%శీ% కేశ్ పల్లి లో గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించి ఆటలో గెలుపొందిన మామిడిపల్లి గ్రామ యువకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆటలు మాన్ అఫ్ ది మ్యాచ్ కిరణ్ కి జిల్లా యువ నాయకులు నరేష్ ఉమ్మజి అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సొప్పరీ వినోద్ జక్రాన్ పల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మున్నూరు ప్రణయ్ కేశ్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వంశీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు

## తాళ్లరాంపూర్ వీడీసీలను రద్దు చేయాలని బీసీల జేఏసీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో పాల్గొన్న తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ రాష్ట్ర అధ్యక్షులు అబ్బ గోని అశోక్ గౌడ్




**ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి న్యూస్ ఆర్మూర్ పట్టణం,** గత కొన్ని రోజుల క్రితం తాళ్ళ రాంపూర్ గ్రామంలో గీత కార్మికులను బహిష్కరించడం జరిగిందని ఇంతవరకు వారి పైన ఏ విధమైన చర్య తీసుకోక పోవడం పట్ల శుక్రవారం రోజున ఆరుగురు పట్టణ కేంద్రంలో ఆర్డిఓ కార్యాలయం వద్ద అనేక ప్రజా సంఘాల నాయకుల బీసీ సంఘాల నాయకుల కమ్యూనిస్టు సంఘాల నాయకుల దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో గీతా కార్మికుల పరిష్కారం కోసం ధర్నాను చేపట్టడం జరిగిందని తెలియజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు అబ్బగోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. తాళారాంపూర్ గ్రామంలో జరిగిన ఘటన తెలంగాణ రాష్ట్ర బీసీ కులాలలో ఇది ఒక మార్పు రావాలని ఈరోజు వారిని ఉద్దేశించి మాట్లాడడం జరిగిందని ఆయన తెలిపారు గతంలో గంగపుత్ర ,ముదిరాజ్, యాదవ, రజక, మున్నూరు కాపు తదితర కులాలను బహిష్కరించిన గ్రామాలకు వెళ్లి వీడీసీలను రద్దు చేయాలని అనేక ధర్నాలో పాల్గొన్నమని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఇంతవరకు గీత కార్మికులకు న్యాయం చేయకపోవడం వల్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నామని , వెంటనే కుల బహిష్కరణను ఎత్తివేయాలని, వీడీసీలపైన పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని అబ్బగొని అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. అదేవిధంగా గౌడ మహిళలను సాధారణంగా గుడిలోకి భాజా భజంత్రీలతో ని మేళా తాలతోని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఆర్మూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మోత్కూర్ లింగాగౌడ్, బాల్కొండ ఎంపీపీ లింగాగౌడ్, రాంపూర్ రామా గౌడ్ ,కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు వెంకట రాములు, కుయ్యాడి నరసింహులు గౌడ్ , శ్రీరామ్ గౌడ్ ,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూరినిడ దశరథ్, తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బెజ్జారం అంబదాస్, తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం ఉమ్మడి నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు ఎల్లోల సురేష్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పడగెల బాలరాజ్, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు,రాష్ట్ర గౌడ సంఘం నాయకులు, రాష్ట్ర గంగపుత్ర సంఘం నాయకులు, రాష్ట్ర రజక సంఘం నాయకులు, మహిళా సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 24** కామారెడ్డి మండలంలోని సరంపల్లికి చెందిన ఆకుల చినబాపు రాజు (42) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు అతని భార్య ఆకుల శకుంతల గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు దేవున్ పల్లి ఎస్ఐ రాజు తెలిపారు. శుక్రవారం ఎస్ఐ మాట్లాడుతూ తన భర్త చావుపై పలువురు వ్యక్తులపై అనుమానం ఉందని ఇచ్చిన ఫిర్యాదుపై ఆ దిశగా కేసు దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## గొల్లపల్లి గ్రామంలో గాలి కుంటివ్యాధి నివారణ టీకాలు




**రామారెడ్డి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** మండలంలోని గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం పాడిపశువులన్నింటికీ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంలో డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి అత్యంత ప్రమాదకరమైనదని పాడి రైతులందరూ ఈ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ వ్యాధికి నివారణ టీకా నే మార్గమని సూచించారు. ప్రభుత్వం ఖరీదైన ఈ టీకాను ఉచితంగా అందిస్తుందని పాడి రైతులందరూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పాడిపశువులన్నింటికీ టీకాలు ఇప్పించుకొని తద్వారా ఈ వ్యాధి రాకుండా కాపాడుకోవాలని సూచించారు. మండల పశు వైద్య అధికారి డా. రామచందర్ మాట్లాడుతూ శిబిరంలో మొత్తం 148 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని,35 మంది పాడి రైతులు లబ్ధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎల్ఓ శ్రీనివాసరావు, జేవివో నారాయణ, పశు వైద్య సహాయకుడు రమేష్, దశరథ్ ఆంజనేయులు బాలమణి మరియు గ్రామానికి చెందిన పాడి రైతులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటాం



**కామారెడ్డి ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి ప్రతినిధి** కామారెడ్డి జిల్లా ప్రహరీ గోడ నిర్మించుడు ఆపకపోతే పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకుంటానని చిదుగు హేమలత ఆవేదన కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 2 వ వార్డు రామేశ్వర పల్లి గ్రామ శివారులో సర్వే 85 లో నిర్మల సొసైటీ ఆఫ్ ఫ్రాన్సిస్కాన్ క్లారిస్ట్ సిస్టర్స్ జీవధాన్ కాన్వెంట్ వారు మా భూమిలో ఒక ఎకరం 28 గుంటల భూమినీ కబ్జా చేస్తున్నారని చిదుగు హేమలత పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకుంటానని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా చిదుగు హేమలత మీడియాతో మాట్లాడుతూ సర్వేనెంబర్ 85 లో నిర్మల సొసైటీ ఫ్రాన్స్ సిస్టర్స్ జీవధాన్ కాన్వెంట్ వారు మా భూమిలో ఒక ఎకరం 28 గంటల భూమిని కబ్జా చేసి ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని వారు ప్రహరీ గోడ నిర్మించినప్పుడల్లా మేము అడ్డుకోవడం జరుగుతుందని, గత 35 రోజులుగా ప్రహరి గోడ నిర్మిస్తుంటే అడ్డుకోవడం జరుగుతుందని తెలిపారు ఇప్పటికే ఆరు సార్లు అడ్డుకోవడం జరిగిందని మున్సిపల్ నుండి రెండుసార్లు జీవదన్ కాన్వెంట్ వారికి నోటీసులు పంపడం జరిగిందని అయినా కూడా వారు ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మాభూమిలో నిర్మల సొసైటీ జీవదన్ వారు నిర్మిస్తున్నటువంటి ప్రహరీ గోడ వెంటనే నిలిపివేయాలని లేకపోతే ఇక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్ ఆర్డిఓ జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకొని నాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాను అన్నారు ఒకవేళ పని ఆపకపోతే తాను ఆత్మహత్య చేసుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని అన్నారు

## కమిషనర్ గారు నీటి సమస్యను తీర్చండి

### – కామారెడ్డి పురపాలక కార్యాలయం కేటాయించిన రెండు పడకల గదుల ఇండ్ల సముదాయ ప్రజలు



**కామారెడ్డి ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి ప్రతినిధి** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీ ప్రాంతంలో రెండు పడకల గదులు ఇళ్ల సముదాయానికి నీటి సమస్య తీర్చాలని స్థానికులు గురువారం బల్దియా ఎదుట ధర్నా నిర్వహించారువారి ఇబ్బందులు చెప్పుకోవడానికి మున్సిపల్ కార్యాలయానికి వచ్చామని తీవ్ర నేటి ఇబ్బందితో బాధపడుతున్నాను కులాయి కలెక్షన్ లు ఇచ్చేంతవరకు ట్యాంకర్ ద్వారా నీటిని అందించాలని డిమాండ్ చేస్తున్నామని అనంతరం ప్రిన్సిపాల్ శాఖ కమిషనర్ రాజేందర్ రెడ్డిని కలిసి సమస్యను వినతిపత్రం రూపంలో అందజేయడం జరిగింది క్షేత్రస్థాయి సిబ్బంది సమస్య పరిష్కరించాలని కోరారు కమిషనర్ స్పందిస్తూ పరిష్కారానికి హామీ ఇచ్చారు త్వరగా పరిష్కరిస్తామని వెల్లడించారు

## దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి




**కామారెడ్డి ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి ప్రతినిధి** కామారెడ్డి జిల్లా పరిధిలోని దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆరోగ్య సిబ్బంది శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించి వైద్య ఆరోగ్య శాఖ మలేరియా వ్యాధి తగలకుండా తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ జోహార్ వైద్య ఆరోగ్యశాఖ హెచ్ఈఓ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ దోమల వల్ల డెంగు మలేరియా లాంటి వ్యాధి ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వ ఉంచకుండా చూసుకోవాలి అప్పుడే దోమల నివారణ జరుగుతుందని ఈ కార్యక్రమంలో తెలిపారు కార్యక్రమంలో త్రివిక్రమ చారి ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## బాస్ దూకుడు ఖాకిలలో కలవరం



**కామారెడ్డి ఏప్రిల్ 25 పట్టణ ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా పదవి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఎస్పీ రవిచంద్ర తనదైన శైలిలో దూకుడుగా వివరిస్తున్నారు నిత్యం ఎక్కడో ఒకచోట ఆకర్షించే తనిఖీలు చేస్తూ వీధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న హోంగార్డ్ నుండి ఎస్సై ల వరకు సస్పెన్షన్లు చేస్తూ వీధిలో అలసత్యం వహిస్తున్న వారి గుండెలను హడలెక్కిస్తున్నారు ఇప్పటివరకు జుంకాలు తాడ్వాయి రామారెడ్డి ఎస్సై యాదవ్ పాటు కానిస్టేబుల్ హోంగార్డులను సస్పెండ్ చేసిన తన మార్కును చాటుకున్నారు విధులను నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని సూటిగాని మెసేజ్ ఇచ్చారు పోలీస్ స్టేషన్కు వివిధ కారణాలతో వచ్చే ఫిర్యాదులు పట్ల నిర్లక్ష్యం వహించిన ఫిర్యాదును స్వీకరించడంతో పాటు నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు చెప్పినటువంటి పోలీసుల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్నరు విధి నిర్వహణలో ఎంతటి వారైనా సహించేది లేదంటూ ముందుకు దూసుకుపోతున్న ఎస్పీ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఆయన చేపడుతున్న చర్యలు సర్వతుల ప్రశంసలు అందుకుంటున్నాయి విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు పోలీస్ స్టేషన్లో జరుగుతున్న తప్పిదాలు అవినీతి అక్రమ విజయాలలో మాత్రం ఎస్పీ రాజేష్ చంద్ర పోలీస్ అధికారులను కూడా ఉపయోగించడం లేదని ఆయన బాధ్యతలు స్వీకరించిన 15 రోజుల్లో ముగ్గురు ఎస్ఐలతో పాటు ఇద్దరు సిబ్బందిపై వేటు వేశారు జూకల్ ఎస్సై ను సస్పెండ్ చేసిన రెండు రోజులకే తాడువై ఎస్సై వెంకటేశ్వర్లు గురువారం రామారెడ్డి ఎస్సై నరేష్ సస్పెండ్ చేశారు పదవ తరగతి పరీక్షల ప్రశ్నలు పత్రాలు బయటకు లీవ్ బాగా వాటిని ఎస్పీ సమర్థవంతంగా కట్టడి చేశాడు దారి తప్పిన పోలీసులను సక్రమ మార్గంలో నడిపేందుకు దేనికి వెనుక లేదు అలాగే సమర్థవంతంగా నిధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ప్రోత్సహిస్తూ వారికి రివార్డ్ అందజేస్తున్నారు

## బెదిరింపులుకు సనాతన ధర్మ వైదిక ధర్మం భయపడదు




**కామారెడ్డి ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి ప్రతినిధి** కామారెడ్డి జిల్లా ధర్మాచార్య దర్శన యాత్ర నిర్వహిస్తున్న హిందూ విరాట్ పరివర్ మరియు బ్రాహ్మణ విరాట్ పరివార్ వ్యవస్థాపకులు డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ కి రామరాజ్యం నాయకుడు బెదిరింపులు సనాతన ధర్మ వైదిక భయపడద ధర్మం వర్ధిల్లాలని ధర్మాచార్య దర్శన యాత్ర చేపట్టిన బ్రాహ్మణ విరాట్ పరివార్ హిందూ విరాట్ పరివార్ వ్యవస్థాపకులు డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ కి గతంలో శ్రీ చిలుకూరు రంగరాజన్ గారిపధర్మాచార్య దర్శన యాత్ర నిర్వహిస్తున్న హిందూ విరాట్ పరివర్ మరియు బ్రాహ్మణ విరాట్ పరివార్ వ్యవస్థాపకులు డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ కి రామరాజ్యం బెదిరింపులు:- సనాతన వైదిక ధర్మం వర్ధిల్లాలని ధర్మాచార్య దర్శన యాత్ర చేపట్టిన బ్రాహ్మణ విరాట్ పరివార్ హిందూ విరాట్ పరివార్ వ్యవస్థాపకులు డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ కి గతంలో శ్రీ చిలుకూరు రంగరాజన్ గారిపై రామరాజ్యం దాడి విషయంలో ఖండించినందుకుగాను సాయినాథ్ అనే పేరుతో ఒక వ్యక్తి బెదిరింపులకు పాల్పడ్డాడు ఆరు నెలల తర్వాత కూడా మేము వదిలే ప్రసక్తి లేదు అంటూ శ్రీకృష్ణుని అవతారముగా ఉన్నటువంటి వీరరాఘవ రెడ్డికి మీరు సహకరించాలి లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని సందేశం ఇచ్చాడురామరాజ్యం దాడి విషయంలో ఖండించినందుకుగాను సాయినాథ్ అనే పేరుతో ఒక వ్యక్తి బెదిరింపులకు పాల్పడ్డాడు ఆరు నెలల తర్వాత కూడా మేము వదిలే ప్రసక్తి లేదు అంటూ శ్రీకృష్ణుని అవతారముగా ఉన్నటువంటి వీరరాఘవ రెడ్డికి మీరు సహకరించాలి లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని అన్నారు

## రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలి

### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 25.** శుక్రవారం గాంధారి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ పరిశీలించారు. అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటది వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలు, కొనుగోళ్లు జరిగిన వాటి వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, తహసీల్దార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళని కాపాడిన ఎక్సైజ్ కానిస్టేబుల్‌కి సత్కారం



**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 24** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ దేవ్ కుమార్ ను గురువారం కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరెంటిండెంట్ బి. హనుమంతరావు శాలువాతో సత్కారించి అభినందించారు. దేవ్ కుమార్ సోమవారం రాత్రి రైల్వే ట్రాక్ వద్ద ఆత్మహత్య చేసుకోబొతున్న ఒక మహిళను గమనించి 100కి డయల్ చేయడమే కాకుండా వాళ్ళు వచ్చేవరకు సమయస్ఫూర్తితో వ్యహరించదంతో అధికారులు సత్కారించారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**రాజంపేట, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రాజంపేటలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ, మలేరియా నివారణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం. దోమ కాటుకు గురికాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. దోమతెరలు తప్పనిసరిగా వాడాలి. ఇంటి పరిసరాల్లో నిలువ నీరు ఉండకుండా జాగ్రత్త వహించాలి. దోమలు పెరిగే అవకాశాలు ఉండకుండా తొట్టెలు, నీటి ట్యాంకులు శుభ్రంగా ఉంచాలి" అని సూచించారు. ఆమె మరింతగా మాట్లాడుతూ, చికిత్స కన్నా ముందు జాగ్రత్తే మిన్న. ప్రతి వారం శుక్రవారం 'డ్రై డే'గా పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. మలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలి. ఇంటింటికీ దోమతెరలు వాడితే మలేరియా వచ్చేందుకు అవకాశం ఉండదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, ఆరోగ్య సూపర్వైజర్ మంజూర్, గంగామణి, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఔషధ పంపిణీ సిబ్బంది పద్మ, సునీత, ఇందిరా, ఎ.ఎన్.ఎం., ఆశ కార్యకర్తలు పాల్గొని ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం ప్రజలలో ఆరోగ్యపట్ల చైతన్యం పెంపొందించేందుకు దోహదపడినట్లు అధికారులు తెలిపారు.



## "పీఏసీఎస్" ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 25:**
వెల్దుర్తి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ (పీఏసీఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం హస్తాల్పూర్ గ్రామంలో పిఏసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి, తాసిల్దార్ కృష్ణ కలసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు



తీసుకున్నట్లు తెలిపారు. వెల్దుర్తి మండలం లో మూడు రైస్ మిల్లు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. అవి రాఘవేంద్ర, సాయిబాలాజీ, మహాగణపతి. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకే విక్రయించాలన్నారు. "ఏ" వన్ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.2,320, సీ గ్రేడ్ ధాన్యానికి రూ.2300 మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈవో సంఘ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి గేదే మృతి ..

### సుమారు 60 వేల ఆస్తి నష్టం

### సబ్ సెంటర్లో వెటర్నరీ వైద్యులు లేకే ఈ దుస్థితి

### బాధితుడు శ్రీశైలం యాదవ్

కౌడిపల్లి ప్రజా జ్యోతి, ఏప్రిల్ 25:
పాడి గేదే అనారోగ్యంతో మృతి చెందింది ఈ సంఘటన మండల పరిధిలోని కంచనపల్లి



గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది గ్రామానికి చెందిన గొల్ల శ్రీశైలం యాదవ్ పాడి గేదే అనారోగ్యంతో మృతి చెందింది అని బాధితులు తెలిపాడు అదేవిధంగా కంచనపల్లి పెద్ద గ్రామం కావడంతో చాలా గేదలు ఉన్నాయని గ్రామంలో గత కొన్నేళ్లుగా వెటర్న రి సబ్ సెంటర్ ఉన్నప్పటికి అది అందుబాటులో లేకుండా పోయిందని ఈమధ్య దాన్ని మరవత్తులు చేయించి అందుబాటులోకి తీసుకొచ్చిన డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో గ్రామంలో ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కంచనపల్లి గ్రామంలో ప్రతిరోజు వెటర్నరీ డాక్టర్ అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు.

## రైతు శ్రేయస్సు కోసమే భూ భారతి చట్టం

### భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి

జహీరాబాద్, ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )
నియోజకవర్గ%శీ%లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతీ చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమాలు శుక్రవారం రోజున జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్, ఝరాసంఘం మరియు న్యాల్కల్ మండల కేంద్రాలల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, అడిషనల్





కలెక్టర్ మాధురి తో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని, భూ సంబంధిత వివాదాలు త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్ధవంతంగా తీసుకెళ్లేందుకు ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించ డానికి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భూ భారతి చట్టంలో రెవెన్యూ యంత్రాంగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం దేశానికి ఆదర్శం కాబోతుందని అని,ప్రతి రెవెన్యూ గ్రామానికి ఓ పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తా మని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.రామ్ రెడ్డి, వివిధ మండలాల తహశీల్దార్లు, ఎం.పి.డి.వోలు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు జహీరాబాద్ నియోజకవర్గ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ యం.పి.పిలు, మాజీ జెడ్పీటీసీ లు, యం.పి.టి.సిలు, మాజీ సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల అధికారులు మరియు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పాఠశాల ప్రహరి గోడ నిర్మాణం

### ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, సిద్దిపేట జిల్లా నియోజకవర్గం ఇన్చార్జ్ పూజల హరికృష్ణల కు కృతజ్ఞతలు





చిన్నకోదూర్, ఏప్రిల్ 25,(ప్రజా జ్యోతి): మండల పరిధి రామునిపట్ల గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం పనులు పూర్తయ్యాయి. 18 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడ నిర్మాణం పూర్తవడం పట్ల ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అజ్మత్ శుక్రవారం మాట్లాడుతూ గతంలో రామునిపట్ల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పుస్తకాల పంపిణీ. కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు వెళ్ళినప్పుడు అక్కడ ఉన్న విద్యార్థులు, అధ్యాపకులు పాఠశాల యొక్క సమస్యలు వివరించడం జరిగిందని పేర్కొన్నారు.ప్రహరీ గోడ కావాలి అని అడగడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి చేపిస్తామని చెప్పడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ దృష్టికి తీసుకువెళ్లి పాఠశాల యొక్క సమస్యను వివరించడం జరిగిందని అన్నారు. ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే అధికారులకు చెప్పి ప్రహరీ గోడ నిర్మాణం వెంటనే చేపట్టాలని సూచించడం జరిగిందన్నారు. అదేవిధంగా 18 లక్షలతో ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి కావడం జరిగిందణి హర్షం వ్యక్తంచేశారు. గత ప్రభుత్వానికి పాఠశాల అధ్యాపకులు ఎన్నిసార్లు చెప్పిన కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎంతో మంది విద్యార్థులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఇదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని పనులు త్వరగా పూర్తి అవుతున్నాయని అన్నారు.సందర్భంగా పాఠశాల విద్యార్థులు, పాఠశాల అధ్యాపకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇన్చార్జి మినిస్టర్ కొండ సురేఖకి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణకి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు అజ్మత్ అలీ,ఎన్ ఎస్ యు ఐ గ్రామ అధ్యక్షులు కర్రె .మధు కృతజ్ఞతలు తెలిపారు.

## వడ్డేపల్లి అడవి ప్రాంతంలో చిరుత పులి కలకాలం

### చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలి

### దుబ్బాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్

రాయపోల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి
వడ్డేపల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతంలో చిరుత పులి మరోసారి



కలకలం రేపింది. రెండు కుక్కలపై దాడి చేసింది. మళ్లీ చిరుత సంచరించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సంఘటన అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా వారు చిరుత పులి ఆచూకీ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. శుక్రవారం దుబ్బాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్ వడ్డేపల్లి గ్రామ అటవీ ప్రాంతాన్ని సందర్శించి గ్రామ ప్రజల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోలాగే వడ్డపల్లి అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు అడవి పక్కన వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు తెలిపారు. వేముల రాజమల్లయ్య వ్యవసాయ పొలం వద్ద రెండు కుక్కలపై దాడుచేసి చంపేసిందన్నారు. శుక్రవారం ఉదయం యాదగిరి అనే రైతు వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి దాడికి గురైన కుక్కలను అక్కడ ఉన్న పాదముద్రలను గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడం జరిగిందన్నారు. సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా కుక్కల పై దాడి చేసింది, అక్కడ ఉన్న పాదముద్రలు పరిశీలించి చిరుత పులిగా గుర్తించడం జరిగిందన్నారు. చిరుత



పులి జాడ కోసం అడవిలో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని చిరుత పులి ఎప్పుడు ఒకే చోట నివాసం ఉండదని తరచూ తిరుగుతుంటుందని తెలిపారు. అడవికి దగ్గరగా వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు గొర్రెలు, మేకలు, పశువులను పోలాల వద్ద ఉంచకుండా ఇండ్లలోకి తీసుకొచ్చుకోవాలన్నారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిరుత పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. చిరుత పులి జాడ కోసం అటవీశాఖ అధికారుల ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. పొలాల వద్దకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులెవరూ పొలాల చుట్టూ విద్యుత్ కంచెను ఏర్పాటు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్, బీట్ ఆఫీసర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ లైబ్రరీని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ( ప్రజాజ్యోతి), 25 ఏప్రిల్:
డిజిటల్ లైబ్రరీని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. శు క్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో గ్రంథాలయంలో నూతన వినియోగించుకుంటున్నారన్నారు. ప్రస్తుతం డిజిటల్ లైబ్రరీ కూడా అందుబాటులోకి వచ్చినందున పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ మరింత మంది పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరచాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పోటీ పరీక్షలు,





డిజిటల్ లైబ్రరీని విభాగాన్ని జిల్లా కలెక్టర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డితో కలిసి శుక్రవారం నాడు ప్రారంభించారు. లైబ్రరీని పరిశీలించి ఇంటర్నెట్ సౌకర్యం, వసతులు గురించి ఆరా తీశారు. కలెక్టర్ స్వయంగా కంప్యూటర్ ఆన్ చేసి ఇంటర్నెట్ వసతిని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూడిజిటల్ లైబ్రరీని ప్రారంభించడం ద్వారా, ప్రజలకు సమాచారం మరియు విద్యా వనరులను అందించడం ద్వారా, వారి జ్ఞానాన్ని పెంచడానికి సహాయపడుతుంది. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నహౌవిద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం ఇంటర్నెట్ సేవలతో కూడిన డిజిటల్ లైబ్రరీకి పది కంప్యూటర్లతో డిజిటల్ లైబ్రరీని నెలకొల్పామన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న హౌనిరుద్యోగులు నగరానికి వచ్చి జిల్లా కేంద్ర గ్రంథాలయ సేవలను వివిధ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షల మెటీరియల్ ను ఆన్లైన్ ద్వారా సేకరించుకునేందుకు డిజిటల్ లైబ్రరీ ద్వారా వీలు కలిగిందన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లా గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలుగా తీర్చిదిద్దు తున్నట్లు విద్యార్థులు, నిరుద్యోగ యువతకు అవసరమైన మరిన్ని బుక్స్, జర్నల్స్ ను సమకూర్చడంతో . యువతీ యువకులు పోటీ పరీక్షలలో ప్రతిభను చాటిహౌవివిధ శాఖలలోహౌప్రభుత్వ కొలువులు సాధిస్తున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో గ్రంథాలయాలు మరింత అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని చిలుమల సుహాసిని రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సెక్రెటరీ వంశీకృష్ణ, సిబ్బంది నరేందర్ రెడ్డి, శంకర్, యాదగిరి, మురళి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు, 3నెలల పీఎఫ్ డబ్బులు చెల్లించాలి

జహీరాబాద్, ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )
పట్టణంలో గల మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పట్ల అధికారుల నిర్లక్ష్యం తగదని తక్షణమే పెండింగ్లో ఉన్న జీతం




ఇవ్వాలని, మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న పీఎఫ్ డబ్బులు చెల్లించాలని పనిలో గాయపడ్డ సామెల్ కుటుంబాన్ని ఆదుకోవాలని, వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ రెక్కాడితేగానే డొక్కడిని పరిస్థితుల్లో మున్సిపల్ కార్మికులు నిత్యం ఉదయం 5 గంటలకు డ్యూటీలకు చేరుకొని విధులు నిర్వహిస్తున్న జీతాలు చెల్లించడంలో మాత్రం తాత్సారం చేయడం సరైన పద్ధతి కాదాని మూడు నెలలుగా పిఎఫ్ కూడా చెల్లించకపోవడం దారుణమని అన్నారు. పనిలో గాయపడ్డ సామెల్ ను విద్య ఖర్చిల కోసం ఆదుకో వాలని వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం చేయాలని వేడుకుంటున్న పట్టించుకోక పోవడం సరైన పద్ధతి కాదని తక్షణమే ఆదుకోవాలని అన్నారు. ఈ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు యశోద మానిక్, సిద్దమ్మ, తుకారాం, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ సన్నిధిలో ఏరులై పారుతున్న మద్యం

**షాపు కిరణం...మద్యం వ్యాపారం**

**పట్టించుకోని అధికారులు నిద్రమత్తులో ఎక్సైజ్ అధికారులు**

**మామూల్లు ఇస్తున్నాం మాకేంటి భయం**

**అధిక రేట్లకు విక్రయించి భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న సదరు మద్యం వ్యాపారులు**

**మూడు పువ్వులు ఆరు కాయలుగా మద్యం వ్యాపారం**

**దైవదర్శనానికి వచ్చి జేబులు కాళీ చేసుకుంటున్నా భక్తులు**

**కట్టడి చేయాలని భక్తుల వేడుకోలు**

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 25
ప్రసిద్ధిగాంచిన ఆలయం వద్ద మద్యం ఏరులై పారుతుంది మూడు పువ్వులు ఆరు కాయలుగా మద్యం విక్రయం కొనసాగుతున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. ప్రసిద్ధిగాంచిన ఆలయం వద్ద ఇంత విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తుంటే ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని పలువురు మండిపడుతున్నారు. అమ్మవారి



ఆలయానికి పది అడుగుల దూరంలో యతేచగా బహిర్గంగా రెట్టింపు ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు మెదక్ జిల్లా రెండవ అతిపెద్ద పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండలం తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్లపోచమ్మ ఆలయం వద్ద ఈ తతంగం కొనసాగుతుంది. బహిరంగ మద్యం విక్రయాన్ని సదరు వ్యాపారులు యతేచగా కొనసాగించి డబ్బులు దండుకుంటున్నారు.



నల్ల పోచమ్మ ఆలయం ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యం కోసం వివిధ షాపులకు గాను ప్రతిఏటా వేలంపాట నిర్వహించి షాపులను వ్యాపారస్తులు దక్కించుకుంటారు. కిరాణం ఇతర వ్యాపారం అని వేలంపాటలో తీసుకొని యతేచ్ఛాగా మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇంత బహిరంగంగా మద్యం విక్రయిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు .
నల్ల పోచమ్మ ఆలయం వద్ద విచ్చలవిడిగా మద్యం వ్యాపారం కొనసాగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.ఎవరైనా అధిక ధరల గురించి ప్రశ్నిస్తే మేం బరాబరి ఎక్సైజ్ అధికారులకు డబ్బులు ఇస్తున్నాం ఏం చేసుకుంటారో చేసుకోండి అని ఎదురు తిరుగుతున్నారని పలువురు వాపోయారు. పేరుగాంచిన పుణ్యక్షేత్రం కావడంతో వివిధ జిల్లాల నుండి ప్రతిరోజు అమ్మవారి దర్శనానికి వస్తుంటారు. వారి అవసరాలకు షాపులలో కొనుగోలు చేద్దామంటే అధిక రేట్లు విక్రయిస్తున్నారని వాపోతున్నారు. కాయకష్టం చేసుకుని అమ్మవారి దర్శనానికి వస్తే జేబులు ఖాళీ అవుతున్నాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత బహిరంగంగా వ్యాపారస్తులు దండుకుంటున్న దేవాదాయ శాఖ అధికారులు స్పందించకపోవడం విడ్డూరం. కిరాణా షాప్ ల పైన వ్యాపారమని రూములు తీసుకుని వాటి వెనకాల సిట్టింగ్ రూములను తలపించేలా రూమ్ లో ఏర్పాటుచేసి మద్యాన్ని విక్రయిస్తున్నారు. బహిరంగంగా ఫ్రిడ్జ్ లలో డిస్పే పెట్టి అమ్ముతున్న పట్టించుకున్న నాథుడే లేడు.ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం వద్ద ఇలా మద్యం విక్రయం అధిక ధరలు దడుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు పైసా పైసా కూడా పెట్టుకుని పుణ్యక్షేత్రానికి వస్తే జేబులకు చిల్లు పడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలగజేసుకొని అక్రమ మద్యం అమ్మకాలను అడుకట వేయాలని కోరుతున్నారు.

# డ్వాక్రా మహిళా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక





13వ నూతన వార్షికోత్సవం

**యాలాల :(ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :** యాలాల్ మండల కేంద్రంలో డ్వాక్రా మహిళా మండల సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం డ్వాక్రా మహిళల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సంఘం అధ్యక్షులుగా విశ్వనాథ్ పూర్,జి వనమాల, కార్యదర్శిగా వర్త్య కమల, బషీర్ మియ తండా, కోశాధికారిగా, ముద్దాయిపేట్ నవనీత ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులతో ఎన్నికల అధికారి డిపిఎం వీరయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. గ్రామ సంఘం బలోపేతానికి సభ్యులందరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అంజయ్య ఎంపీడీవో పుష్పలీల ఏపిఎం ప్రమీల, చాకలి భీమమ్మ, చిరంజీవి, వెంకటయ్య, బంధ్యప్ప, నర్సిములు, రాజేశ్వరి డ్వాక్రా మహిళలు లలిత లక్ష్మి, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సంపూర్ణ రుణమాఫీ అమలు చేయాలి

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి) :** జసిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాది రెడ్డి,రంగారెడ్డి జిల్లా రైతు సేవ సంఘం అధ్యక్షులు కొంతం మాధవ రెడ్డి నాయకత్వంలో రంగారెడ్డి జిల్లా రైతు సంఘం ప్రతినిధి బృందం తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డిసిసిబి చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార కేంద్ర అపెక్స్ బ్యాంక్ (టెస్ట్ క్యాబ్) వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య ను కలుసుకొని జిల్లాలోని వివిధ రైతు సమస్యలపై ఆయనకు మెమరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా రైతులకు ఇప్పటివరకు 1,2, ఎకరాల వరకు కూడా రైతు భరోసా ఇవ్వలేదని,2 లక్షల రూపాయల సంపూర్ణ రుణమాఫీ రైతులకు అమలు కాలేదని, విషయంలో తమరు చర్యలు తీసుకొని రంగారెడ్డి జిల్లా రైతులకు రెండు పంటల రైతు భరోసా ఇవ్వడంతో పాటు, 2 లక్షల రూపాయల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, బ్యాంకుల్లో రైతు లోనుకు సంబంధించి లావాదేవీలు నడిచేటప్పుడు సర్వర్ సమస్య ఏర్పడుతున్నందున అందుకు ప్రత్యామ్నాయంగా ఇతర ఏర్పాటు చేసి రైతులకు త్వరితగతిన లోన్ ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఒక ఎకరమునకు క్రాప్ లోను లక్ష రూపాయలు,ఎల్టి లోనూ10 లక్షల రూపాయలు ఒక ఎకరానికి ఇవ్వాలన్నారు.55 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పదివేల రూపాయల పింఛను అందించడంతోపాటు రెండు లక్షల వరకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలన్నారు. రైతులు లోను తీసుకునే సమయంలో పాన్ కార్డు నిబంధన తొలగించాలని,రైతులకు కల్తి లేని నాణ్యమైన విత్తనాలు ఎరువులు సబ్సిడీపై ఇవ్వాలని, వడగండ్ల వానకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని,సహకార బ్యాంకు సభ్యులు అకారణంగా చనిపోయినప్పుడు దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం ఆ కుటుంబానికి 50వేల రూపాయలు సహాయం అందించాలన్నారు.సన్న బియ్యం లేదా దొడ్డు బియ్యం పంట పండించిన రైతులకు బోనస్ ఇవ్వాలని మెమోరాండంలో వారు పేర్కొన్నారు.

# హిమపురి కాలనీలో యదేచ్ఛగా 600 గజాల పార్కు స్థలం కబ్జా



## పార్కు స్థలాన్ని కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలంటూ హిమపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** హిమపురి కాలనీ రోడ్ నెంబర్ 3 సర్వేనెంబర్ 11, ప్లాట్ నెంబర్ 75,76 లోని పడమర వైపు గల 600 గజాల ప్రభుత్వ పార్కు స్థలాన్ని కొందరు వ్యక్తులు యదేచ్ఛగా కబ్జా చేసి ఇంటి నిర్మాణం కొనసాగిస్తున్నారని, కబ్జాకు గురైన పార్కు స్థలాన్ని రక్షించి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని హిమపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి మనసురాబాద్ గ్రామపంచాయతీ పాలకమండలి ఆమోదించి లేఔట్‌లో 600 చదరపు గజాల స్థలాన్ని చూపించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో సుమారు మూడు నెలల క్రితం కొందరు వ్యక్తులు ఈ పార్కు స్థలం తమదని, నిర్మాణానికి అధికారుల అనుమతులు ఉన్నాయంటూ పార్కు స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణం మొదలు పెట్టడం జరిగిందని, ఇదే విషయాన్ని హిమపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి దృష్టికి తీసుకువెళ్లి తమ కాలనీకి చెందిన పార్కు స్థలం హిమపురి కాలనీ ఫేస్1,ఫేస్ టు, సెవెన్ హిల్స్ కాలనీ, ద్వారకాపురం కాలనీ,డిబినగర్, స్వాతి గార్డెన్ లకు కలిపి ఇక్కడే ఒకే ఒక్క పార్కు కలదని, ఈ కాలనీలో సీనియర్ సిటిజన్స్ ఎక్కువగా ఉండడంతో ఉదయం సాయంత్రం వేళల్లో ఈ పార్కు వచ్చి ఉల్లాసంగా గడిపి వెళ్తుంటారని,దీనిని దృష్టిలో ఉంచుకొని పార్కు స్థలంలో కొనసాగిస్తున్న నిర్మాణ పనులను నిలిపివేయాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన వారు పెడచెవిన పెట్టి నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పార్కు స్థలానికి సంబంధించి చుట్టుపక్కల ప్లాట్ల సరిహద్దులకు కాలనీ పార్కు అని స్పష్టంగా రిజిస్ట్రేషన్ సేల్ డీడ్ లో ప్రభుత్వా రిజిస్ట్రేషన్ శాఖ స్పష్టంగా పేర్కొనడం జరిగిందని, ఇటీవల రిజిస్ట్రేషన్ అయిన కొన్ని ప్లాట్లకు కూడా సరిహద్దు పార్కుగా చూపించడం జరిగిందని, అందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఇదే విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా వారు తీసుకువచ్చిన డాక్యుమెంట్లో ఎక్కడ కూడా పార్కు స్థలం చూపించలేదని, అందుకే అనుమతులు మంజూరు చేశామని, మీ వద్ద పార్కు స్థలం ఉందంటూ ఏమైనా ఆధారాలు ఉంటే వారి నిర్మాణ పనులను నిలిపివేస్తామని జిహెచ్ఎంసి అధికారి అన్నట్లు వారు తెలిపారు. కబ్జాకు గురైన పార్కు స్థలాన్ని రక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కబ్జా కోరల్లో ఇరుక్కున్న పార్కు స్థలాన్ని విముక్తి చేయాలని సుమారు 6 కాలనీల వాసులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో తమ భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు.

# క్యాన్సర్ నివారణలో వాక్సిన్ల పాత్ర కీలకం కేర్ హాస్పిటల్



## - తల్లిదండ్రులను హెచ్పీవి హెపటైటిస్ బి వ్యాక్సిన్లతో యువతీ, యువకులను రక్షించాలని కోరుతున్న కేర్ హాస్పిటల్స్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** క్యాన్సర్ అనే పదం అనగానే మనసులో భయం కలిగిస్తుంది. ఇది ఈ రోజుల్లో భారత్‌లో మరింత మందిని ప్రభావితం చేస్తోంది, కేవలం అనారోగ్యకరమైన అలవాట్ల వల్ల కాకుండా అవగాహన లేకపోవడం,ఆలస్యం అయ్యే నిర్ధారణ కారణంగా కూడా. 2022లో భారత్‌లో 14.6 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదు అయ్యాయి.2025 నాటికి ఈ సంఖ్య 15.7 లక్షలకు చేరుకుంటుందని అంచనా. మహిళలలో, సర్వికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ ఎక్కువగా కనిపిస్తాయి.దురదృష్టవశాత్తు, చాలా మంది ఈ రోగం చివరి దశలో ఉన్నప్పుడు మాత్రమే డాక్టర్లను కలుస్తారు, ఇది చికిత్సను కష్టతరం చేస్తుంది.కానీ మంచి విషయం ఏమిటంటే, కొన్ని రకాల క్యాన్సర్లను వ్యాక్సిన్ల ద్వారా నివారించవచ్చు. ఈ ఏడాది ప్రపంచ వ్యాక్సినేషన్ వారం (ఏప్రిల్ 24-30) హ్యూమన్‌లీ పాసిబుల్ ప్రొటెక్టింగ్ ఫ్యూచర్ జనరేషన్స్ అనే థీమ్‌తో జరుపుకుంటున్నది. ఇది వ్యాక్సిన్లు ఎలా ప్రజలను తీవ్రమైన వ్యాధుల నుండి, వాటిలో కొన్ని క్యాన్సర్ల నుండి రక్షించగలవో తెలియజేస్తోంది.

కేర్ హాస్పిటల్స్, సర్వికల్, కాలేయ క్యాన్సర్లను నివారించడానికి వ్యాక్సిన్ల ప్రాముఖ్యతను గుర్తు చేస్తోంది. హై-టెక్ సిటీ లోని కేర్ హాస్పిటల్స్, సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సతీష్ పవార్ మాట్లాడుతూ...వ్యాక్సిన్లు క్యాన్సర్‌ను దాదాపుగా నివారించగలవు. హెచ్పీవి మరియు హెపటైటిస్ బి వ్యాక్సిన్లు మనకు రాబోయే సంవత్సరాల్లో క్యాన్సర్‌ను తగ్గించేందుకు ఒక నిజమైన అవకాశం ఇస్తాయి.ఈ వ్యాక్సిన్లు తగిన సమయానికి పిల్లలకు,యువతులకు ఇవ్వడం ఎంతో కీలకమైనది అని అన్నారు.హై-టెక్ సిటీ లోని కేర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రభా అగర్వాల్ మాట్లాడుతూ...హెచ్పీవి వ్యాక్సిన్ సర్వికల్ క్యాన్సర్‌ను సమర్థవంతంగా నివారించవచ్చు.తల్లిదండ్రులు ఈ విషయాన్ని గ్రహించి, తమ కుమార్తెలను సిఫారసు చేసిన వయస్సులో వ్యాక్సిన్ ఇప్పించుకోవడంపై దృష్టి పెట్టాలి. 26 సంవత్సరాల వయస్సు దాటిన యువతీ యువకులు కూడా ఈ వ్యాక్సిన్ ద్వారా లాభపడవచ్చు.ఇది వారి దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని కాపాడడానికి ఒక అత్యంత సమర్థవంతమైన మార్గం.అని తెలిపారు.భారతదేశం క్యాన్సర్ రహిత భవిష్యత్తు వైపు అడుగులు వేయడంలో, ప్రజల పాత్ర చాలా ముఖ్యమైనది. ప్రపంచ వ్యాక్సినేషన్ వారోత్సవం 2025 మనకు ఇదే స్ఫూర్తిని కలిగిస్తుంది. క్యాన్సర్ నివారణ సాధ్య అది ఒక సులభమైన వ్యాక్సిన్‌తో మొదలవుతుంది.

# మంతన్ గౌడ్ గ్రామపంచాయతీ సందర్శించిన తహశీల్దార్ వెంకటేష్



**బషీరాబాద్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం మంతన్ గౌడ్ గ్రామపంచాయతీని శుక్రవారం (స్పెషల్ ఆఫీసర్) తహసిల్దార్ వెంకటేష్ నర్సరీని, శానిటేషన్ గ్రామపంచాయతీ రికార్డ్స్ లను సందర్శించడం జరిగింది, ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ వేసవికాలం ఉన్నది కాబట్టి మంచినీటి సమస్య రాకుండా చూడాలని, నర్సరీ మొక్కలను సక్రమంగా చూసుకోవాలని సూచించారు. గ్రామంలో చెత్త చెదర లేకుండా శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**యాలాల (ఏప్రిల్ 25)ప్రజా జ్యోతి :** రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి అన్నారు,శుక్రవారం మండలం పరిధిలోని జుంటుపల్లి,బెన్నూర్ డీసీఎంస్,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు,అనంతరం ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లు పండిస్తున్న రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తోందన్నారు. అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు అందుబాటులో ఉంచి వర్షానికి ధాన్యం తడవా కుండా,్రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు.రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొగులప్ప, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప, రాఘవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పటేల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ శరణు అధికారులు తాండూర్ డీసీఎంఎస్ మేనేజర్ సలాం స్థానిక నాయకులు పాల్గొన్నారు,

# ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య

## సిపిఐ కొడంగల్ నియోజకవర్గ నాయకుడు సురేష్



**కొడంగల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి న్యూస్ :** ఉగ్రవాదులు అమాయకులను పొట్టన పెట్టుకోవడం అత్యంత బాధాకర మని పిరికిపంద చర్య అని సిపిఐ కొడం గల్ నియోజకవర్గ నాయకులు సురేష్ అన్నారు. శుక్రవారం కోడంగల్ లోని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ ఉగ్రవాదుల దాడి ఘటనను అన్ని కోణాల్లో పరిశీలన చేయాల్సిన అవసరం ఉందన్నారు, ఉగ్రవాదానికి బలి అయిన అమాయకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, ఈ ఘటనలో సయ్యద్ ఆదిల్ హుస్సేన్ ఉగ్రవాదులతో పోరాడి భారత పర్యటకులను రక్షించే ప్రయత్నం చేసి ఈ ప్రయత్నంలో ఉగ్రవాదుల చేతిలో బలైపోయాడని ఆయన పేర్కొన్నారు, మానవత్వం మరిచి హిందూ ముస్లిం అనే తేడా లేకుండా ఉగ్రవాదులు అందరిని చంపారని పేర్కొన్నారు, మతాల మధ్య రాజకీయాలు చేయకుండా వాస్తవాలను పరిశీలించి ఉగ్రవాదులను అంతమొందించే లక్ష్యం భారత్ కు ఉండాలని అన్నారు, ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని కోరారు, ఈ సమయంలో వాస్తవాలను పక్కదారి పట్టించకుండా నిజాలను నిర్భయంగా వెలికి తీసి ఈ సంఘటనకు కారణమైన ఉగ్రవాదులను అత్యంత కిరాతకంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, ఉగ్రవాదానికి కులం మతం లేదని భారతీయులను చంపడమే లక్ష్యంగా వాళ్ళు వచ్చినట్టు కనిపిస్తుందని దేశంలోకి అడుగుపెట్టి అమాయకులను అత్యంత పాషవికంగా చంపిన ఉగ్రవాదాన్ని రూపుమాపాలని కోరారు, భారత ప్రభుత్వం తీసుకునే ఏ చర్య అయినా ప్రభుత్వానికి అండగా ఉంటామని అన్ని వర్గాల ప్రజలు అందరూ ముక్తకంఠంతో ఉగ్రవాదాన్ని నశింపజేయడమే కోరుతున్నారని అన్నారు, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ ఘటనలో గాయపడ్డ కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# పహల్గావ్ ఉగ్రదాడిని ఖండిస్తూ పరిగిలో ముస్లింల భారీ ర్యాలీ

- దోషులను వెంటనే శిక్షించాలి • బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహెమూద్ అలీ







**పరిగి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో పహల్గావ్ ఉగ్రదాడిని ఖండిస్తూ, దోషులను వెంటనే శిక్షించాలని కోరుతూ పరిగి మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో మైనార్టీ ముస్లిం సోదరులు పరిగి పట్టణంలోని జామియా మస్జిద్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహెమూద్ అలీ మృతులకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజే శారు. అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహెమూద్ అలీ మాట్లాడుతూ కాశ్మీర్లో జరిగిన మారణ కాండకు నిరసనగా పరిగి మజీద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. శాంతియుతమైన వాతావరణం కలిగిన కాశ్మీరులోనే కాకుండా దేశంలో ఉగ్రవాదులు మతాల మధ్య చిచ్చు రేపడమే లక్ష్యంగా ఈ దుశ్చర్య కు పాల్పడినట్లు తెలిపారు. అన్ని మతాల వారు అన్నదమ్ము లుగా కలిసిమెలిసి ఉండడం తీవ్రవాదులకు నచ్చక ఈ అరాచకానికి పాల్పడినట్లు అన్నారు. ఈ దుర్ఘటనలో చనిపోయిన అమాయకుల నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా మని, అదేవిధంగా ప్రభుత్వం వారి కుటుంబాలకు ఆదుకోవాలని అన్నారు. కాశ్మీరులో పర్యాటకులకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటువంటి ఘటనలు పునావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పరిగి మస్జిద్ కమీటి ప్రెసిడెంట్ అబ్దుల్ మోయిజ్, వైస్ ప్రెసిడెంట్ సమీ పటేల్, ట్రెజరర్ పాషాబాయ్, మాజీ కైన్సలర్లు మీర్ తాహేర్ అలి, మునీర్, సయ్యద్ అయ్యూబ్ తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- ఘనంగా కాటమయ్య జాతర ఉత్సవాలు - బోనాలతో స్వామివారికి నైవిద్యాలు సమర్పించిన భక్తులు
- దేవాలయాన్ని మరింత అభివృద్ధి పరుస్తాం - గౌడ సంఘ పెద్దలు





**తాండూర్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం జిన్గుర్తి గ్రామ సమీపంలోని ఈత వనంలో వెలసిన కాటమయ్య స్వామి జాతర ఉత్సవాలు గౌడ సంఘ ఆధ్వర్యంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గౌడ కులస్తులు, సంఘ పెద్దలు మాట్లాడుతూ మా కుల ఇష్ట దైవంగా భావించే కాటమయ్య స్వామి జాతర ఉత్సవాలను గత ఐదేళ్లుగా నిర్వహిస్తున్నామని చెప్పారు. తరతరాలుగా వస్తున్న కులవృత్తిని నమ్ముకుని కాటమయ్య స్వామి దీవెనలతో కుల వృత్తినే దైవంగా భావిస్తున్నామని చెప్పారు. ఊరి శివారులోని కాటమయ్య స్వామి ఈతవనం వద్ద ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పిం చుకున్నామని చెప్పారు. గ్రామంలోని గౌడ కులానికి చెందిన మహిళల భక్తులు బోనాలతో బయలుదేరి డోలు కళాకారుల వాయిద్యాల మధ్య ఊరేగింపు కాటమయ్య దేవాలయం వరకు కొనసాగింది. ఈ ఉత్సవాల సందర్భంగా ప్రజాప్రతినిధులు తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉత్తం చంద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హజ్మత్ అలీ, ఉదయ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,జి శ్రీనివాస్,గౌడి రాములు, సీనియర్ ఉపాధ్యా యుడు నారాయణ గౌడ్ పాల్గొని కాటమయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలలో గ్రామానికి చెందిన గౌడ సంఘ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# నానక్ రామ్ గూడలో స్మైలైన్ డెంటల్ హాస్పిటల్ ప్రారంభం






Dr. Ramakrishna (6th from Left), Chairman & Managing Director, Smiline Dental Hospitals; flanked by specialists and para-medics at a press conference to announce the launch of the 3rd Smiline Dental Hospitals, at Financial District, Nanakramguda, today.

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** దంత వైద్య రంగంలో ఎంతో ప్రసిద్ధి చెందిన స్మైలైన్ డెంటల్ హాస్పిటల్స్ తన మూడో బ్రాంచ్ ను నానక్ రామ్ గూడలో ప్రారంభించింది. ఈ సందర్భంగా స్మైలైన్ డెంటల్ హాస్పిటల్స్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా దంత వైద్య రంగంలో సరికొత్త ప్రమాణాలు పాటిస్తూ ఉన్నామన్నారు. నానక్ రామ్ గూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మూడో బ్రాంచ్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అత్యాధునిక సదుపాయాలతో పంజాగుట్ట, హైటెక్ సిటీ ప్రాంతాల్లో ఇప్పటికే సేవలందిస్తున్నామని చెప్పారు. ఆధునిక వైద్య పద్ధతులపై ఎంతో నిబద్ధతతో ఉన్నామన్నారు. ఇదే స్మైలైన్ డెంటల్ హాస్పిటల్స్ ను అగ్రపథంలో నిలిపిందన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అత్యుత్తమ సాంకేతికతను కలిగి ఉన్నామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిర్ధారణ పద్ధతులు అత్యంత కచ్చితత్వాన్ని అందిస్తాయని తెలిపారు. సీఈఆర్ఈసీ సిస్టమ్ ద్వారా అదే రోజు క్రౌన్‌లను ఏర్పాటు చేయవచ్చన్నారు. లేజర్ డెంటిస్ట్రీ తక్కువ నొప్పితో, స్వల్ప శస్త్రచికిత్సకు మార్గం సుగమం చేస్తుందన్నారు. మా గ్రూప్‌లోని మూడు హాస్పిటల్స్ లో 50 పైగా ఆధునిక దంత చెయిర్స్ ఉన్నాయన్నారు. అత్యంత అనుభవం గల 40 మంది నిపుణులు ప్రతి రోజూ 200 పైగా రోగులకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. మా ప్రత్యేకత ఏమిటంటే.. ప్రతి రోగికి అత్యుత్తమ చికిత్స అందించేందుకు నిపుణుల బృందం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఇది అత్యుత్తమ చికిత్స విధానం అన్నారు. ఇది అంతర్జాతీయంగా ఎంతో ప్రాచుర్యం పొందిందన్నారు. అమెరికాలోని అనేక డెంటల్ క్లినిక్‌లు నిత్యం స్మైలైన్ నిపుణులతో టెలీ కన్సల్టేషన్ ద్వారా సలహాలు తీసుకోవడం.. మేము పాటిస్తున్న ప్రపంచస్థాయి ప్రమాణాలకు, విశ్వాసానికి నిదర్శనమన్నారు.ఈ ప్రమాణాలతో చికిత్సలు అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా స్మైలైన్ డెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డాక్టర్ సునీత మాట్లాడుతూ స్మైలైన్‌లో దంత వ్యాధులకు చికిత్స మాత్రమే చేయడం లేదని, మనుషులకు సేవ చేస్తున్నామని తెలిపారు. ప్రతి చిరునవ్వు వెనుక ప్రపంచ స్థాయి వైద్యం అందుబాటులో ఉంచడమే లక్ష్యమన్నారు. రోగుల సౌకర్యం, భద్రతకు అధిక ప్రాముఖ్యత ఇస్తున్నామన్నారు. ఈ హాస్పిటల్‌లో అనేక ఆధునిక డెంటల్ చెయిర్లు కలవన్నారు.ఈ చెయిర్ల ద్వారా సమర్థవంతమైన చికిత్స అందించనున్నా మని చెప్పారు. అత్యున్నత ప్రమాణాలతో స్టెరిలైజేషన్ యూనిట్లు కలవన్నారు. స్మైలైన్‌లో చికిత్స ఎంతో నైపుణ్యం కలిగిన వైద్యుల పర్యవేక్షణలో కలదన్నారు. అందులో డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సునీత, డాక్టర్ కీర్తి, డాక్టర్ ప్రీతి, డాక్టర్ అమూల్య ఉన్నారన్నారు. వీరు మానవీయతతో కూడిన వైద్య సేవలు అందించడంలో ఎంతో నిబద్ధత కలవారన్నారు. ఇది అధునాతన రోగి కేంద్రీకృత సాంకేతికతలతో దంత సంరక్షణ భవిష్యత్తును పునర్నిర్వచిస్తుందని పేర్కొన్నారు. కచ్చితత్వం, సౌలభ్యంతో వేగంగా చికిత్స అందించడానికి రూపొందించామని తెలిపారు.

# సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ బిల్లు ఇప్పించండి

## జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన రాజశేఖర్



**బషీరాబాద్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో గురువారం రోజు భూభారత్ చట్టం అవగాహన కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా గత సంవత్సరం నవంబర్ నెలలో సమగ్ర కుటుంబ సర్వే ప్రైవేట్ వ్యక్తులచే ఆన్లైన్లో వివరాలు నమోదు చేయడం జరిగింది ఒక్కొక్క దరఖాస్తుకు 30 రూపాయలని చెప్పడం జరిగింది ఇంతవరకు ఆరు నెలలు అవుతున్న బషీరాబాద్ మండలం 57మంది డాటా ఎంట్రీ చేసిన వారికి డబ్బులు ఇవ్వలేదని డాటా ఎంట్రీ సభ్యులు రాజశేఖర్ జిల్లా కలెక్టర్కు ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మా ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మాకు డబ్బులు ఇప్పించగలరని కలెక్టర్ గారిని కోరడమయింది, ఇట్టి విషయంపై కలెక్టర్ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు ప్రశాంత్, ఆకాష్, భార్గవ్, ఆసిఫ్, ధనరాజ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాద్ వారి ఆద్వర్యం లో జగిత్యాల జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథా అవిషకరణ

జగిత్యాల టౌన్,ఏప్రిల్25,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని గ్రంథ ఆవిష్కరణ





చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అంతకుముందు పహల్గాం ఉగ్ర మూకల చేతిలో మరణించిన వారికి సంఘీభావంగా మౌనం వహించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ రాము,సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి జె.చెన్నయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరినాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్,సి పి డి సి కార్యదర్శిడా.శ్రీలత ,ప్రిన్సిపాల్ రామకృష్ణ,మాజీ లైబ్రరీ డైరెక్టర్ చేట్పల్లి సుధాకర్ మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్ నాయకులు ఓద్ది రామ్మోహన్ రావు,కత్రోజ్ గిరి,ములసపు మహేష్, చిట్ల మనోహర్, రవిశంకర్, శశి,ఏనుగుల రాజు, బాబీ,క్రాంతి, మార విజయలక్ష్మి,రహీం,అధ్యాపకులు, విద్యార్థులు,తెలుగు భాషా సాహిత్య రచయితలు,తదితరులు పాల్గొన్నారు.

## పక్షవాతంతో నేత కార్మికుడి మృతి



చొప్పదండి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన ఎలిగేటి లచ్చయ్య (62) గత అయిదు నెలలుగా పక్షవాతానికి గురై గురువారం రాత్రి మృతి చెందారు. గ్రామస్తులు వివరాల ప్రకారం లచ్చయ్య పక్షవాతంతోపూర్తిగా కదలలేని స్థితిలో ఉండిపోయారు.పక్షవాతం తీవ్రంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఎన్ని ఆసుపత్రులు తిరిగినా ఫలితం లేకుండా పోయింది. వ్యాధి తీవ్రం కావడంతో ఆయన తుది శ్వాస విడిచారు.

## బీసీ సంఘం నేతకు సన్మానం


చొప్పదండి, ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి):
చొప్పదండిమండలం కొలిమికుంట గ్రామానికిచెందిన ఎగోల్లపు రాజకుమార్ గౌడ్



మండల బి సి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు చొక్కాల లక్ష్మణ్, మాజీ వార్డ్ సభ్యులు పోగుల రమేష్ తదితరులుపాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

చొప్పదండి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):
చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు స్థలంను రైతులు వినియోగించుకోవడానికి పర్మిషన్ ఇప్పిచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం వ్యవసాయ మార్కెట్ యార్డు లో శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చిత్ర పటానికి



పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తురి మహేష్ మాట్లాడుతూ 24 గంటలు రైతుల మేలు గురించే ఆలోచించే నాయకుడు మన ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం అని చెప్పారు . రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వమని అన్నారు. శాసన సభ్యులు మేడిపల్లి సత్యం సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రం లోనే ఉత్తమ మార్కెట్ యార్డు గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిలుక సంజీవ్, కొత్తపెల్లి నవీన్ కుమార్,జక్కుల అనిల్ పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్,చుప్ప శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో "శుక్రవారం సభ"

చొప్పదండి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం ఆర్నకొండ పరిధిలోని నోముల రాజయ్య పల్లి అంగన్వాడీ కేంద్రంలో "శుక్రవారం సభ" నిర్వహించారు. పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు .మహిళలకు ఆరోగ్య మహిళ కార్యక్రమం గురించి వివరించారు. 18 సంవత్సరాలు దాటిన మహిళలందరూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కడారి సరోజన, ఆశా కార్యకర్త మంజుల తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

### అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు

### కుంకుమ పూజలో పాల్గొన్న మహిళల కు లక్కీ డ్రా ద్వారా అమ్మవారి శేషవస్త్రం

### అమ్మవారి వాహనం అయిన గుడ్లగూబ ప్రతి రోజు అమ్మవారి దర్శనము చేసుకుంటుంది.. ఇది ఈ ఆలయ ప్రత్యేకత

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి: చైత్ర మాసం పురస్కరించుకుని ఈ సంవత్సరము నాల్గవ శుక్రవారం రోజున శ్రీ సూర్య ధన్వంతరి









దేవాలయం నందు వెలసి యున్న మాతా ధన లక్ష్మీదేవి మాత సేవలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో కుంకుమార్చన మరియు లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాతలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారికి ఒడి బియ్యం సమ ర్పంచి కుంకుమ పూజ లు నిర్వహించారు ఈ విశేష పూజల అనంతరం లక్కీ డిప్ ధార ఒక మహిళను సెలెక్ట్ చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి అధ్వర్యంలో ఆశీర్వచనములతో సత్కరించారు ఈ కుక్కమ పూజలను ప్రతి శుక్రవారంనాడు చేస్తాము అని నిర్వాహకులు తెలిపారు అలాగే ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు ప్రసాద వితరణ చేస్తాము అని తెలిపారు అలాగే మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించ వచ్చు అని అన్నారు ఈ సమర్పించిన ఒడి బియ్యాన్ని అన్నప్రసాదా కార్యక్రమంలో వాడటం జరుగుతుంది అని అన్నారు ఈ దేవాలయం నకు విచ్చేసేటువంటి భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి నుదుటన బొట్టు పెట్టుకొని,మహిళలు జడవేసుకొని రావాలి అని నిర్వాహకులు తెలిపారు అలాగే ఈ దేవాలయము యొక్క సప్తమ బ్రహ్మోత్సవములు వచ్చే మే నెలలో 08.05.2025 గురువారం నుండి 12.05.2025 సోమవారం వరకు జరుగును అందులో భాగంగా 11.5.25 ఆదివారం రోజున అమ్మవార్ల కళ్యాణ మహోత్సవము జరుగును అని తెలిపారు. ఈ బ్రహ్మోస్తవాలలో విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాదం వితరణ ఉంటుంది అని తెలిపారు అలాగే మాతలచే అమ్మవారికి సమర్పించిన ఒడి బియ్యాన్ని కూడా అన్న ప్రసాదంలో వినియెగించబడును అని అన్నారు,ఈ రూపకంగా ఇలా సమర్పించడం ద్వార మీవంతుగా మీరు కొంత మందికి అన్న ప్రసాదం పెట్టిన వారు అవుతారు అని అన్నారు ప్రతి శుక్రవారం రోజు సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజలు జరుగుతాయి దీనికి ఎలాంటి రుసుము లేదు అని అన్నారు కుంకుమ పూజకు కావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చుతాము అని తెలిపారు అన్ని కార్యక్రమంలలో అధిక సంఖ్యలో భక్తులు మహిళా మణులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరు అని ఆలయ నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమము లో నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ %ఛ% చైర్మన్. డాక్టర్.వడ్లగట్ట రాజన్న ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మకర్తలు భారతాల రాజసాగర్ ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు మరియు మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత,సాయి రాణి, విజయ, పద్మావతి, సుమన, దేవి, భారతి భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## జై బాపు- జై భీమ్ -జై సంవిధాన్ పాదయాత్రలో పాల్గొన్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి):
జై బాపు- జై భీమ్ -జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా ధర్మపురి





మండలం ధమ్మన్నపేట నుండి రాజారాం వరకు నిర్వహించిన పాదయాత్రలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం పార్లమెంట్లో కేంద్ర మంత్రి గా వ్యవహరిస్తున్న అమీషా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని,వారిని వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని,ఒక బాధ్యత గల మంత్రి పదవిలో ఉంటూ ఈ విధంగా అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలను చేయడాన్ని ప్రతి గ్రామ గ్రామాన తెలిపే విధంగా జై బాపు,జై భీం,జై సంవిధాన్ అనే నినాదంతో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందనీ, తాను ఒక ఎమ్మెల్యేగా, విప్ గా హోదాలో కొనసాగుతున్న అంటే దానికి అంబేద్కర్ పెట్టిన బిక్ష అని,భారత రాజ్యంగాన్నీ రక్షించాలని, అంబేద్కర్ కల్పించిన హక్కులను కాపాడాలనే ఉద్దేశ్యంతో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ చేపట్టడం జరిగిందని,కాంగ్రెస్ పార్టీలో కుల,మత భేదం లేకుండా ఎలాంటి వర్గాలు లేకుండా పార్టీని ముందుకు నడిపించడం,జాతిపిత మహాత్మాగాంధీ గొప్పతనం, రాజ్యాంగం ఆవశ్యకతలను ప్రజలకు వివరించండమే ముఖ్య లక్ష్యం అని అన్నారు.రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఈసందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పహాల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళి

### ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం.. శనివారం పట్టణ బంద్

చొప్పదండి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):
జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం ప్రాంతంలో హిందువులపై ఉ



గ్రవాదుల దాడిని ఖండిస్తూ గురువారం రాత్రి స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద చొప్పదండి విశ్వహిందూ పరిషత్ శాఖ ఆధ్వర్యంలో పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి క్రొవత్తుల నివాళులు అర్పించారు. అనంతరం ఉగ్రవాద దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు పడకంటి క్రిష్ణ మాట్లాడుతూ భారతదేశ అంతర్గత భద్రతను దెబ్బ తీసే విధంగా ఉగ్రవాదులు హిందువులను గుర్తించి కాల్చి చంపడం హేయమైనదని దీనికి ప్రతిఘటనగా రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అణిచివేయాలని కోరారు.ఉగ్ర దాడికి నిరసనగా శనివారం రోజున నిర్వహించే చొప్పదండి పట్టణ బంద్ లో హిందూ



బంధువులు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వి.హి.ప నాయకులు కొల్లూరి ఆనందం, గుర్రం ఇంద్రసేనా రెడ్డి, గుర్రం హన్మంతరెడ్డి, కొండ గంగయ్య, చెట్ల రాంకిషన్, కోక్కుల కనకయ్య, దూస రాము, ఉడుత శంకరయ్య, చేటపెల్లి కిషన్, సిరిపురం శ్రీనివాస్, గుర్రం రాజశేఖర్ రెడ్డి, బొల్లం సాంబమూర్తి, ఒల్లాల జగన్, మహేష్, మారంపెల్లి నాగభూషణం, పొన్నాల తిరుపతి, సాయి, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలి

### ఎంపీడీవోకి ఫిర్యాదు చేసిన యువజన కాంగ్రెస్

జమ్మికుంట, ఏప్రిల్25( ప్రజాజ్యోతి ):
హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన పదవిని అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగం చేస్తున్నారని హుజురాబాద్ ఎంపీడీవో కి యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కాతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు తరలిరావాలని ప్రచారం చేయడంలో భాగంగా హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామం నుండి చిన్నపాపయ్యపాలి గ్రామం వరకు, పరకాల క్రాస్ రోడ్ నుండి కందుగుల గ్రామం వరకు రహదారులకు ఇరువైపుల గల



చెట్లకు గులాబీ కలర్ కెమికల్స్ రంగుని ఎమ్మెల్యే దగ్గరుండి వేయించడం పై నాయకులు మండిపడ్డారు.. హరితహారం లో భాగంగా రోడ్డుకి ఇరువైపులా ప్రయాణికులకు స్వచ్ఛమైన గాలి నీడను అందించడం కోసం ఏర్పాటుచేసిన చెట్లని బిఆర్ఎస్ బహిరంగ సభ ప్రచారానికి వాడుకోవడం సిగ్గుచేటాని విమర్శించారు..అ రంగులో ఉన్నటువంటి కెమికల్స్ వల్ల చెట్లు చనిపోయే ప్రమాదం ఉందని యువజన కాంగ్రెస్ నాయకులు సహజమైన తెలుస్తున్నామని తీసుకెళ్లి గులాబీ కలర్ వేసిన ప్రతి చెట్లకు వేశామని తెలిపారు.. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్, నియోజికవర్గ కార్యదర్శి ఉమ్మడి సందీప్, హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్, ఇల్లందకుంట మండల ఉపాధ్యక్షులు వాలసాని సుమన్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్,అకినపల్లి శ్యామ్, జమ్మికుంట పట్టణ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బీసాడి వంశీ కృష్ణ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ

కోనారావుపేట:ఏప్రిల్.25(ప్రజా జ్యోతి)
మండల కేంద్రంలోని నిమ్మ పెల్లి గ్రామానికి చెందిన మల్యాల సురేష్ ఇటీవల



రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో గత రెండు మాసాలుగా మంచానికే పరిమితం కావడంతో రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి కావడంతో అతని కుటుంబం తినడానికి ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న కొందరు సామాజిక నాయకులు పెంతాల శ్రీనివాస్ ఎండి అజీమ్ భానోత్ నరేష్ గూడూరి నరహరి బాసెట్టి నాగరాజు అవధూత శ్రీధర్ మల్లయ్య ఆ నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేశారు నిరుపేద అయిన సురేష్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు

## అధిక ఎండల దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ నాగరాజు

చొప్పదండి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):
ప్రభుత్వం ఆదేశాల మేరకు అధిక ఎండల దృష్ట్యా ప్రజలకు తగిన సూచనలు చేస్తున్నట్లు చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కే. నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు వెళ్ళవద్దని సూచించారు. ఒకవేళ వెళ్ళవలసి వస్తే టవల్ లేదా టోపీ ధరించాలని అన్నారు. పనులు ఉంటే ఉదయం సాయంత్రం వేళల్లో చేసుకోవాలని, డిహైడ్రేషన్ నివారించడానికి నీరు ఎక్కువగా తాగాలని, ఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఎండాకాలంలో కాటన్ దుస్తులు ధరించడం మంచిదన్నారు. చల్లని ప్రదేశాల్లో ఉండడం శ్రేయస్కరమన్నారు. వడగాల్పుల బారిన పడకుండా ఉండాలని కోరారు. రేకుల షెడ్లు కలిగిన యజమానులు అధిక వేడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల వరకు ఎండ తగిలే ప్రదేశంలో పని చేయవద్దని సూచించారు.

## పదవ తరగతి మిత్రుల ఆర్థిక సాయం


చొప్పదండి, ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి):
లక్షెట్టిపేట మండలం దొనబండ గ్రామానికి చెందిన పరాంకుశం శారద



(కాట్నపల్లి ఆడబిడ్డ) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. అనాథగా మారిన వారి కూతురుకి శారదతో కలిసి 10వ తరగతి వరకు కాట్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2003-04 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు రు.20,000 ఆర్థిక సహాయం అందించారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

కాల్వ శ్రీరాంపూర్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 25:



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామంలో గల వరి కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ శుక్రవారం రోజున ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సింగిల్విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య ఎంపీటీసీల పురం మాజీ మండల అధ్యక్షుడు పోచాల సదానందం గౌడ్ వైస్ చైర్మన్ రాజమల్లు డైరెక్టర్లు రవి రామచంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## కల్లూరులో మజ్జిగ పంపిణీకి తణుకు దంపతులు స్పందన

### మద్దూరు.శ్రీకృష్ణ చైతన్య-వసంత కుమారి దాతృత్వం

కల్లూరు ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి): లక్కినేని జోగారావు వియ్యంకులు మద్దూరు కృష్ణ చైతన్య వసంత కుమారి తణుకు వారి దాతృత్వంతో భగభగ మండుతున్న ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందేందుకు ప్రయాణికులకు,ఆర్టీసీ సిబ్బందికి వేసవి నుండి ఉ





పశమనం కల్పించాలి అనే సంకల్పంతో శుక్రవారం కల్లూరు నూతన బస్టాండులో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.మజ్జిగ దాత అయిన మద్దూరు.శ్రీకృష్ణ చైతన్య వసంత కుమారి లకు వారి కుటుంబ సభ్యులకు టీం సత్తుపల్లి తరపున ప్రయాణికుల తరఫున ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.ప్రతి సంవత్సరం వేసవిలో ప్రయాణికులకు ఉచిత మజ్జిగ పంపిణీకి సహకరిస్తున్న కల్లూరు ఆడబిడ్డ లక్కినేని జోగారావు కూతురు కిరణ్మయికి కల్లూరు మండల ప్రజల తరఫున ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది వెంగళ వెంకటేశ్వర్లు ప్రయాణికులు పాల్గొన్నారు.

## సురక్ష హాస్పిటల్ ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి కళావతి భాయ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శుక్రవారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి సాధారణ తనిఖీలలో భాగంగా డిప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ. డాక్టర్ సైదులు, పి ఓ (%చీపుదీణజూ%





) డాక్టర్ వెంకట రమణ తో కలసి సురక్ష ఆసుపత్రి ని సందర్శించి తనిఖీలు చేశారు. ముందుగా ఓ.పి., ఐ.పి. రిజిసర్లు చెక్ చేసి ఫీజులు ఎంత వసూలు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు అనంతరం అపరేషన్ థియేటర్, వార్డులను పరిశీలించారు. రోగులకు అందించిన సేవలను అడిగి తెలుసుకొన్నారు. ఆసుపత్రి కి అన్ని అనుమతులను పరిశీలించి స్టాఫ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆఫీస్ కు తెలియచేయాలని ఆదేశించారు జిల్లా లో అన్ని ఆసుపత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ లేకుండా నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరల వస్తానని అప్పటివరకు అన్ని విభాగాలు, రిజిస్టర్లు, ల్యాబ్, పద్ధతి ప్రకారం ఉంచాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని చెప్పారు.అన్ని వివరాలతో నోటీసు పంపుతామని రెండు రోజులలో వివరణ ఇచ్చి సరిచేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో సాంబశివ రెడ్డి, రామకృష్ణ సీనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**-కేసుల పురోగతి, రికార్డుల పరిశీలన**

**-వేసవిలో దొంగతనాలను అరకట్టేందుకు పలు సూచనలు**

**ఇల్లెందు, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి:**
ఇల్లందు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ





చేశారు. ముందుగా స్టేషన్ లో కేసులో పురోగతి రికార్డులను క్షుణ్ణంగా ప రి శీ లి ం చా ర ు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణను కలియ తిరుగుతూ సీజ్ చేసిన వాహనాల వివరాలను డిఎస్పి చంద్రబాను, సిఐ బత్తుల సత్యనారాయణ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పి రోహిత్ రాజ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇల్లెందు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని, స్టేషన్ లో నమోదైన కేసుల పురోగతి, రౌడీ షీటర్ల ప్రస్తుత కదలికల వివరాలను తెలుసుకున్నట్లు తెలిపారు. తెలంగాణ పోలీస్ టెక్నాలజీ పరంగా ముందుందని, క్షేత్రస్థాయిలో తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. డయల్ 100, బ్లూ కోర్ట్, పెట్రోలింగ్ విభాగాల సిబ్బంది పనితీరును పర్యవేక్షించినట్లు తెలిపారు. వేసవిలో అప్రమత్తంగా ఉండాలని దొంగతనాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలను చేయడం జరిగిందన్నారు. ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి దొంగతనాలకు తావివ్వకుండా ఊర్లకు వెళ్లే వారు పోలీసులకు ముందస్తు సమాచారం ఇస్తే ఆ ప్రాంతాలలో గస్తీ పెంచడం జరుగుతుందని తెలిపారు. పట్టణం, గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు సూర్య, శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# సిడిఏ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

### స్వయం ఉపాధియే లక్ష్యంగా సి డి ఏ సంస్థ
### పలు రాష్ట్రాల్లో సీడీఏ సేవలు అభినందనీయం
### కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేందర్ గౌడ్

**కల్లూరు, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):**
ఏ ఇంట్లో అయితే మహిళలు ఆర్థికంగా వెలుగుతుంటారో ఆ కుటుంబాలు అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుంటాయనే సంగతి జగమెరిగిన సత్యం అందుకే ఇంటికి దీపం ఇల్లాలంటారు.ఆ సత్యాన్ని నెరవేర్చాలనే లక్ష్యంతో మహిళల ఆర్థిక అభివృద్ధికి" సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్" సంస్థ పనిచేయడం గర్వించదగ్గ విషయమని శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని చంద్రుపట్ల రోడ్డు నందు సి డి ఏ ద్వారా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేందర్ గౌడ్ అన్నారు. ఆరు నెలల పాటు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం హర్షణీయమన్నారు.సి డి ఏ నిర్వాహకులు రెవరెండ్ పి ఎనోష్ కుమార్ ఏర్పాటు చేసిన మహిళలకు ఉచిత కుట్టుమిషన్ ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు నాలుగు బ్యాచ్ లకు శిక్షణ పూర్తిచేసుకొని 5వ బ్యాచ్ కి శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉండడం సంతోషకరమన్నారు.తెలంగాణలోనే కాకుండా ఆంధ్ర ప్రదేశ్,ఒరిస్సా, బీహార్ వంటి రాష్ట్రాల్లో సేవలు







అందించటం గొప్ప విషయమన్నారు.భవిష్యత్తులో సి డి ఏ సేవలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా పనిచేయాలని కోరుతున్నట్లు తెలిపారు.సి డి ఏ సంస్థ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్న పి ఏనోష్ కుమార్ ని అభినందించారు.తదుపరి శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ తో పాటు కుట్టు మిషన్ అందజేశారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సి డి ఎ నిర్వాహకులు రెవరెండ్ పి ఏనోశ్ కుమార్ మాట్లాడుతూ ఒక్కొక్క బ్యాచ్ కి శిక్షణ పూర్తయ్యేసరికి 3 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు.బ్యాచ్ కి 20 మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మహిళల అభ్యున్నతతో పాటు ప్రజల స్థానిక అవసరాల మేరకు గ్రామాలలో మంచినీటి కోసం చేతి బోర్లు వేయించడం జరిగిందని ఇప్పటికే 40 బోర్లు వేయించామని తెలిపారు.నిరుపేద పిల్లలకు,అనివార్య కారణాలతో గాని,అనారోగ్య పరిస్థితుల వల్ల గాని తండ్రి లేదా తల్లిని కోల్పోయిన పిల్లలకు ఎడ్యుకేషన్ ఫీడింగ్ ఇస్తూ ఉన్నత విద్యకు సి డి ఏ సహకరిస్తుందని తెలిపారు.సామాన్యుల జీవన శైలికి తగ్గట్టుగా పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.చంద్రలీల,కాటేపల్లి రజనీకాంత్, కాటేపల్లి కిరణ్,ఏఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాశి బాలరాజు,మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు డేవిడ్ రాజు,తేళ్ళ ఎబినేజర్,సమర్పణ పాల్,టెక్నో నాగిరెడ్డి,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన

**వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**

**వైరా మండల కేంద్రంలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే**

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:
భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన చేశామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శనివారం వైరా మండల కేంద్రంలోని కామిశెట్టి కల్యాణ మండపంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం- 2025 పై అవగాహన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఆర్డీఓ నరసింహా రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్





నాయక్ మాట్లాడుతూ రాజకీయాల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది కాదని, రైతాంగానికి భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు. భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు అప్పగించిందని, నేడు ఆ రికార్డులను భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు. గతంలో ఉన్న విఆర్ఓ వ్యవస్థ, అనుభవ దారు కాలం మళ్ళీ వస్తుందని, ఎప్పుడైనా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు కూడా తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ జి. నరసింహా రావులి భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ భారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం, వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యుటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల తహసీల్దార్ కే.వి. శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ సరస్వతి, వ్యవసాయ శాఖ అధికారిణి కరుణ శ్రీ, మునిసిపల్ కమీషనర్ వేణు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వృధాగా పోతున్న నీరు

### అధికారుల నిర్లక్ష్య వైఖరి!

### ప్రధాన రహదారిలో ఇలా ఉంటే వీధులలో ఎలా ఉండాలి..!

### ఉన్నతాధికారులు చొరవ చూపాలని ప్రజల డిమాండ్

పాల్వంచ, ఏప్రిల్ 25,ప్రజాజ్యోతి :
పాల్వంచ అల్లూరి సెంటర్ నందు కేటీపీఎస్, కిన్నెరసాని, పాండురంగాపురం పోయేటటువంటి ప్రధాన చౌరస్తాలో నీళ్లు లీక్ అవుతూ రోడ్డు మీద ఆగడం వలన రోడ్లు మరమ్మత్తులకు గురవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నత అధికారులు నిత్యం తిరుగుతున్నటువంటి ఈ ప్రధాన కూడలిలో ఇటువంటి దృశ్యాలు కంటికి కనిపించవా అని ప్రజానీకం ప్రశ్నిస్తున్నారు. కిన్నెరసాని నుంచి వచ్చేటువంటి పైప్ లైన్ లీకై రహదారిలో ఆగడం వలన గుంటలు ఏర్పడి ద్విచక్ర వాహనాలు ప్రమాదాల భారీనా పడుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.మూడు కూడళ్లు కలిసిన ఈ రోడ్లో నీళ్ల ఆగితే చాలా ప్రమాదకరమని ప్రజలు తెలుపుతున్నారు.ఈ రహదారిలో యాష్ ట్యాంకర్లు కూడా తిరుగుతాయని వాటి వల్ల కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ప్రజలు తెలుపుతున్నారు. అధికారులకు పదే పదే తెలిపిన పట్టించుకోకపోవడం పై అధికారులు ఇంత నిర్లక్ష్య వైఖరి చూపడం ఏంటి అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు గాని, ఉన్నత అధికారులకు ఈ దృశ్యాలు కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్న వీటిపై మీరు చర్యలు ఎందుకు తీసుకోవట్లేదు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఇబ్బందులను తీర్చేందుకే అధికారాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది కానీ, ప్రభుత్వ అధికారులు ఇలాంటి సమస్యలను ఎందుకు తీర్చడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని,అలాగే కిన్నెరసాని పైప్ లైన్ లీకేజీ ను మరమ్మత్తులను చేపించి మునుముందు ఇలా జరగకుండా చూసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే కాలుష్యం బారిన పడి అనేక రోగాలను తెచ్చుకుంటున్న మాకు ఈ లీకేజ్ వల్ల నీళ్లు ఆగితే అర్థం కాని రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారిలో ఇలా ఉంటే బజార్లలో, వీధులలో లీకైన వాటి పరిస్థితి ఏమిటని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా త్వరితగతిన పైప్ లీకేజిని చూసి మరమ్మత్తులు చేయాలని తెలిపారు.





## నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన ముస్లింలు

సత్తుపల్లి ఏప్రిల్25(ప్రజా జ్యోతి).
జమ్మూ కాశ్మీర్ పహల్గాం పర్యటకులపై ఉగ్రవాదుల మరణకాండను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం జామే మసీద్ అధ్యక్షులు ఎస్ కె రసూల్, సెక్రటరీ మహమ్మద్ కమల్ పాషా ఆధ్వర్యంలో ముస్లింలు మసీదు ఎదురుగా నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం



చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లాం అంటేనే శాంతి,హింసకు తావు లేదని, జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని మరల ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. దేశంలోని ఉగ్రవాదాన్ని తుది ముట్టించటానికి, మన దేశాన్ని కాపాడుకోవడానికి ఎవరూ వెనకాడరని, ఇస్లాంలో హత్యలకు స్థానం లేదని తెలియజేశారు. ఈ మరణకాండలో పాల్గొన్న దోషులకు ఏ మతస్థులైన కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తూ,మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో అన్ని మసీదు కమిటీ సభ్యులు మరియు ఎండి రియాజుద్దీన్,ఎస్ కే వాహిద్,యూసుఫ్,ఖలీల్, సలీం, వయాజలీ, అయుపాషా, షౌకత్, బుడెన్,ఆవిద్,మౌలానా, ముబారక్, జానీ పాల్గొన్నారు.

## ఇల్లందు నూతన ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

**ఇల్లందు, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :**
ఇల్లందు ఎస్ఐ 2 గా పి. శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు.



2014 ఎస్ఐ బ్యాచ్ కు చెందిన శ్రీనివాస్ రెడ్డి మట్టేవాడ, కేసముద్రం, గార్ల పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహించి, విఆర్ విభాగం నుంచి ఇల్లందు ఎస్ఐ 2గా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉన్నతాధికారుల సూచనల మేరకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ లను కలిశారు.

## ఉగ్రవాదుల దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలి

ఇల్లందు టౌన్, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :
జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ప్రతి ఒక్కరూ





ఖండించాలని కొరగుట్ట, బ్లాక్ డైమండ్ స్టేడియం వాకర్స్ కోరారు. శుక్రవారం పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి మౌనం పాటించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరగుట్ట, బ్లాక్ డైమండ్ స్టేడియం వాకర్స్ పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి :**
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహించినారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ.... ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఓ) ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా







దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. మలేరియాను నియంత్రించడానికి ,అంతిమంగా నిర్మూలించడానికి కొనసాగుతున్న ప్రయత్నాల గురించి అవగాహన పెంచడం దీని ముఖ్య ఉద్దేశ్యం. మలేరియాను అంతం చేయడం కేవలం ఆరోగ్యపరమైన ఆవశ్యకత మాత్రమే కాదు. ఇది ప్రతి దేశానికి మరింత సమానమైన, సురక్షితమైన, సంపన్నమైన భవిష్యత్తులో పెట్టుబడి. మలేరియాను అంతం చేయడానికి మనకు జ్ఞానం, ప్రాణాలను రక్షించే సాధనాలు, లక్షిత నివారణ, పరీక్ష మరియు చికిత్స పద్ధతులు ఉన్నాయి. చరిత్ర పునరావృతం కాకుండా చూసుకోవాలి. 1960లలో మలేరియా తగ్గుముఖం పట్టింది, కానీ ప్రపంచం ప్రయత్నాలను నిలిపివేయడంతో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రతి ఒక్కరూ మలేరియా నిర్మూలన కోసం తమ వంతు కృషి చేయాలి.

### డబ్ల్యూహెచ్ఓ పిలుపు:

ప్రపంచ మలేరియా దినోత్సవం 2025 సందర్భంగా, డబ్ల్యు హెచ్ ఓ ప్రపంచ దేశాలు, వ్యక్తులు మలేరియా నిర్మూలన ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చింది. మలేరియాను అంతం చేయడానికి జరుగుతున్న పెద్ద ప్రయత్నంలో భాగస్వాములు కావాలి. రాజకీయ, ఆర్థిక నిబద్ధతను పెంచాలి. ఈ ర్యాలీలో డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది పిహెచ్ఎన్ ఎస్తేరు రాణి, హెచ్ ఇ. జయలక్ష్మి , హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు, నర్సింగ్ ఆఫీసర్ సంధ్యారాణి,ఎం ఎల్ హెచ్ పి హేమలత, హెల్త్ అసిస్టెంట్ రామదాసు, ల్యాబ్ టెక్నీషియన్, కళ్యాణ్ ఆరోగ్య కార్యకర్త ప్రేమలత, జ్యోతి, ఆశ కార్యకర్తలు విజయలక్ష్మి లక్ష్మి ,లలిత , నజీమా పాల్గొన్నారు .

## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు– భారతీయ అంతరీక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003–2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు– మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు– కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990–1994 వరకు యూఆర్ఎసీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు–(1994–2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003–09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు. కస్తూరిరంగన్ మృతి పట్ల సిఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. భారతీయ అంతరిక్ష పరిశోధనా రంగంలో కస్తూరి రంగన్ విశేష సేవలు అందించారని ఆయన గుర్తు చేసుకున్నారు. 1994 నుంచి 2003 వరకు ఇస్రో చైర్మన్‌గా, ముఖ్యంగా పిఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ ప్రయోగాల్లో ఆయన పోషించిన పాత్ర దేశం మరిచిపోదని సిఎం పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, జేఎన్యూ వైస్ ఛాన్సలర్‌గా, కేంద్ర ప్రభుత్వ అంతరిక్ష విభాగం కార్యదర్శిగా, ప్రణాళికా సంఘం సభ్యుడిగా అనేక పదవుల్లో విశేష సేవలు అందించిన డాక్టర్ కస్తూరి రంగన్ మృతి దేశానికి లోటని, ఒక గొప్ప ఖగోళ శాస్త్రవేత్తను దేశం కోల్పోయిందని సిఎం రేవంత్ పేర్కొన్నారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని సిఎం రేవంత్ ప్రార్థించారు. వారి కుటు–ంబ సభ్యులకు ముఖ్యమంత్రి సానుభూతిని తెలియజేశారు.

## రియాజ్ ఉల్ హసన్ ఘన విజయం

మొదటిపేజీ తరువాయి..

అనివార్యమైంది. ఎంఐఎం నుంచి రియాజ్ ఉల్ హాసన్ బరిలో నిలవగా, బీజేపీ గౌతం రావును బరిలోకి దింపింది. ఏప్రిల్ 23వ తేదీన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నిక



జరిగింది. మొత్తం 112 మంది ఓటర్లు ఉండగా.. వీరిలో 81 మంది కార్పొరేటర్లు, 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటర్లుగా ఉన్నారు. ఎక్స్ అఫీషియో సభ్యులలో 14 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, 9 మంది ఎంపీలు ఉన్నారు. ఎక్స్ అఫీషియో సభ్యులతో కాంగ్రెస్‌కు 7, బీజేపీకి 6.. ఎంఐఎంకు 9, బీఆర్ఎస్ కు 9 ఓట్లు ఉన్నాయి. 49 మంది ఓటర్లతో ఎంఐఎంకు ఎక్కువ సంఖ్యా బలం ఉంది. వీరికి అదనంగా మరో 14 పోలవడంతో రియాజ్ ఉల్ హసన్ ఈ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేశారు. బీజేపీ అభ్యర్థికి కేవలం 25 ఓట్లు వచ్చాయి.

# భూ సమస్యల కొరకు ఉచితంగా న్యాయ సహాయం

**భూ భారతి చట్టం రైతులకి వరం వారసత్వ భూముల పట్టా మార్పిడికి క్షేత్ర స్థాయి విచారణ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

నడిగూడెం, ఏప్రిల్ 25 , ప్రజా జ్యోతి:
భూ సమస్య ల పరిష్కారం కొరకు రైతులకి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సహాయం





అందజేస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య పంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం –2025 అవగాహన సదస్సు ను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని వైఫల్యాలను గుర్తించి ఎలా పరిష్కారం చేయాలో తెలంగాణ ప్రభుత్వం అలోచించి గౌరవ ముఖ్యమంత్రి గారు ధరణి పై కమిటీ వేసి 18 రాష్ట్రాలలో పరిశీలించి నిపుణులు, రిటైర్డ్ రెవిన్యూ అధికారులు, మేధావులు, సలహాలు సూచనలు తీసుకొని ముసాయిదాను తయారుచేపించి పబ్లిక్ డోమైన్ లో పెట్టి ప్రజల నుండి అభిప్రాయాలు, సూచనలు సేకరించి అద్భుతమైన భూ భారతి చట్టం రూపొ%శీ%ధించి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రియల్ 14 రోజున భూ భారతి చట్టం గౌరవ ముఖ్యమంత్రి గారి చేతులమీదుగా ప్రారంభించి 4 మండలాలో పైలెట్ ప్రాజెక్ట్ చేపట్టడం జరిగిందని, తదుపరి జిల్లాకి ఒక్క మండలం లో అమలు చేసి ఇంకా ఏమైనా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయో గుర్తించి భూ భారతి పోర్టల్ లో తగు మార్పులు చేసి తర్వాత జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అమలు చేయటం జరుగుతుందని తెలిపారు. గతంలో గ్రామ స్థాయి లో భూ సమస్యలను పరిష్కరించేందుకు వి ఆర్ ఓ, వి ఆర్ ఎ లు ఉండే వారని ధరణి చట్టం అమలులోనికి వచ్చిన తర్వాత వి ఆర్ ఓ వ్యవస్థ రద్దు కావటం తో ఆ రోజు నుండి నాలుగున్నర సంవత్సరాలుగా రైతులు భూ సమస్యలకి ఎవరికీ చెప్పాలో తెలియక తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ తిరిగితే మా దగ్గర అధికారాలు లేవని కలెక్టర్ దగ్గరికి వెళ్ళాలి అని చెప్పేవారని మారుమూల ప్రాంతం నుండి సూర్యాపేటకి రావాలంటే చాలా ఇబ్బంది పడ్డారని తెలియజేశారు. భూ భారతి చట్టం అమలులోకి రాగానే వెంటనే భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు రూల్స్ తయారు చేసారని రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు అధికారాలు వికేంద్రికరణ చేస్తూ ప్రతి గ్రామానికి గ్రామ పాలనాధికారులను నియమించటం జరుగుతుందని తెలిపారు. పాత పాస్ పుస్తకం లో భూమి ఉన్నవారికి, విస్తీర్ణం మొత్తం నమోదు కానీ వారు భూ భారతి ద్వారా సమస్యలు పరిష్కారం అయి వారి పేర్లు రికార్డులలో నమోదు చేసి పాస్ పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు. రైతులు వ్యవసాయం గురించి ఆలోచించాలి కానీ భూమి హక్కులు గురించి ఆలోచించ కూడదు అని ప్రభుత్వం అన్ని భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం రూపకల్పన చేసారని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ భూ భారతి రైతులకి వరం లాంటిది అని పేర్కొన్నారు. ఒక తెల్ల కాగితం ద్వారా పెద్ద మనుషుల మధ్య కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధికరణ చేయుటకి సాదాబైనామా ద్వారా 2020 లో దరఖాస్తులు స్వీకరించారు కానీ ధరణి చట్టం వల్ల అమలు కాలేదు.ఇప్పుడు భూ భారతి ద్వారా సాదాబైనామా ధరఖాస్తులు ఆర్డీఓ క్షేత్ర స్థాయి లో పరిశీలించి న్యాయమైన వాటిని క్రమబద్ధికరించి పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేస్తారని తెలిపారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అసైన్మెంట్ కమిటీ లు వేసి రక్షించటం జరుగుతుందని తెలిపారు. ధరణిలో ఒకరి భూమిపై కోర్ట్ కేసు ఉంటే ఆ సర్వే నెంబర్ అంత నిషేధిత జాబితాలో బ్లాక్ చేయటం జరిగిందని భూ భారతి లో మాత్రం కోర్ట్ వివాదం ఉన్న భూమి మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచటం జరుగుతుందని తెలిపారు. వారసత్వం భూములు పట్టా మార్పిడి చేసేటప్పుడు కొంత మంది వారసులు మాత్రమే వచ్చి భూమిని పట్టా చేపించుకునే వాళ్లు అని తర్వాత మిగిలిన వారసులు వచ్చి మాకు తెలియకుండా కొంతమంది మాత్రమే పట్టా చేపించుకున్నారని పిర్యాదు చేస్తే మా పరిధిలో లేదు కోర్ట్ ద్వారా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ లు చెప్పేవారు అని కానీ భూ భారతి ద్వారా తహసీల్దార్ వద్ద ఏమైనా తప్పు జరిగితే ఆర్డీఓ కి, ఆర్డీఓ వద్ద తప్పు జరిగితే కలెక్టర్ కి అప్పీల్ చేసేలా రెండు అంచేలా అప్పీల్ వ్యవస్థను భూ భారతిలో పొందుపర్చారని అన్నారు. రైతులకి పాస్ బుక్స్ ఉంటేనే సంతోషం అని భూ భారతి అమలు తర్వాత రెవిన్యూ బృందాలు గ్రామాల వారీగా భూ సమస్యలు పరిశీలించి రైతులకి మేలు జరిగేలా పాస్ పుస్తకాలు జారీ చేయటం జరుగుతుందని తెలి పారు.సమావేశం కి వచ్చిన ప్రతి ఒక్కరు భూ భారతి చట్టం గురించి తెలియని ప్రజలకి చెప్పాలని సూచించారు. తదుపరి అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి భూ సమస్యలు పరిష్కరించేందుకు సరళంగా, సులభంగా అర్ధం అయ్యేలా భూ భారతి చట్టం రూపొందించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ధరణి అమలు తర్వాత వి ఆర్ ఓ, వి ఆర్ ఎ లు రద్దు కావటం, తహసీల్దార్ లకి అధికారాలు లేకపోవటంతో చిన్న చిన్న సమస్యలు ఎవరికీ చెప్పాలో తెలియక రైతులు చాలా ఇబ్బంది పడ్డారని , ప్రతి చిన్న సమస్యకి సూర్యాపేట వచ్చి పిర్యాదు చేయాలంటే చాలా ఇబ్బంది పడ్డారని తెలిపారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు జిల్లాలో 279 మంది గ్రామపాలనాధికారులు రాబోతున్నారని సమస్యలు గ్రామ స్థాయి లోనే పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయగానే సర్వే మ్యాప్ ని పాస్ పుస్తకంలో ప్రింట్ ఇస్తారని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరించేలా జూనియర్ అసిస్టెంట్ నుండి కలెక్టర్ వరకు రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో శిక్షణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ పిపిటి ద్వారా భూ భారతి చట్టంను రైతులకి క్లుప్తంగా సెక్షన్ ల వారీగా వివరించారు. నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.నీలం శైలజ భర్త లింగయ్య ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి పునాది పూర్తి అవ్వగానే లక్ష రూపాయలు అకౌంట్ లో పడినాయా అని అడగగా లక్ష రూపాయలు వచ్చాయని సంతోషంగా కలెక్టర్ కి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సూర్యనారాయణ, మండల స్పెషల్ అధికారి సతీష్ కుమార్, తహసీల్దార్ సరిత,ఎంపిడిఓ సంజీవ య్య,మార్కెటింగ్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ,ఎడిఎ యల్లయ్య,పిఏసి ఎస్ చైర్మన్లు కొల్లు రామారావు, రాజేష్, ,పంచాయతీ కార్యదర్శిలు ఉమరాణి, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యస్బిఐటిలో ఘనంగా ఆరోహన్ 2025 టెక్నికల్ ఫెస్ట్ వేడుకలు

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:
ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో ఆరోహన్ 2025 పేరుతో టెక్నికల్ ఫెస్ట్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను జె.యన్.టి.యు. రిటైర్డ్ ప్రొఫెసర్ కె.యమ్. లక్షణరావు, టెక్స్ స్కై సి.ఈ. ఒ. బత్తినేని స్వాతి, టాస్క్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య, కళాశాల చైర్మన్ గుండాల కృష్ణలతో కలసి జ్యోతి ప్రజ్జలన








కావించి ప్రారంబించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన లక్షణరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కృతిమ మేధస్సు అన్ని రంగాలలో చొచ్చుకు పోతుందని కావున ఏ.ఐ.పై విద్యార్థులకు పూర్తి అవగాహన అవసరం అని దానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలు ఏ.ఐ. ఆధారితముగా మలుచుకుంటే ఉజ్వల భవిష్యత్తు వారి సొందమవుతుందని తెలిపారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు నూతన అవకాశాల కల్పనలో భాగంగా ఇన్ ఫోసిస్, ఐ.బి.యమ్. టాస్క్, ఐ.సి.టి. అకాడమి, మాంగో డిబి, హనీవెల్ తదితర ప్రముఖ కంపెనీలతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులకు సాంకేతిక శిక్షణ తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహనా కల్పించటం కోసం ఇటివంటి కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన బత్తినేని స్వాతి మాట్లాడుతూ తాను యస్.బి.ఐ.టి కళాశాల పూర్వ విద్యార్థిని అని ఇప్పుడు ఈ కార్యక్రమానికి అతిథిగా రావడం ఆనందంగా ఉందన్నారు. యస్.బి.ఐ.టి విద్యార్థులు కమ్యూనికేషన్, సాంకేతిక విషయాలలో చాలా నైపుణ్యం కలవారని అన్నారు. టాస్క్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య మాట్లాడుతూ యస్.బి.ఐ.టి విద్యార్థులు ఎక్కువ మంది నూతన సాంకేతిక ఆవిష్కరణలలో దేశంలోనే అగ్ర స్థానంలో ఉన్నారని ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో పాటుగా ప్రముఖ బహుళజాతి కంపెనీలలో ఉన్నత స్థానాలే లక్ష్యంగా శ్రమిస్తున్నారని వారికి తగిన సహాయ సహకారాలు అందించడానికి టి.పి.ఒ. సెల్ ఎల్లపుడు సిద్ధంగా ఉంటుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను అంది పుచ్చుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆరోహన్–2025 లో పలు సాంకేతిక పోటీలైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్, స్లైడ్ డిక్, కోడ్ స్ప్రింట్, సర్క్యుట్రిక్స్, క్విజ్తో పాటు నాన్ టెక్నికల్ పోటీలైన ట్రెజర్ హంట్, స్నాప్ సాట్ సాగా, ఫ్రైమ్ ఫ్లెక్స్ మొదలగు వాటిలో ఖమ్మం జిల్లాలోనే ఇతర కళాశాలల నుండి 69 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. చివరగా ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెమెంటోలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా॥ జె. రవీంద్రబాబు, డాఎం యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లిల్లీ హతం

మొదటిపేజీ తరువాయి..

ఉదయం ఆర్మీ-పోలీసులు జంటగా ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ముందు ఓ ఉగ్రవాది ఈ ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డాడు. ఆ తర్వాత భద్రతా బలగాల్లో ఓ అధికారికి బులెట్ తగిలింది. ఈ క్రమంలో భద్రతా బలగాలు అల్తాఫ్‌ను మట్టు-బెట్టాయి. జమ్మూ కాశ్మీర్‌లోని నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. పాకిస్థాన్ దళాలు.. భారత్ పోస్టులపై కాల్పులకు తెగబడ్డాయి. దీంతో అప్రమత్తం అయిన భద్రతా బలగాలు తీవ్రంగా తిప్పికొట్టాయి. పాక్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పేర్కొన్నాయి. తాజా కాల్పుల నేపథ్యంలో ఆర్మీ చీఫ్ ఎల్ఓసీ దగ్గరకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఆర్మీ చీఫ్ కాశ్మీర్ పర్యటనలో ఉండగా పాక్ ఈ దుస్సాహసానికి ఒడిగట్టింది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ చాలా కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే సింధు జలాలను నిలిపివేసింది. అలాగే పాక్ వీసాలను రద్దు చేసింది. అంతేకాకుండా పాక్ బోర్డర్‌ను నిలిపివేయడం వంటి కఠిన నిర్ణయాలు తీసుకుంది. భారత్ తీసుకుంటున్న పరిణామాలతో పాక్ భయాందోళనకు గురవుతోంది. దీంతో భారత్‌పై కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. అందుకు తగ్గట్టు-గా భారత్ కూడా తిప్పికొట్టేందుకు సిద్ధపడుతంది. మంగళవారం పహల్గామ్ ఉగ్ర దాడిలో దాదాపు 26 మంది చనిపోగా.. పదుల కొద్దీ గాయాలు పాలయ్యారు. ఇక మృతదేహాలను ఆయా ప్రాంతాలకు అధికారులు తరలించారు. ఈ దాడిలో 5-6 ఉగ్రవాదులు పాల్గొన్నట్టుగా తెలుస్తోంది. ఈ ముష్కరులకు స్థానికులు కూడా సపోర్ట్ చేసినట్లు- వార్తలు వినిపిస్తున్నాయి.



## అమెరికా కోసమే నానా గడ్డీ కరిచాం

మొదటిపేజీ తరువాయి..

నిధులు, ఉగ్రవాదులకు శిక్షణ నిజమేనంటూ స్వయంగా ఆ దేశ రక్షణమంత్రే అంగీకరించారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు దాయాది దేశం పాక్ ఇంతకాలం దాస్తూ వచ్చిన నిజాలను ప్రపంచానికి చెప్పకనే చెప్పేసింది. ఎలా ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చిందీ అన్న నీచ బుద్ధిని బయటపెట్టాయి. అయితే, అమెరికాకోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ ఆ మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏంటని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు- అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేదని అన్నారు. ఇదే ఇంటర్వ్యూలో లష్కరే తోయిబా గురించి ప్రస్తావించారు. అది పాత పేరు అని, ఇప్పుడు తమ దేశంలో దాని ఉనికిలేదని అన్నారు. మరోవైపు, ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దుల్లో పాక్ తన బలగాలను పెంచుతున్నట్లు తెలుస్తోంది. అఫ్గానిస్థాన్ సరిహద్దులతో పాటు- బలోచిస్థాన్‌లో ఉన్న మిలిటరీ సిబ్బందిని నియంత్రణ రేఖ వద్దకు పంపిస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. అటు- జవాన్ల సెలవులను కూడా పాక్ మిలిటరీ రద్దు చేసినట్లు- సమాచారం. కొత్త సెలవులను ఆమోదించొద్దని కార్ప్స్ కమాండర్లను ఆదేశించినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' హస్తం ఉన్నట్లు- భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇది పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. అయితే ఉగ్రకుట్రలో పాల్గొన్న వారిని స్వాతంత్ర్య సమరయోధులుగా అభివర్ణించిన ఆయన అభాసు పాలయ్యాడు. ఈ వ్యాఖ్యలపై దేశ, విదేశాల్లో తీవ్రనిరసనలు వచ్చాయి.
పాకిస్థాన్ బేస్డ్ ఉగ్రవాద సంస్థ లష్కర్-ఇ-తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ ముహమ్మద్ సయీద్ కారుకూతలు కూశాడు. పీఎం మోదీ టార్గెట్ గా పిచ్చి ప్రేలాపనలు చేశాడు. సింధు జలాలను ఆపేస్తే, మీ ఊపిరాపేస్తామంటూ ఉన్మాదపే ప్రేలాపనలు పేలాడు. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి వెనుక కూడా 26/11 ముంబయి దాడుల మాస్టర్ మైండ్.. హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు- గుర్తించిన సంగతి తెలిసిందే. హాఫీజ్ ముహమ్మద్ సయీద్ పాకిస్తానీ తీవ్రవాది. లష్కర్-ఇ-తోయిబా వ్యవస్థాపకుడు. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా పాకిస్తాన్ నుండి పనిచేస్తోంది.ఈ విభాగానికి తొలినాళ్లలో షేక్ సాజిద్ గుల్ సుప్రీం కమాండర్‌గా, చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా బాసిత్ అహ్మద్ దార్ వ్యవహరించారు. ఆ తర్వాత నుంచి లష్కరే చీఫ్ హాఫీజ్ సయ్యద్ కనుసన్నల్లోనే నడుస్తోంది. డిప్యూటీ హెడ్‌గా సైఫుల్లా వ్యవహరిస్తున్నారు. ఈ ఇరూ పాక్ నుంచే ఎల్ఈటీ కార్యకలాపాలను నడిపిస్తున్నారనే అభియోగాలు ఉన్నాయి. పాక్ సైన్యం, ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ టీఆర్ఎఫ్ గ్రూపులకు సైద్ధాంతికపరమైన మద్దతు మాత్రమే కాదు.. అన్నిరకాలుగా మద్దతు ఇస్తున్నాయని భారత గూఢచార సంస్థలు నిగ్గుతేల్చాయి.

## ఉగ్రదాడిపై అసోం ముస్లిం ఎమ్మెల్యే ప్రేలాపనలు

మొదటిపేజీ తరువాయి..

పర్యటకులపై కాల్పులు జరపగా.. మొత్తంగా 28 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మంది వరకు గాయపడ్డారు. ఈ ఉగ్రదాడిని భారత్‌తో పాటు ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయి. కానీ.. ఈ దాడిపై అస్సాంలో విపక్ష పార్టీ ఏఐయూడీఎఫ్ ఎమ్మెల్యే అమినుల్ ఇస్లామ్ పాకిస్థాన్‌కు మద్దతు పలికాడు. ప్రస్తుత పెహల్గామ్ ఉగ్రదాడి, అంతకుముందు 2019లో జరిగిన పుల్వామా ఉగ్రదాడి ఘటనలను ప్రభుత్వ కుట్రలో భాగమేనని దుర్మార్గపు వ్యాఖ్యలు చేశాడు.
దీంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఎమ్మెల్యే అమినుల్ ఇస్లామ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై దేశదోహ్రం కేసు నమోదు చేసినట్లు-సీఎం హిమంత బిశ్వ శర్మ వెల్లడించారు. బీఎన్ఎస్ సెక్షన్లు కింద కేసు నమోదైంది. మరోవైపు.. అమినుల్ వ్యాఖ్యలపై ఏఐయూడీఎఫ్ పార్టీ స్పందించింది. ఇతను చేసిన వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదని.. ఈ వ్యాఖ్య తన వ్యక్తిగతమని చెప్పకొచ్చింది. పాకిస్థాన్‌కు వత్తాసు పలుకుతూ మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అస్సాం హిమంత బిశ్వ శర్మ హెచ్చరించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967